
ఆదివారం
మీ గుండెల్లో గుచ్చిన ఇళ్లు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
12-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 345 పేజీలు: 10+4 వెల: 8.00

ఎన్నికల వేళ.. ఆప్‌కు 'కాగ్' షాక్
కార్చిచ్చులో బుగ్గిపాలైన వెయ్యికోట్ల భవనం
5లో

# 10 లక్షల కోట్ల 'గ్రీన్ ఎనర్జీ'

## • భారీగా రానున్న పెట్టుబడులు • అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి • సౌర విద్యుదుత్పత్తికి కొత్త ప్రణాళికలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు. మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుందని తెలిపారు. ఈ హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని పేర్కొన్నారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని వివరించారు. గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేయనుంది. ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ ప్లాంట్‌పై రూ.25 వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్ట్ గ్యాస్ తయారీకి 500 కేంద్రాలు పెడుతోంది. ఒక్కో కేంద్రానికి రూ.130 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుంది. గడ్డి పెంచడానికి ఎకరాకు రూ.30 వేలు కౌలు రైతులకు రిలయన్స్ చెల్లించనుంది. బెంగుళూరు సంస్థ స్వాపింగ్ బ్యాటరీల మోడల్‌ను కుప్పానికి తెచ్చింది. సూర్యఘర్ అమలులో ఉన్న ఇళ్ల యజమానులకు స్వాపింగ్ బ్యాటరీల ఛార్జింగ్‌కు డబ్బు చెల్లిస్తారు. దీంతో వారికి అదనపు ఆదాయం చేకూరనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు.

**ప్రయాణికులకు సంక్రాంతి తగ్గించే దిశలో అవసరమైతే ఆర్టీసీ ప్రైవేటు స్కూల్ బస్సులను వినియోగించాలి**

ప్రయాణికులకు సంక్రాంతికి రవాణా సౌకర్యాలకు ఇబ్బంది ఉండకూడదని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రయాణికులకు సంక్రాంతి తగ్గించే దిశలో అవసరమైతే ఆర్టీసీ ప్రైవేటు స్కూల్ బస్సులను వినియోగించు తీసుకోవాలని ఆదేశించారు. సంక్రాంతికి పెద్దసంఖ్యలో పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు ఎపికి తరలివస్తు >>2



శనివారం కర్నూలు జిల్లా పిన్నాపురం ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న డి.సిఎం పవన్

# గ్రీన్‌కో భూవివాదం పరిష్కరిస్తాం

## ఇంటెగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన డిప్యూటీ సిఎం

## వ్యవసాయానికి పనికిరాని భూముల్లోనే పవర్ ప్రాజక్టు: డి.సిఎం పవన్

**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఉన్న గ్రీన్ ప్రాజెక్టుకు సంబంధించిన భూ వివాదం చిన్న సమస్యే అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో చిన్నచిన్న సమస్యలు సహజమన్నారు. వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ప్రస్తుతం రెవెన్యూ, అటవీ భూములంటూ వచ్చిన వివాదంపై కేబినెట్‌కు నివేదిక ఇస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. కర్నూలు జిల్లా పిన్నా పురం వద్ద ఏర్పాటైన ప్రపంచంలోనే అతి పెద్దదైన పిన్నాపురం గ్రీన్‌కో సోలార్ పవర్ ప్రాజెక్టు పవర్ హౌస్‌ను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. ఇక్కడ ఒకే ప్రాంతంలో విండ్ పవర్, సౌర విద్యుత్, హైడల్ పవర్ యూనిట్స్ ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్టు విజిట్ చేశామని చెప్పారు. సోలార్, హైడల్, జల విద్యుత్.. పొల్యూషన్‌లేని విద్యుత్ ఇక్కడ తయారవుతుందని అన్నారు. అనిల్ చలంశెట్టి, మహేష్ గ్రీన్‌కో ప్రారంభించారని తెలిపారు. దేశంలో లక్షన్నర కోట్లు పెటుబడి పెట్టారు.

ఎపిలో రూ.30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారు.. మరో రూ.20 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. పిన్నపురంలో రూ.10 వేల కోట్లు పెట్టుబడి పెట్టారు, ఇంకా 14 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు డిప్యూటీ సిఎం చెప్పారు. అటవీ నిబంధనలు ఉల్లగించారంటే చూడ్డానికి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. 2800ఎకరాల్లో1700ఎకరాలు కొన్నారు..

రాళ్ల రప్పలు ఉండి వ్యవసాయానికి పనికి >>2



# కోళ్ల చుట్టూ కోట్లు!

## అధికారులు వద్దంటున్నా నేతల అండదండలు

## వివిధ రాష్ట్రాల నుండి భారీ నగదుతో పందెంరాయుళ్లు

## డెల్టాలో బరుల జోరు, మద్యం, గుండాట, పేకాటదే పైచేయి

## భీమవరం కేంద్రంగా భారీ బరులు

**నరసాపురం,జనవరి 11,ప్రభాతవార్త:** సంక్రాంతి అనేసరికి చట్టం గోదావరి జిల్లాల్లో అటకెక్కుతుంది. కోడి పందాలు, గుండాట, పేకాట, కోతాట, మద్యం విచ్చలవిడితనమంతా ఈ నాలుగు రోజులు కనబడుతుంది. బరులు వేసిన ప్రాంతాల్లో మహిళలు బయటకి రావటానికి భయపడతారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, కోనసీమ, కృష్ణజిల్లా తీరప్రాంతాలలో సంక్రాంతి నాలుగు రోజులు కోళ్ల చుట్టు పందెం కోళ్ల ఎగిరినట్లే కోట్లాది రూపాయలు ఎగిరిపోతాయి. భీమవరం, ఉండి, జిత్తుగ, పాలకోడేరు, వీరవాసరం, నరసాపురం, యలమంచిలి, కలగంపూడి, వెంప, ముత్యాలపల్లి, చినగోల్ల పాలెం, పేరుపాలెం, కాజ ప్రాంతాలలో అత్యధికంగా బరులు వేస్తారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో అనధికారికంగా >>2

## తొక్కిసలాట ఘటన

# క్షతగాత్రులకు చెక్కులు అందించిన టిటిడి చైర్మన్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ద్వార దర్శనాల ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీలో జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి, తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు శనివారం రాత్రి పరిహారం చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు తీర్మానించిన విషయం విదితమే. శనివారం రాత్రి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న తీవ్రక్షతగాత్రులైన బాధితులు అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం నరసాపురంకు చెందిన ఎస్.తిమ్మక్కకు 5లక్షలు రూపాయలు, విశాఖ జిల్లా గోపాలపట్నంకు చెందిన పి.ఈశ్వరమ్మకు 5లక్షల రూపా >>2

## గిరిజనుల కోసం ప్రత్యేక

# ఆరోగ్య రథాలు

## ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:**గిరిజన ప్రాంత ప్రజలకు వైద్యసేవల కోసం ప్రత్యేక ఆరోగ్యరథాలు ఏర్పాటు చేసామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, మైనింగ్,ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే అరకు, పాడేరు ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలందించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యాలయం విజయవాడ తాడిగడపలో ఆరోగ్య రథం వాహనాలను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ బస్సులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

2017లో ఎపిఎండిసి ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు ముఖ్యమంత్రి >>2




# సంక్రాంతి రద్దీపై అధికారులదే బాధ్యత

## - డిజిపి ఆదేశం

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతికి ప్రయాణికుల అవసరాలరీత్యా నిరంతరం బస్సులు నడిపి ప్రయాణికులను సకాలంలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ద్వారకా తిరుమల రావు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో ఆర్టీసీ, రవాణా, పోలీసు శాఖ అధికారులతో సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీపై సమీక్ష నిర్వహించారు. రద్దీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. బస్టాండ్లలో ప్రయాణికులు నిరీక్షించకుండా వెంటనే అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఇందుకోసం అవసరమైన చోట్ల ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులను తీసుకోవాలని అధికారులను ద్వారకా తిరుమల రావు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు ఈ క్రమంలో ఫిట్‌నెస్, >>2

## సంక్రాంతి కానుకగా

## రూ. 6,700 కోట్ల బకాయిల

# విడుదలకు సిఎం ఓకే

## ఉద్యోగుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిల విడుదలకు ఆదేశం

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు చెందిన బిల్లుల బకాయిలు రూ.6,700 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శనివారం ఉండవల్లిలో ఆర్థిక శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మరియు పెండింగ్ బిల్లుల విడుదలపై సిఎం చంద్రబాబు దాదాపు 3 గంటల పాటు సమీక్ష నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు, చిన్న చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, అమరావతి రైతులకు కౌలు బకాయిలు మొత్తము రూ.6,700 కోట్ల విడుదల చెల్లింపునకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు అన్నారు. ఇందులో ఉద్యోగుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిలు మొత్తము రూ .1300 కోట్లు విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిపిఎఫ్ బకాయిలు రూ.519 కోట్లు, పోలీస్ సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు, సిపిఎస్ బకాయిలు రూ.300 కోట్లు, టిడిఎస్ బకాయిలు రూ.265 కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. 6.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు ఎస్సీ ఎస్టీ స్కాలర్షిప్ బకాయిలు రూ.788 కోట్లు, విద్యుత్ శాఖ రాయితీ బకాయలు రూ.500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ బకాయిలు రూ .400 కోట్లు, డ్రగ్స్ మరియు మెడిసిన్స్ బకాయిలు రూ .100 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

651 ఎమ్మెస్ఎంఇ లకు మరియు మరో 6000 మంది మైక్రోఎంటర్ప్రెన్యూర్లకు లబ్ధిచేకూర్చేవిధంగా రూ. 90 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నామన్నారు. అదేవిధంగా అమరావతి రాజధానికి, గన్నవరం ఎయిర్పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతుల కౌలు బకాయిలు రూ .241 కోట్ల చెల్లింపుకు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకవైపు రూ.10 లక్షల కోట్ల బకాయిలు మరియు వాటిపై ప్రతిరోజూ వడ్డీ చెల్లించడంతో పాటు మరోరూ1.30 వేల కోట్ల బకాయిల >>2



శనివారం పెండింగ్ బకాయిల విడుదలపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

# బకాయిల విడుదలకు సిఎం ఓకే

>> ఒత్తిడి ప్రభుత్వంపై ఉందన్నారు. వీటికి తోడు గత ప్రభుత్వం 60: 40 వాటాతో అమలు చేయాల్సిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి కేంద్ర వాటాను పొంది రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్ల ఆ పథకాలన్నీ నిలిచిపోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి రూ .6000 కోట్లను కేంద్రానికి జమ చేసి 73 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు మంచి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం అనంతరం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. భారీ మొత్తాల్లో బకాయిలు చెల్లింపు ఆయన అంగీకరించడం సంతోషదాయకమన్నారు.

**బకాయిలు విడుదలపై ఎన్జీవో సంఘం హర్షం**

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్ మరియు పోలీసుల సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపులకు, దిశిళీ బకాయిలు చెల్లింపులకు ప్రభుత్వం కేటాయింపులు చేయటం, సంక్రాంతి పండుగ ముందు ప్రకటించడం హర్షనియమని ఏపీ ఎన్జీజివో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ తెలిపారు. విబిబివీ సంఘం ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాలన్నిటినీ పూర్తిగా వివరించిందని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం సంతోషదాయకమని, ఇంకా బకాయిలు పెద్ద ఎత్తున ఉన్నందున ప్రభుత్వం వాటిపై కూడా దృష్టి సారించాలని, పిఆర్సి కమిటీ నియామకం, దీతి ల విడుదల తదితర అంశాలపై కూడా ప్రభుత్వం నుంచి త్వరలోనే సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నామని విబిబివీ నాయకులు తెలిపారు. తిశిబిలి, బకాయిలను కూడా విడుదల చేయాలని కోరారు.

# కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలు పెంపునకు ప్రభుత్వ నిర్ణయం

## వచ్చే నెల నుంచి వారికి రూ. 2 లక్షల జీతం

**అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం**

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేబినెట్ హోదా కలిగిన వారికి తీపి కబురు చెప్పింది. కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలను పెంచాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల జీతం అందనుంది. వేతనంతో పాటు ఆఫీస్ ఫర్నీచర్ ఏర్పాటుకు వన్ టైమ్ గ్రాంట్‌ను కూడా విడుదల చేయనుంది. అలాగే వ్యక్తిగత సహాయ సిబ్బందిని నియమించుకునేందుకు అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో కేబినెట్ హోదాలో ఉన్నవారికి నెలకు మొత్తం రూ. 4.50లక్షలు అందనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేబినెట్ ర్యాంక్ ఉన్నవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 10 లక్షల కోట్ల 'గ్రీన్' ఎనర్జీ

>> న్నారు. సొంత గ్రామాలకు వస్తున్న లక్షలమంది ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ప్రయాణికుల రద్దీతో విశాఖ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం సహా పలు నగరాల్లోని బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలోనే పండగకు వచ్చే ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ప్రైవేట్, స్కూళ్లు, కాలేజీల బస్సులను తీసుకోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. తద్వారా ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన అందులో వచ్చిన సూచనపై సమీక్షించి వెంటనే ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

ఫిట్‌నెస్ ఉన్న బస్సులను ఆర్టీసీ ద్వారా నడిపి ప్రజలకు ప్రయాణ కష్టాలు లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. తీవ్ర రద్దీగా ఉన్న రూట్లతో ఈ తరహా బస్సులతో కొంత మేర ప్రజలకు సౌకర్యం కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రజలను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సూచనలు చేశారు.

# తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు నేటి నుండి పరిహారం

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనం కోసం వచ్చి తిరుపతిలో నాలుగురోజుల క్రిందట జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన పరిహారాన్ని అందించేందుకు టిటిడి చర్యలు చేపట్టింది. దీనిపై శుక్రవారం సాయంత్రం టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు అత్యవసర సమావేశం జరిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతులు విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకుచెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారి గ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45) కుటుంబసభ్యులకుఈ పరిహారం ఆదివారం అందజేయనున్నారు. ఇందుకు ఛైర్మన్ నాయుడు బోర్డు సభ్యులు విశాఖ,నర్సీపట్నంకెళ్లే బృందంలో జ్యోతులనెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎంఎస్‌రాజు,భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు.కేరళకు వెళ్ళి మృతుల కుటుంబాలకు పరిహారం అందించే కమిటీలో సభ్యులు శ్రీరామ మూర్తి, కృష్ణమూర్తి వైద్యనాదన్, నరేశ్‌కుమార్, శాంతారాం,సుచిత్ర ఎల్లా ఉన్నారు. వీరు ఆయా ప్రాంతాల్లోని మృతుల కుటుంబాలను సందర్శించి, స్థానిక ఎంఎల్ఎలతో కలసి ఒక్కొక్కరికి 25లక్షల రూపాయలు చెక్కులను అందిస్తారు. ఈ కమిటీలు టిటిడి విద్యాసంస్థల్లో ఉచిత విద్యను,ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పించేందుకు కూడా నివేదికలు తయారుచేస్తారు.

# గిరిజనుల కోసం ప్రత్యేక ఆరోగ్య రథాలు

>> నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆరోగ్య రథాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే ఏపిఎండీసీ ద్వారా ఆరోగ్య సేవలు, విద్యాలయాలు, ఇతర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పుడు కోటి రూపాయల వ్యయంతో పూర్తి సాంకేతికత కలిగిన రెండు వాహనాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామన్నారు. వీటి ద్వారా ఆరోగ్య సేవలతో పాటు హెల్త్ చెకప్, కార్డియో, రక్త పరీక్షలు, ఈసీజీ తది తర సేవలు అందించటం జరుగుతుందన్నారు. 201924 మధ్యకాలంలో రాష్ట్రంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ ను నాశనం చేసారన్నారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులను దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ కనీసం ప్రజల ఆరోగ్యంపై పెట్టిన దాఖలాలు లేకుండా పోయాయన్నారు. భవిష్యత్తులో ఎక్కడ అవసరం ఉన్నా ఈ సేవలను కొనసాగిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తొలుత ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్ తో కలిసి రెండు ఆరోగ్య రథం వాహనాలను జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మరోసారి నిరూపించుకుంది.



శనివారం స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఛైర్మన్ బిఆర్ నాయుడు

# చెక్కులు అందించిన టిటిడి ఛైర్మన్

>> యలు పరిహారం అందించారు. అలాగే గాయాలకు గురై స్విమ్స్‌లో ఉన్న అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలంకు చెందిన కె.నరసమ్మ, పి.రఘు, కె.గణేష్, పి.వెంకటేశ్, చిన్నఅప్పయ్య ఉన్నారు. వీరికి 2లక్షల రూపాయలు పరిహారం చెక్కుల రూపంలో అందజేశారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు నియమితులైన కమిటీ సభ్యుల రవాణా ఇతర ఖర్చులను స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సొంత నిధులు నుండి చెల్లించనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు షాజహాన్(మదనపల్లి), పులివర్తినాని(చంద్రగిరి), బొజ్జలసుధీర్‌రెడ్డి(శ్రీకాళహస్తి),గాలిభానుప్రకాశ్(నగరి),జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ ,బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదం పరిష్కరిస్తాం

>> రాని భూముల్లో ప్రాజెక్టు నిర్మిస్తున్నారన్నారు. చంద్రబాబు ఐటీ తరువాత గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెట్టారు.. అందులో భాగంగా పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. దేశానికి ప్రతిష్టాత్మకమైనది రెన్యూవల్ ఎనర్జీ ప్రాజెక్టు అని అభిప్రాయపడ్డారు. దేశానికి రెండున్నర లక్షల పెట్టుబడులు తీసుకురాగలిగారు.. 365 ఎకరాలు కేంద్రం నుంచి అటవీ భూమి కొన్నారు, అందుకు కంపెనీ 365 ఎకరాల భూమి నెల్లూరు జిల్లాలో ఇచ్చారని వెల్లడించారు. 40 ఎకరాల భూమి ఫారెస్టు, రెవెన్యూ మధ్య వివాదం ఉంది.. దీన్ని పరిశీలించడానికి వచ్చానని చెప్పారు. ఆఫీసులో కూర్చొని సమీక్షించడానికి, ఫీల్డ్‌కి వెళ్లి సమీక్షించడానికి తేడా ఉందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇది భారీ ప్రాజెక్టు.. ఇందులో చిన్న చిన్న వయోలేషన్స్ ఉంటే కరెక్షన్ చేయాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. పర్యాటక ప్రాంతంగా, ఎడ్యుకేషన్ టూర్ ప్లేస్‌గా అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింద యువతకు ఉపాధి కల్పించే పనులు, రైతులకు ప్రయోజనాలు కల్పించే పనులు యాజమాన్యం చేయాలని తెలిపారు. 43 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్లు ఇవ్వగలిగేంత విద్యుత్ ఇక్కడ ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. కడప, చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఆక్రమణకు గురవుతున్నాయని.. అటవీశాఖ భూముల ఆక్రమణలపై రెవెన్యూ, అటవీ భూముల వివాదాలపై సమీక్ష చేస్తానని చెప్పారు. కర్నూలు అద్భుతమైన నగరం కావాలని తెలిపారు. అలాగే.. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శనంలో సినీనటి నందినిరాయ్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి,మోడలిస్ట్ నందినిరాయ్ శనివారం ఉదయం వైకుంఠద్వార దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. కాగా ఆమె గురువారంరోజే మోకాళ్లపై నడకమార్గంలో తిరుమలకు చేరుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు.

# సాగుతున్న తొక్కిసలాట రగడ!

## ఆరుగురు మృతిపై వీడని అనుమానాలెన్నో?

### రెండు కేసులు నమోదుతో తదుపరి యాక్షన్ ఏమిటో!?

**తిరుపతి, జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు రమ్మని లక్షలాదిమంది భక్తులను పిలిచి తొక్కిసలాట ఘటనకు కారణాలపై విశ్లేషణ మొదలైంది. భారీ సంఖ్యలో 1.20లక్షల వరకు టోకెన్లు ఒకేరోజు 8కేంద్రాల్లో 90కౌంటర్ల ద్వారా జారీచేస్తామని ముందుగానే టిటిడి పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేయడం, 16గంటలు ముందుగానే తిరుపతికి చేరుకున్న తెలుగురాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా ప్రాంతాల భక్తులకు అవసరమైన మేరకు కొన్ని కేంద్రాల్లో సరైన ఏర్పాట్లుపై, సౌకర్యాల కల్పనలో టిటిడి,పోలీసు,జిల్లాయంత్రాంగం ఘోరవైఫల్యం చెంది ఆరుగురు ప్రాణాలు బలిక బాధ్యులని తరలివచ్చిన భక్తులు నోటిమాటతో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం బాధ్యులైన అధికారులను బదిలీ చేయడం సస్పెన్షన్‌కు గురిచేయడం జరిగింది. అయినా ఈ ఘటనపై ప్రజాసంఘాలు,కొందరు నేతలు, వైసిపి నాయకులు పెద్ద రగడ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తొక్కిసలాట ఘటనపై నారాయణవనం, బాలాయపల్లి తాశీల్ధార్లు ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదైన విషయం విదితమే. ఈ కేసులపై సమగ్ర విచారణచేస్తే అందే నివేదికల ఆధారంగా ఎవరిని అరెస్టు చేస్తారనే విమర్శలు వైసిపి,ప్రజాసంఘాల నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్లాయి. టిటిడి నిర్లక్ష్యం కారణంగానే తిరుపతిలో ఈ ఘటన జరిగిందని టిటిడి ఛైర్మన్, ఇఒపై జాతీయ మానవ హక్కుల సంఘానికి .కేంద్ర హోంశాఖకు ఫిర్యాదులు వెళ్లాయి. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో రాష్ట్రపతికి లేఖరాసినట్లు వంగవీటి నరేంద్ర అనే వ్యక్తి వెల్లడించడం ఇప్పుడు టిటిడి వర్గాల్లో కుదిపేస్తోంది. సిఎం కూడా బాధ్యుడని ఆరోపించడం ఎంతవరకు సమంజసం కానీ ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు వెళ్లడం, హైకోర్టులో పిల్ వేయడం కూడా ఎక్కడకు దారితీస్తుందనేది కాలం నిర్ణయించనుంది. ఈ ఘటనపై ఐదురోజుల్లో న్యాయవిచారణ జరిపించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, 20మందిని ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఈ ఘటనలో జిల్లా ఎస్పీ, టిటిడి జెఇఒ, సివిఎస్‌ఒలను బదిలీ చేయడం, ఓ డిఎస్పీని, గోశాల డైరెక్టర్‌ను సస్పెన్షన్ చేయడం జరిగింది.

**వీడని అనుమానాలేన్నో!:**

వైకుంఠద్వార దర్శనాలకు తిరుపతిలోని 8ప్రాంతాల్లో సర్వదర్శన టోకెన్లు జారీచేస్తారని టిటిడి పెద్ద ఎత్తున లక్షలాదిరూపాయలు వ్యయంతో ప్రకటనలు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఇందులో తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్,ఇందిరా మైదానం, సత్యనారాయణపురం, ఎంఆర్‌పల్లి, బైరాగిపట్టెడ,రామచంద్రపుష్కరిణిలో 90కేంద్రాలు వరకు ఏర్పాటుచేసింది. జనవరి 9వతేదీ ఉదయం 5గంటలకు టోకెన్లుజారీ ప్రారంభిస్తామని ప్రకటనల్లో టిటిడి స్పష్టంగా పేర్కొంది. అలాంటపుడు ముందుగానే టోకెన్లు జారీచేయాలని టిటిడి అధికారులు ఇచ్చిన ఆదేశాల వెనుక ఏదేని కుట్రకోణం ఉందా అనే అనుమానాలు ఇప్పుడు తిరుపతి వాసుల్లోనే వ్యక్తమవుతున్నాయి. పైగా 2వేలమంది భక్తులకు సరిపడే బైరాగిపట్టెడలోని రామానాయుడు పాఠశాల సమీపంలో 2,500మందిని నిరీక్షింపజేయడం, గేట్లు ఉన్నఫళంగా తెరవడం తొక్కిసలాటకు కారణాలుగా గుర్తించారు. ఇక శ్రీనివాసంలో తొక్కిసలాటకు సరైన క్యూలైన్ల నియంత్రణ లేకపోవడం కూడా భద్రతవైఫల్యాలు స్పష్టంచేశాయి. పైగా కర్నాటక, తమిళనాడు, కేరళ, తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు తిరుపతి ప్రధాన ఆర్టీసి బస్టాండు సమీపంలోని శ్రీనివాసం, రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఉండే విష్ణునివాసం, అలిపిరి కేంద్రానికి దగ్గరలో భూదేవికాంప్లెక్స్‌లు ఉన్నాయి. మిగిలిన ఐదు కేంద్రాలు కూడా స్థానికులకు (తిరుపతి,తిరుపతి రూరల్, చంద్రగిరి ప్రాంతాల) అందుబాటులో ఉంటాయి. మరీ ఇతర రాష్ట్రాలనుండి అంతపెద్దసంఖ్యలో భక్తులు అక్కడే గుమికూడటం వెనుక ఏదేని కుట్రకోణం ఉందా అనే కోణంలో ఇప్పుడు తిరుపతివాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పైగా తిరుపతివంటి యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం,నిత్యం విఐపిల తాకిడితో రద్దీగాఉండే చోట పోలీసులకు ఎంతో అనుభవం, అవగాహన ఉండాలి. మరీ టిటిడి చరిత్రలోనే ఇలా ఎన్నడూ జరగని విషాద ఘటన ఈఏడాది అదీ బైరాగిపట్టెడ, శ్రీనివాసంప్రాంతాల్లోని కౌంటర్ల వద్ద చోటుచేసుకోవడం మాత్రం అనుమానాలెన్నో లేకపోలేదనేది తిరుపతివాసుల వాదన.

# కోళ్ల చుట్టూ కోట్లు!

>> కోడిపందాలు నడుస్తున్నాయి.జనవరి 10 నుండి జనవరి 18వ తేది వరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజోలు,అమలాపురం,రాజమండ్రి వరకు ఎక్కడ వసతి గృహాలు ఖాళీలేవంటే పరిస్థితి ఊహించవచ్చు.మధ్యం వ్యాపారం ఎంత జోరుగా సాగుతుందో కోడి పందాలలో నగదు కూడా అంత జోరుగా చేతులు మారుతుంది.పారిశ్రామిక వేత్తలు,ఐటి నిపుణులు, రియల్‌టర్లు, బడా రాజకీయ ప్రముఖులు బెంగళూరు, హైదరాబాద్, ముంబాయి, పూణె, చెన్నై తదితర ప్రధాన నగరాల నుండి ఇప్పటికే ఈ ప్రాంతానికి చేరుకున్నారు. ఎక్కడ పెద్దపెద్ద బరులు వేస్తున్నారు దాని వెనుకనున్న నాయకులు ఎవరు, ఏ బరిలో ఏ జాతి కోడి ఎక్కువుగా పందెం కొడుతుంది వంటి సమాచారాన్ని వేగుల ద్వారా సేకరిస్తున్నారు. బరుల వరకు నిర్వాహకులు పెద్దాయనను పట్టుకుని శెటిల్‌మెంట్లు చేసుకుని మీకిది మాకిది అనే పద్ధతిలో వ్యవహారాన్ని నడుపుతున్నారు. డిపార్టుమెంట్, మీడియా, పెద్దలు అనే పీఠికల క్రింద ఖర్చులను కూడా లక్షల్లో చూపిస్తున్నారు.మరోవైపు కలెక్టర్లు,ఎస్పీలు పందాలు ఇచ్చేంత వరకు కోడి పందాలు ఎక్కడ ఎవరు నిర్వహించిన కటకటాలేనని ప్రచారాన్ని ఊదరగొడుతున్నారు. మరోవైపు పందాలకు సిద్ధమవుతున్నావారు తమ వద్దనున్న కోడి జాతులను యూట్యూబ్ ద్వారా, వాట్సాప్‌ల ద్వారా భారీ ప్రచారానికి దిగుతున్నారు.డెల్టాలలో పుంజులను బాగామేపి పందానికి సిద్ధపర్చే వ్యాపారులు దాదాపు రెండువందలు పైగా ఉన్నారు.నెమలి,డేగా,పచ్చ వంటి రకాలను వివరిస్తూ ఫోటోలు పెడుతున్నారు. కొంతమంది కొబ్బరి తోటల్లో మోడల్ బరులు తయారుచేసి పందెం కోళ్లను సిద్ధపర్చి ట్రైలర్ వీడియోలనుకూడా విడుదల చేస్తున్నారు. ప్రభుత్వపరంగా నిశబ్ధ చట్ట భోగి నుండి కనుమ వరకు కనీసం ఐదు రోజులు మంజూరుచేసేలా చూడాలని పందాలను నిర్వహించేవారితో పాటు ముఖ్య నేతలు కూడా ప్రభుత్వ పెద్దల వద్ద అర్జీపెట్టుకున్నట్లు సమాచారం.గతంలో కోడిపందాలను ఎట్టి పరిస్థితిలోను నిర్వహించనీయకుండా కఠిన చర్యలు తీసుకునేలా రంగం సిద్ధంచేసిన తీరా పండుగ రోజు వచ్చేసరికి కోడే గెలిచింది పందెగాళ్లదే పైచేయి అనే టాక్ కూడా రాకోపోలేదు.అందుకే కోడి పందాలు ఎట్టి పరిస్థితులోను గోదావరి జిల్లాల్లో గన్‌షాట్‌గా జరుగుతాయనే నమ్మకం నిర్వహకులలో బలంగా నాటుకుపోయింది. అందుకే ముఖ్యమైన బరులు కోటి అరకోటి పైనే పలుకుతున్నాయి.బరి చుట్టూ ముగ్గువేసే ముందే బరిబయట ఎవరెవరిని ముగ్గులోకి తేవాలి.ఎవరిని డబ్బు మబ్బులో పెట్టాలి అనే విషయాలను గ్రూపు మీటింగ్‌లలో చర్చిస్తున్నారు.కూటమి సర్కారు కూడా కోడి కూతకు సై అనక తప్పదని ఇందుకు ఇచ్చుకోవల్సింది పుచ్చుకోవల్సింది తప్ప అడ్డుకోవల్సింది ఏమి లేదనేది జగమెరిగిన సత్యం. డెల్టాలో కోడి పందాలు ఆడేందుకు ఇప్పటికే కోళ్లను బాదం,జీడిపప్పు తదితర డ్రై ఫ్రూట్స్‌తో ఏపుగా మేపి ఉంచారు.అదృష్టం ఉన్నది గూటికి పందెం కొట్టలేనిది పకోడికి వెళ్లక తప్పదు. ఒక్కో పుంజు జాతి రకాన్ని బట్టి లక్ష నుండి రెండు లక్షల వరకు పలుకుతున్నాయి.

అయితే పందెం కొట్టే పుంజులను కొంతమంది ఆయా బరులను బట్టి పందానికి ఇంత అనే పద్ధతిలో గంటల మీద అద్దెకు కూడా ఇస్తున్నారు. ఇటీవల గోదావరి జిల్లాలలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పందెం కోళ్ల బరులపై రైడ్ చేయడంతో వందలాది కోళ్లు కూడా దొరికిపోవడం అవి కోర్టుకు హాజరపరచడం జరిగింది.అలాగే ముత్యాలపల్లి ప్రాంతంలో వందల సంఖ్యలో కోళ్ళు ఉన్న స్థావరంపై అగ్నికీలాలు వ్యాపించి మాడిపోయాయి.ఇలా పందెం కోళ్ళకు కూడా తీవ్ర డిమాండ్ పెరిగింది. దీంతో వ్యాపారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.సంక్రాంతి పేరుతో సాంప్రదాయం ముసుగులో జరిగే ఈ కోడిపందాలు వందల కుటుంబాల్లో కన్నీళ్ళు కొన్ని కుటుంబాల్లో కాసులు కురిపిస్తాయి.ఈ క్రీడలో రక్తం చిందించి కన్ను మూసేది,కాలం తీరేది బరిలో వీరోచితంగా పోరాడే కోడి పుంజే!

# రాంబిల్లిలో సోలార్ ప్యానల్స్ తయారీ ప్రాజెక్టు



**విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లాలో భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రముఖ కంపెనీలు క్యు కడుతున్నాయి. ఇప్పటికే నక్కపల్లి, పూడిమడక తదితర ప్రాంతాలలో లక్ష 85 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులకు ఇటీవల ప్రధాని శంకుస్థాపన చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ క్రమంలోనే మరో భారీ పరిశ్రమ ఎలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమవుతోంది. రాంబిల్లిలో సోలార్ పవర్ ప్యానల్స్, బ్యాటరీల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి రిలయన్స్ కంపెనీ ఆసక్తి చూపింది. సుమారు 1500 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. వినేపద్యంలో రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ శనివారం రాంబిల్లి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అని లంబానికి ఘనంగా స్వాగతం పలికి పరిశ్రమ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. చానల్స్ తయారీ తర్వాత వాటిని వివిధ ప్రాంతాలకు తరలించడానికి అవసరమైన రవాణా సౌకర్యాలు, నీటి లభ్యత తదితర అంశాల గురించి అనిల్ అంబానీ సుదర్శన్ విజయ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు.



శనివారం తిరుపతిలో సప్తగిరుల ప్రదక్షిణ చేపట్టిన జస్టిస్ కృష్ణమోహన్, డా.గజల్ శ్రీనివాస్, నేపాల్ స్వామీజి రామకృష్ణ స్వామి తదితరులు

# సప్తగిరుల ప్రదక్షిణ గొప్పస్ఫూర్తిదాయకం

## ఒక చరిత్రాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమం: జస్టిస్ కృష్ణమోహన్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలసప్తగిరుల ప్రదక్షిణ గొప్ప భక్తిస్ఫూర్తిదాయక కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ బి.కృష్ణమోహన్ అభిప్రాయపడ్డారు. గోవింద భక్తుల ఆధ్వర్యంలో తిరుపతి చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తలపెట్టిన 216 కిలోమీటర్ల వ్యాప్తి కలిగినదివ్యమైన 'తిరుమల సప్తగిరిప్రదక్షిణ' వాహనయాత్రను హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ కృష్ణ మోహన్ శనివారం తిరుపతిలో ప్రారంభించారు. తిరుమల వైభవం, సనాతన ధర్మవికాసం కోసం జనవరి11న శనివారం ఉదయం 6.30గంటలకు అలిపిరి సమీపంలోని భారతీయ విద్యాభవన్ ప్రాంగణం ఈ ప్రదక్షిణ యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర శ్రీనివాసమంగాపురం, భాకరాపేట, నెమలిగుండ్ల, దేవరకొండ, నందునితండా, కొల్లాపూర్, తాళ్ళపాక, ఊటుకూరు, కపిలేశ్వరస్వామి ఆలయం అలిపిరి మీదుగా భారతీయ విద్యాభవన్ ప్రాంగణానికి సాయంత్రం 6గంటలకు చేరుకుంది. సప్తగిరుల హారతితో ముగిసింది. 'సేవ్‌టెంపుల్స్' భారత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్‌శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యక్షేత్రాలకు నీరాజనం, శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవ నిర్వహణ ఉంటాయన్నారు. యాత్రలో భక్తులకు భోజన సదుపాయం, మంచినీటి సదుపాయాలు ఏర్పాటుచేసినట్లు సింహయాజస్వామి తెలిపారు. ఈ సప్తగిరుల ప్రదక్షణ ద్వారా ఆధ్యాత్మికశక్తి పెరుగుతుందని నేపాల్‌నుండి వచ్చిన జగద్గురువు రామకృష్ణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, జర్ఖండ్, రాజస్థాన్, ఢిల్లీల నుండి వచ్చిన వందలాదిమంది ఆధ్యాత్మిక వేత్తలు,భక్తులు పాల్గొన్నారు.

# బాధ్యత

>> మంచి కండిషన్ ఉన్న బస్సులనే ఇందుకు వినియోగించాలని ద్వారకా తిరుమల రావు ఆదేశించారు. ఆర్టీసీలో ఉన్న అన్ని బస్సులను రోడ్డెక్కించి సిబ్బంది సహకారంతో నిరంతరం బస్సులు నడపాలన్నారు. మరోవైపు రోడ్లు, కూడళ్ల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జాం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు ద్వారకా తిరుమల రావు సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 12-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.6.34, చతుర్దశి తె.5.03
మృగశిర ఉ.11.24
వర్జ్యం : రా.7.31-9.04
దు.ఉ.సా.4.25-5.10
శుభసమయం: ఉ.7.00-8.00,
సా.6.00-6.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మానవతా దృక్పథంతో శక్తికి మించి ఒకరికి సహాయం చేస్తారు. కుటుంబసభ్యుల సహాయం అందుతుంది.

**వృషభం :** జీవితం మూనపోసినా విధంగా సాగుతోందని భావిస్తారు. ఋణవత్తిడుల నుండి బయటపడతారు.

**మిథునం:** భూవివాదంలో కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**కర్కాటకం :** సన్నిహితులు, సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కార మవుతాయి. విలువైన వస్తువుల సేకరణ.

**సింహం:** దూరపు బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహనాల విషయంలో మెలకువ అవసరం.

**కన్య :** కుటుంబ, ఆరోగ్య సమస్యలు కొంత ఉపశమిస్తాయి. ఆలోచనలు కార్యరూపం ఇస్తారు.

**తుల :** ముఖ్యమైన పనులు సన్నిహితుల సహకారంతో పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలు చేపడతారు.

**వృశ్చికం:** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. సోదరుల నుండి ధనలాభం.

**ధనుస్సు:** నూతన ఒప్పందాలు చేసుకోగలుగుతారు. సంతృప్తికరమైన ఫలితాలను సాధించలేకపోతారు.

**మకరం:** ఎదుటివారు మీరు చెప్పేది ఆసాంతం వినకుండా మీ మీద నిందలు వేయడం అసహనానికి గురిచేస్తుంది.

**కుంభం:** ఊహించని సమస్యలు తప్పకపోవచ్చు. కీలక నిర్ణయాలలో ముఖ్యులు సలహాలు పాటిస్తారు.

**మీనం :** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.



శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## రాష్ట్ర మంతటా వడ్డె ఓబన్న జయంతి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి11,ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో శనివారం వడ్డె ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డె ఓబన్న సన్నిహి తుడుగా ఉన్నారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రేనాటి వీరుడు ఓబన్న చరిత్ర నేటితరాలకు తెలపాలని అన్నారు. బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరో చితంగా వడ్డే ఓబన్న పోరాడారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నల్లమల కేంద్రంగా గెరిల్లా పద్ధతుల్లో బ్రిటిష్ వారిపై ఆయన పోరాటం చేశారు. కర్నూలు శివారులోని జగన్నాథ కొండపై పట్టుబడి 39 యేళ్లకే వడ్డె ఓబన్న అమరత్వం పొందారు.

## పై స్థాయిల్లో ఉన్నవారు మంచిని పాటిస్తే
# మిగిలిన వారికి అది ప్రేరణ
### నేడు పీ4 కాన్సెప్ట్ పేపర్ విడుదల: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో పై స్థాయిలో ఉన్నవారు మంచిని పాటిస్తే, మిగిలిన వారికి అది ప్రేరణగా ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టా గోష్టి నిర్వహించారు. తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలని అన్నారు. తాను అందుకే మా ఊరికి ప్రతీ సంక్రాంతికి వెళ్తున్నా అని చెప్పారు. తాను మా ఊరు వెళ్లే సంప్రదాయానికి తన భార్య భువనేశ్వరినే కారణమని గుర్తుచేశారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలు పెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమ ం తప్పకుండా పాటిస్తున్నామని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడు కోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ విధానం ప్రోత్స హించటానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తామని అన్నారు. దీనిపై అన్నిస్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తామన్నారు. పీ4 విధానం బాగా చేసిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు ఇచ్చి ప్రోత్స హిస్తామని తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి సంక్రాంతి రద్దీ ఎక్కువగా ఉందన్నారు.ప్రభుత్వ పరంగానూ హ్యాపీ సండే లాంటి కార్యక్రమాలు ఈ సారి గ్రామ స్థాయిల్లోనూ ప్రోత్స హిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రజలను ఇబ్బంది పెట్టేలా మోడీ పాలన
### పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,జనవరి11.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రజలు, దళితులు, రాజ్యాంగాన్ని అవమానం, నాశనం చేసేలా రకరకాలుగా ప్రయత్నాలు చేస్తోందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఆమె ప్రధాని మోదీ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ ప్రజలను ఇబ్బంది పెట్టేలా పాలన సాగిస్తుందన్నారు. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బీజేపీకే సపోర్టు చేస్తుందన్నారు షర్మిల. బీజేపీ పార్టీ చంద్రబాబు, జగన్ పవన్ చేతుల్లో ఉంద న్నారు. బీజేపీ ఇంత రాక్షస పాలన చేస్తున్నా ఈ మూడు పార్టీలు వారికే మద్దతు ఇవ్వడాన్ని మండి పడ్డారు. విజయవాడలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీ తప్పితేమిగతా పార్టీల నేతలంతా హాజర య్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి షర్మిల మాట్లాడారు. జై బాపూజీ, జై భీమ్.. జై సంవిధాన్ పేరిట కాంగ్రెస్ పార్టీ కొత్త క్యాంపెయిన్ మొదలుపెట్టిందన్నారు. అందుకే



కాంగ్రెస్ పార్టీ అందరి మద్దతు కూడగట్టి ప్రెసిడెంట్‌కు తీర్మానం పంపాలని నిర్ణయించిందన్నారు. బీజేపీ కచ్చితంగా క్షమాపణలు చెప్పే విధంగా ఒక రిజెల్యూషన్ తీసుకురావాలని నిర్ణయించిందన్నారు.

# రేనాటి యుద్ధవీరుడు ఓబన్న
### ఘనంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు
### ఆర్టీసీ హౌస్‌లో ఓబన్న జయంతి

**సచివాలయం, జనవరి 11 ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలోని ఆర్టీసీ హౌస్‌లో రేనాటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని సంస్థ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం మాట్లాడుతూ రేనాటి యుద్ధ వీరుడు శ్రీ ఓబన్న గొప్పతనం అందరూ తెలుసుకో వాలన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటీషు వారి పాలనకు ఎదురు తిరిగి శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ముఖ్య అనుచరుడుగా చరిత్రలో నిలిచారన్నారు. యుద్ధ వీరుని చరిత్ర ఈ సందర్భంగా గుర్తు చేసుకొని నివాళులు అర్పించడం మన స్వాతంత్ర్య వీరులకు మనమిచ్చే గౌరవంగా భావించాలన్నారు. డిప్యూటి సిపిఎం (హెచ్ఆర్‌డి) కుమారి సాంబ్రాజ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ మధు, అసిసెంట్ మెకానికల్ ఇంజనీర్ మధు, పిఓ (హెచ్ఆర్‌డి) మాణిక్యం, ఆర్టీసీఉన్నతాధికారులు, హెచ్ఓడిలు, సూపర్ వైజర్లు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, సిబ్బంది తదితరలు పాల్గొని ఓబన్న చిత్ర పటానికిపూలమాలలువేసి నివాళులు అర్పించారు.

## తిరుమల సమాచారం



## వైకుంఠద్వాదశిన శాస్త్రోక్తంగా చక్రస్నానం
### పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వాదశి పర్వదినాన శనివారం ఉదయం తిరుమలలో పుష్కరిణిలో చక్రధారుడి చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు. శనివారం తెల్లవారు జామున విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. శ్రీభూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం చేశారు. అనంతరం వివిధ పాశురాలను చిన్న జియ్యర్‌స్వామి పఠించారు.

చక్రస్నాన సమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. శేషాచలంలోని 66కోట్ల తీర్థాలలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనది. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, ఆల య డిప్యూటీ ఇఒ లోకనాధం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు పాల్గొన్నారు.

## రెండవరోజూ వైకుంఠద్వాదశిన
## పరిమితంగానే విఐపిలకు వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాల్లో రెండవరోజు ద్వాదశిన శనివారం ఉదయం పరిమితంగానే ప్రముఖులకు బ్రేక్ దర్శనాలు కల్పించారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా రావడంతో వారితోబాటు మరో ఐదుమందికి వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. శనివారం ఉదయం ఏపి హైకోర్టు జడ్జి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, తెలంగాణా హైకోర్టు జడ్జి జస్టిస్ నంద, బిజెపి మాజీ ఎంపి లక్ష్మణ్, ఎంఎల్‌ఎ కన్నబాబు, విశాఖ డిఐజి గోపీనాథ్‌జెట్టీ, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిశోర్, విశాఖ జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తదితరులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కాగా వైకుంఠ ఏకాదశిన తొలిరోజు అర్ధరాత్రివరకు 60,094మంది భక్తులకు దర్శనం చేయించారు. హుండీ ఆదాయం 2.45కోట్లు చేకూరింది. ఇదిలా ఉండగా వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టిక్కెట్లు జారీచేయడంతో రోజుకు 70వేలమంది భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది.

ఇక ఆయా రోజుల్లో దర్శన టిక్కెట్లు, టోకన్లు కలిగిన భక్తులు సమయానికి తిరుమలకు చేరుకుని దర్శనం చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



# పల్లెల్లో కానరాని సంక్రాంతి సంబరాలు
### కనుమరుగవుతున్న సంస్కృతి, సంప్రదాయాలు
### వ్యసాయపనుల్లో రైతులు

**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త:** తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి శోభ కనుమరుగవుతోంది. ఈ యేడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా రెండు నెలలు ముసురుతో రైతులకు వ్యధలే మిగిల్చాయి. వ్యవసాయానికి పెట్టుబడుల సమయంలో ఆదు కునే బ్యాంకులు పాత బకాయిలు చెల్లించలేదని కొత్త అప్పుకు నో అంటున్నారు. పట్టణాల్లో వడ్డీ వ్యాపారస్తుల వద్ద ఏదైనా తాకట్టు పెడదామన్నా ఏమి లేకపోవటంతో పెట్టుబడుల కోసం తల్లడిల్లుతున్నారు. దాంతో సంక్రాంతి సంబరాలు మొక్కుబడిగా మారాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీలు ఎప్పటి కప్పుడు ప్రజల అవసరాల్ని తీర్చటంలో సత్ఫలితాలనిస్తున్నాయి.

**సంప్రదాయాలు కాపాడటానికి ప్రభుత్వం కృషి:** సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్న తలంపుతో ఎప్పటి కప్పుడు పాలకులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. పండుగ నాటికి ఇంటినిండా ధాన్యం, కొత్త అల్లుళ్ల సందళ్ల, భోగిపళ్ల చిన్నారుల హడావిడ ఇది ఒక నాటి సందడి. కానీ నేడు పెట్టుబడుల కోసం వెంపర్లాట, ఆర్థిక సంక్షోభం, అప్పులు మది నిండా వెతలతో పండగ సందళ్ల కనుమరుగవు తున్నాయి. ఒకప్పుడు ధాన్యాన్ని ఇంటికి తీసుకువచ్చే ఆనవాయితీ ఉండగా, నేడు దిగుబడులు తగ్గి ఉన్న ధాన్యాన్ని రైతులు కల్లాలో అయినకాడికి అమ్ముకుంటున్నారు. ఒకనాడు రైతుల గాదెల నిండా ధాన్యం, కళ్లలో ఆనందం ఉండేది. కానీ నేడు ఇవేమీ లేవు. తాము వేసిన పంటలు చేతికి ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్నారు. ఇక సంప్రదాయాల సంగతంటారా ఊరంతా సంక్రాంతి..కాబట్టి తాము కూడా చేస్తున్నామని మాత్రమే చెబుతున్నారు. పిండి వంటల తయారీకి సైతం అధికశాతం మహిళలు మొగ్గు చూపడం లేదు.



**కానరాని డూ డూ బసవన్నలు:** డూడూ బసవన్నల గంగిరెద్దుల గజ్జెలసవ్వడులు, హరిదాసులు హరి నామస్మరణ, ఆశీర్వచనాలు కనుమరుగయ్యాయి. గంగిరెద్దు మేళం నేటి యువతకు అపు రూప దృశ్యంగా మారింది. సంక్రాంతి పట్టిన నేల నుంచి ఇళ్ల ముంగిట ఉండే ముగ్గుల హడావిడి నేడు ముగ్గులపోటీలకు పరి మితమైపోయింది. దీనికి తోడు చాలామంది ఇళ్లముందు కనీసం కొద్దిపాటి ఖాళీస్థలాలు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో ముగ్గులు వేసే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో యువకుల సందడి అంతా ఇంతా కాదు. పోటీ ప్రపం చంలో గ్రామీణ యువకులు సైతం అధిక సంఖ్యలో ఉద్యోగాల పేరిట ఇతర ప్రాంతాల్లో ఉండడంతో వారు పండక్కి ఇంటికి రావ డమే ఓపెద్ద పండుగగా భావించే పరిస్థితులొచ్చాయి. సంక్రాంతి సంబరాలంటూ స్వచ్ఛంద సంస్థలు పోటీలు పెట్టడం తప్ప గ్రామాల్లో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా మారిపో యారు. అయితే ఏడాది ప్రారంభం కాబట్టి తొలి పండుగ రోజుల్లో పట్టణాల్లో ఉద్యోగాలు చేసేవారు పండుగ రోజు తమ స్వంత గ్రామాలకు వచ్చి సంబరాలు చేసుకునే వారు. ఇది మాత్రం ఇప్పటికీ కొనసాగడం సంతోషించదగ్గ విషయం అని చెప్పవచ్చును.

**కోడి పందేల సందడి ఒకప్పటి మాట:** ఒకప్పుడు కోడి పందేలు కేవలం పండుగ మూడు రోజులు మాత్రమే రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒకచోట సంప్రదాయబద్ధంగా ఉండేవి. క్రమంగా కోడిపందేలతో పాటు పేకాట కూడా తోడవడంతో ఇవి వ్యసనంగా మారి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులేర్పడ్డాయి. ప్రస్తుతం వ్యసన పరులు కోడిపందేల నిర్వహణ బరిలో పనిలేకుండా ఎక్కడ అవకాశముంటే అక్కడ నిర్వహిస్తూ తమ పని తాము తాఫీగా చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో సంక్రాంతి పండుగ గత వైభవాన్ని క్రమేపీ కోల్పోతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.



## ఆకట్టుకున్న శోభారాజ్ అన్నమయ్య సంకీర్తనలు

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై శనివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాన నాదనీరాజనం వేదికపై శ్రీవేం కటేశ్వర స్వామికి ప్రముఖ గాయని డాక్టర్ శోభారాజ్ అన్నమయ్యకీర్తనలు ఆలపించారు. వేలాది మంది భక్తులు ఎంతో భక్తిభావంతో, ఆధ్యా త్మికతతో ఈ కీర్తనలు ఆలకించారు. డాక్టర్ శోభారాజ్ తన శిష్యులతో కలసి ద్వాదశిన రెండు అన్నమయ్య కీర్తనలు స్వామివారి సహస్రదీపాలంకార సేవలో ఆలపించారు.

## ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల, జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు ట్రస్టలలో ఎస్వీవేదపరిరక్షణ ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయుల విరాళాల చెక్ అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన సాయి రాఘవేంద్ర నిర్మాణసంస్థ ఛైర్మన్ ఎం.జనార్ధన్ ఈ 10లక్షల రూపాయల చెక్కును టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు.



# 13నుంచి మరో విశాఖ వందేభార్‌త్‌కు 16బోగీలు
### సిట్టింగ్ సామర్థ్యం 1,128కి పెంపు

**గుంతకల్లురైల్వే, జనవరి 11,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి లభిస్తున్న ఆదరణ,డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నంల మధ్య తిరిగే మరో నెంబర్ 20707/08వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఈ నెల 12నుంచి అదనంగా మరో ఏడు చైర్ కార్ బోగీలతో పాటు మరొక ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతో కలిపి మొత్తం 16బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైలు సర్వీసులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2024మార్చి 12న విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం ఈరైలు 7చైర్ కార్ బోగీలతో పాటు మరొక ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలను కలిపి మొత్తం 8బోగీలలో 530మంది ప్రయాణికుల సామర్థ్యంతో నడుస్తున్న ఈ రైలు కెపాసిటీని మరో ఎనిమిది బోగీలతో పెంచి 1,128మంది ప్రయాణికులకు అందుబాటులో రానున్నాయి. ఈ రైళ్లకు ఈ నెల 13నుంచి 16బోగీలతో మొత్తం 1,128మంది ప్రయాణికులు రెట్టింపు సామర్థ్యంతో సేవలు అందుబాటులో రానున్నాయి.

## ప్రయాణికులతో కిటకిటలాడుతున్న రైళ్లు, స్టేషన్లు..

**గుంతకల్లు రైల్వే,జనవరి 11,ప్రభాతవార్త:** ప్రస్తుత సంక్రాంతి పండుగ సీజన్‌లో రైల్వేస్టేషన్లు,రైళ్ల ప్రయాణీకుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. అదనపు రద్దీని నియంత్రించడానికి దక్షిణ మధ్య రైల్వే అనేక చర్యలు చేపట్టింది. జనవరి నెలలో 366సంక్రాంతి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్లలో ఎక్కువ భారం ఫీక్ హాలిడే సీజన్‌లో నడపబడు తున్నాయి. ఈ రైళ్లు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రమే కాకుండ ఇతర ప్రసిద్ధ గమ్యస్థానాలకు కూడా నడపబడతాయి. ఈ రైలు సర్వీసులలో ఇందులో రిజర్వ్‌డ్ బోగీలు, అన్‌రిజర్వ్‌డ్ వివిధ కోచ్‌ల మిశ్రమ కూర్పుతో అన్ని విభాగాల ప్రయాణికుల సేవలు అందిస్తాయి. నర్సాపూర్, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకా కుళం, మచిలీపట్నం,తిరుపతి, బెర్హంపూర్, జైపూర్, గోరఖ్‌పూర్, కటక్,మదురై,అ రిసికెర మొదలైన ప్రసిద్ధ గమ్యస్థానాలకు ఈ ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. అదనంగా మరికొన్ని ప్రత్యేక రైళ్లు నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, వరంగల్‌కు నడుప బడుతున్నాయి. ఇతర జోన్‌ల ప్రదేశాలైన షాలిమార్,సంబల్‌పూర్, బరౌని, విశాఖపట్నం మీదుగా ప్రయాణిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారం భోత్సవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ స్టేషన్ నుండి నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం స్టేషన్ల వైపు 59ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. ఇందులో 16 జనసాధారణ రైళ్లు చర్లపల్లి నుండి విశాఖపట్నం తిరిగి చర్లపల్లి వరకు సాధారణ



కోచ్‌లతో ప్రత్యేకంగా నడపబడుతున్నాయి. పండుగ సీజన్‌లో చేపట్టిన ప్రత్యేక చర్యలు టిక్కెట్ల పంపిణీని బలోపేతం చేయడానికి, 05 ప్రధాన స్టేషన్లలో అదనపు కౌంటరుల ఏర్పాటు చేయబడ్డాయి. అదనంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే అన్ని ప్రధాన స్టేషన్లలో ఎటివిఎం ఫెసిలిటేటర్లను అందుబాటులోకి తీసుకురా వడమైనది. స్టేషన్లలో రద్దీని నిరంతరం పర్యవేక్షించడం కోసం డివిజనల్ కమర్షియల్ కంట్రోల్లో మానిటరింగ్ సెల్లు 24గంటలు పని చేస్తున్నాయి. ముఖ్యంగా రద్దీగా ఉండే రైళ్లు బయలుదేరే సమయాల్లో/రైళ్లు నడిచే సమయాల్లో రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రధాన స్థేషన్లలో అధికారులను నియమించడం జరిగింది. జనరల్ కోచ్‌లలోకి ప్రయాణికులు సజావుగా ప్రవేశిం చడాన్ని నియంత్రించడానికి మరియు రిజర్వ్ చేయబడిన కోచ్‌లలోకి అనధికార ప్రయాణికుల ప్రవేశాన్ని నియంత్రించడానికి అధిక రద్దీ ఉండే రైళ్ల దగ్గర సెక్షన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్/టిక్కెట్ చెకింగ్ సిబ్బంది,ఆర్‌పిఎఫ్ సిబ్బందితో అందుబాటులో ఉంటారు. స్టేషన్లలో ఇతర డిస్‌ప్లే బోర్డులతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తరచుగా ప్రకటనలు చేయబడుతున్నాయి. నడపబడుతున్న ప్రత్యేక రైళ్ల గురించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసేందుకు సంబంధిత గమ్యస్థా నాలకు అందుబాటులో ఉన్న రైళ్లకు సంబంధించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసేందుకు ప్రధాన స్టేషన్లలో ఎంక్వైరీ కమ్ ఫెసిలిటేషన్ కౌంటర్లు నిర్వహించబడుతున్నాయి. రైళ్ల ప్లాట్ ఫారం కేటాయిం పునకు(నామినేషన్‌కు) సంబంధించి ఆపరేటింగ్ విభాగంతో జన సమూహ నిర్వహణ కోసం భద్రతా విభాగంతో సన్నిహిత సమన్వయం నిర్వహించబడుతోంది.

## మనిషిని మేల్కొల్పేదే అసలైన కవిత్వం: సినీగేయ రచయిత రసరాజు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** మనిషిని మేల్కొల్పేదే అసలైన కవినిని సినీ గేయ రచయిత రసరాజు అన్నారు. శనివారం సాయంత్రం విజయవాడ పుస్తకం మహోత్సవం చెరుకూరు రామోజీరావు సాహిత్య వేదికపై నవ మల్లెతీగ మాసపత్రిక నిర్వహణలో సరికొండ నంసింహారాజు రచించిన తల్లడిల్లే తల్లి వేరు పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రసరాజు పుస్తకాన్ని ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ కవి ఒక వాక్యానికి జన్మనిచ్చేందుచేందుకు పునర్జన్మ నెత్తుతాడన్నారు. పుస్తకాన్ని సమీక్షిస్తూ డాక్టర్ గుమ్మా సాంబశివరావు నరసింహారాజు తన కవిత్వంలో తెలుగు భాషలో కొన్ని కొత్త పద బంధాలను కని పెట్టాడన్నారు. సభాధ్యక్షులు ఘంటా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆధునిక కవిత్వంలో సరికొండ ఒక కొత్త వాక్యం అన్నారు. విరసం బాధ్యులు అరసవల్లి కృష్ణ మాట్లా డుతూ నరసింహారాజు తన కవిత్వంతో సమాజంలో ఒక అరుణ పతాకం ఎగరేసారన్నారు. కార్యక్రమంలో పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు,రిటైర్డ్ తహసిల్దార్ కూరపాటి కోటంరాజు, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొన్నారు. సరికొండ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతి జూపార్కు రోడ్డులో
# టిటిడి ఉద్యోగిపై చిరుత దాడి
### బాధితుడికి స్విమ్స్‌లో చికిత్స

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి-తిరుమలలో విస్తరించిన శేషాచలం అటవీ ప్రాంతంలో చిరుతల సంచారం జోరుగా సాగుతుండటం, తరచూ జనంపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శనివారం మధ్యాహ్నం టిటిడి ఉద్యోగి మునికుమార్ ద్విచక్రవాహనంపై మధ్యాహ్నం ప్రాంతంలో జూపార్కురోడ్డులో వస్తుండగా ఉన్నట్లుండి చిరుతపులి దాడిచేసింది. అతనికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కాగా బాదితుడు టిటిడి తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రిలో సిబ్బంది కావడంతో మెరుగైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. చిరుత దాడి ఘటనపై అటవీశాఖ అదికారులు అప్రమత్తమై ఆ పరిసరాల్లో జనానికి హెచ్చరికలు చేశారు. గత కొంతకాలంగా చిరుతపులి తిరుపతి ఎస్వీయూని వర్సిటీ, వేదిక్ వర్సిటీ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు.



ప్రభుత్వం మిల్లర్లులు చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుండటంతో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని సివిలసప్లయ్ కార్పొరేషన్‌లకు అప్పులు గుదిబండలాగా మారాయి. తెలంగాణ పౌరసరఫరాలశాఖకు రూ.45లక్షల కోట్లు ప్రస్తుతం ఉంది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు రూ.36వేల కోట్లు అప్పుఉంది. భారత ఫుడ్‌కార్పొరేషన్ సంస్థ సిఎంఆర్ గడువు జనవరి మూడోవారం వరకు మళ్ళీ పెంచారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికే పలు మార్లు సిఎంఆర్ బియ్యం తిరిగి ఇవ్వడానికి పలుమార్లు అవకాశంఇచ్చింది. ఈ దఫా తిరిగి బియ్యం ఇవ్వకపోతే సుమారు ఆరువేల కోట్ల భారం తెలంగాణపై పడుతుంది. అంటే మన సివిల్‌సప్లయ్ అప్పుభారం రూ.51వేల కోట్లకు చేరబోతుంది. 2023-24 వానాకాలం సం



బంధించి 17లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం ఇంకా మిల్లర్లవద్ద బకాయి ఉంది. 2023-24 లో 48లక్షల మె.ట ధాన్యం మిల్లర్లకు మర ఆడించాలని ఇచ్చారు. వాస్తవానికిధాన్యం కేటాయించిన 15రోజుల్లోనే మిల్లర్లు మర ఆడించి ఇవ్వాలికానీ జి.వోలో మూడు నెలలు అదనపు అవకాశం ఇవ్వడంతో దానిని అలుసుగా తీసుకొని ఏళ్లకుపళ్ల సిఎంఆర్ బియ్యం ఇవ్వకుండా తప్పించుకొని దర్జాగా తిరుగుతున్నారు. ప్రభుత్వం కూడా సిఎంఆర్ బియ్యంపై శ్రద్ధ చూపకుండా టెండర్ ఏజెన్సీలకుధాన్యం అప్పగించేందుకు ఒత్తిడి చేస్తున్నది. ప్రభుత్వ ధాన్యం వేలంలో కొన్న ఏజెన్సీలకు ధాన్యం అప్పగించని రైసుమిల్లర్లపై ఆర్ఆర్‌యాక్టు, క్రిమినల్‌కేసులు నమోదు చేస్తున్నారు.

# మిల్లర్ల చేతిలో నలుగుతున్న 'బియ్యం'!

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'జాలరి వలలో చేపవునీవే గానుగమరలో చెరుకువు నీవే" శ్రీశ్రీ అన్నట్లు రైసుమిల్లర్ల మరలో ఉభయతెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, మిల్లర్ల ద్వారా వినియోగదారులు నలిగిపోతున్నారు. రైసుమిల్లర్లు "తోకే కుక్కను ఆడించినట్లు" మన పాలకులను ఆడిస్తున్నారు. అన్నపూర్ణ వంటి తెలుగుగడ్డపై ఆకాశాన్ని అంటేలా బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఉభయ తెలుగురాష్ట్రాలలో ధాన్యం దిగుబడి ఏటామూడుకోట్ల మెట్రిక్ టన్నులకుపైగా పెరిగిన బియ్యం ధరలు మార్కెట్‌లో కిలోకు రూ.60కిపైగానే చేరుకొని సామాన్యుడు నోట్లోకి ఐదు వేళ్ల వెళ్లని దుస్థితి నెలకొంది. మిల్లర్లు, నల్లబజారు వ్యాపారులు చేతులు కలిపి ఓవైపు బ్లాక్‌దందాతో బియ్యం కొరత సృష్టిస్తున్నారు. స్థానిక ప్రజల అవసరాలు తీర్చకుండా ప్రభుత్వాలు కూడా బియ్యం ఎగుమతికి అనుమతులు ఇవ్వడంతో అక్రమంగా సక్రమంగా సరిహద్దులు దాటుంటే స్థానిక మార్కెట్‌లో బియ్యంధరలు పెరుగుతున్నాయి. బియ్యం అక్రమరవాణా అడ్డుకొంటున్నామని అడపదడపా బిల్డప్ ఇవ్వడానికి "అరహో సాంబా..! సీజ్ ద షిప్"అంటూ ప్రజలకు వినిపించేలా గట్టిగా అరుస్తారు. ఆ వెనువెంటనే మనోళ్లదే వదిలేండని అంటూ బుల్లిపెట్టెతో అధికారుల చెవుల్లోకి చేరవేస్తారు. బ్యాంకు గ్యారెంటీ, బాండు పేపర్లు అంటూ ధాన్యం కేటాయింపుకు ఏవేవో నిబంధనలు పెడుతూ ప్రచార హంగామాచేసి పారదర్శకత ప్రమాణాలు పాటిస్తున్నామనే విన్యాసాలు చేస్తారు. మిల్లర్ల భరతం పడుతున్నారని ఉభయరాష్ట్రాల పాలకులు మభ్యపెడుతారు. మిల్లర్లనుంచి బకాయి ఉన్న ఒక్క గింజా వసూలు చేయకుండానే తోక ముడుస్తారు. కాకినాడ పోర్టులో బియ్యం కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ మంత్రి, ఆయన సతీమణిపై కేసులు నమోదు చేశారు. బియ్యం అక్రమరవాణాపై ఉక్కుపాదం మోపుతారనే సంతోషం ఎక్కువ కాలం నిలువకుండా స్టెల్లా ఎల్-1 పనమానౌకలో గుర్తించిన పిడిఎస్‌బియ్యం అధికారపార్టీ నేతలదే అని తేలడంతో మౌనంగా విశాఖ పోర్టునుంచి వెనక్కి మళ్లారు. ఆంధ్రప్రదేశ్ కాకినాడ పోర్టునుంచి విదేశాలకు అక్రమబియ్యం రవాణా అడ్డుకోవడంలో ప్రభుత్వాలు ఎన్నిమారినా అడ్డుపడటంలేదు. మిల్లర్లను గాడిపెడుదామని భావించిన పాలకులు చివరకు మిల్లర్లదారిలోకి మళ్లుతున్నారు. తెలంగాణలో మిల్లర్ల అక్రమాలను కట్టడి చేయడానికి పదిశాతం బ్యాంకు గ్యారెంటీ బాండుపేపర్లు అంటూ ఏదోఏదో నిబంధనలు పెట్టారు చివరకు రాజకీయాలు ఇతరత్రా కారణాలతో కేవలం బాండు పేపర్‌తీసుకొనిమిల్లులకు ధాన్యం కేటా యించారు. తెలంగాణ వ్యాప్తంగా రైసుమిల్లు యజమానులు ధాన్యంతో నిర్లజ్జగా సర్కారుధాన్యంతో దందా చేస్తున్నారు. తెలంగాణ పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్




కుమార్‌రెడ్డి కస్టమ్‌మిల్లింగ్ అక్రమాలను అరికట్టడానికి ఎన్ని విధాలుగా ప్రయత్నించినా క్షేత్రస్థాయి అధికారులు, రైసుమిల్లర్లు పాల కులను బురిడి కొట్టిస్తున్నారు. నల్లబజారులోకి వచ్చి ప్రభుత్వం మాపై చర్యలుతీసుకొనే దమ్ముఉందా అనే చులకన భావంతో రైసుమిల్లర్లు రెచ్చిపోతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మిరాసిపల్లి గుట్టల్లో ధాన్యం అక్రమంగా నిల్వచేసిన డంపు సంఘటన మరవక ముందే నిజామాబాద్ జిల్లాలో హరిత ఆగ్రోస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం పక్కదారి పట్టించిన వైనం వెలుగులోకి వచ్చింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిజామాబాద్ నగరంలోని నాగారంలోని హరిత ఆగ్రోస్‌మిల్లును తనిఖీ చేసి సిఎంఆర్ నిల్వలు పరిశీలించగా సుమారు ఒకకోటి 85లక్ష విలువగల ధాన్యం గిడ్డంగిలో లేకపోవడంతో డిఎం సివిల్‌సప్లయ్ కార్పొరేషన్‌కు కేసు నమోదు చేయాలని డిఎస్‌వో అర్వింద్‌రెడ్డి సిఫార్సు చేశారు. నిజామాబాద్ జిల్లాలో రేషన్‌బియ్యం రీసైక్లింగ్ చేసివ్యాపారులు అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదుల చేయడంతో నాగారంలోని హరిత అగ్రోస్ మిల్లుపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. 2023-24 యాసంగి వడ్లు ఈ మిల్లుకు కేటాయించినా అక్కడ అవిలేవు. ఈనెల 25తారీఖులోగా సిఎంఆర్ బియ్యం డిఫాల్టు మిల్లులు ఇవ్వాల్సి ఉంది. గత నెల బోధన్‌లో కూడా న్యూభారత్ రైస్‌మిల్లు కూడా దాడులుచేసి ధాన్యంలేకపోవడంతో డిఎస్‌వో అర్వింద్‌రెడ్డి కేసులు పెట్టారు. రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయింపుకు బ్యాంకు గ్యారెంటీలు, మిల్లుసామర్థ్యాలు వంటి ప్రమాణాలు త్రోసిరాజని కాసుల కక్కుర్తితో ధాన్యం మిల్లులకు కేటాయించడంతో దర్జాగా మిల్లర్లు నల్లబజారుకు తరలిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలలో ఒక మిల్లుపేరుపై ధాన్యం తీసుకొని మరో మిల్లుకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వానాకాలం వడ్లు కేటాయించని మిల్లులకు డబుల్‌షిఫ్టింగ్ పేరిటవడ్లు దొడ్డిదారిన కేటాయింపులు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం మిల్లులకు కేటాయిస్తుంది. మిల్లుకు కేటాయించి ధాన్యం మిల్లుల సమీపంలో గోదాముల్లో భద్ర పరుచుకోవాలి. కోట్లరూపాయల విలువ కలిగిన ధాన్యం కేటాయించిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా అధికారులు తనిఖీలు నిర్వహించడంలేదు. మిల్లర్లకు ధాన్యం పక్కదారి పట్టించేందుకు ఈఅవకాశం మిల్లర్లు వినియోగించుకొంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట మండలం మిరాసిపల్లిలో గుట్టమధ్య నిల్వచేసిన సిఎంఆర్ ధాన్యండంపును సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం డిసెంబరు 21న పట్టుకొని నలబజారుకు తరలించే కుట్రను భగ్నంచేశారు. అక్రమంగా దాచిన ధాన్యం డంపు విలువ రూ.20కోట్లపైనే ఉంటుందని అధికారులు అంచనావేశారు. 2022-23 ఖరీఫ్, రబీ సీజన్‌ల ధాన్యం మిరాసిపల్లిలోని ఇషాన్ ట్రేడర్స్ మిల్లుకు పౌరసరఫ రాలశాఖ 4.72లక్షలబస్తాల ధాన్యంకేటాయించింది. మిల్లు యాజమాన్యం కొంతమేరకు ధాన్యం మర ఆడించి పౌరసర ఫరాలశాఖ అప్పగించింది. ఇంకా 2,52,162బస్తాల ధాన్యం మరఆడించి ఇవ్వాల్సి ఉండగా వాటిని గట్టలమధ్య రహస్య ప్రాంతాలకు తరలించి ధాన్యండంపును భద్రపరిచారు. మిల్లుయజమాని మధుసూధన్‌రెడ్డి నల్లబజారుకు ధాన్యం తరలిస్తున్నారనేపక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. మిల్లులో సిఎంఆర్‌కు చెందిన ధాన్యం బస్తాలు 1837 మాత్రమే ఉన్నా యని మహబూబ్‌నగర్ అదనపు రెవెన్యూకలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలనలో వెల్లడైంది. రాష్ట్రంలో మొత్తం 3368 రైసు మిల్లులుండగా అందులో 1177 మిల్లులు ఒకటి నుంచి నాలుగైదు సీజన్ల బియ్యం బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వ ఖజానాకు కన్నంకొట్టాయి. బకాయిలు చెల్లించడానికి జనవరి 20తుదిగడువు పెట్టింది. రాష్ట్ర వాప్తంగా 2018ధాన్యం బకాయిల అత్యంత వివాదాస్పదంగా మారింది. 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి రెండు సీజన్‌లకు చెందిన సిఎంఆర్ కోటా ఇప్పటికీ రైసుమిల్లర్లు చెల్లించలేదు. 2024 ధాన్యం కేటాయింపులో రాష్ట్రప్రభుత్వం మిల్లర్లనుంచి బ్యాంకుగ్యారెంటీ తీసుకొనేందుకు షర్తు విధించింది. ప్రభుత్వ జరిమానా 25శాతంతో పాటు, మిల్లు సామర్థ్యంపై 25శాతం బ్యాంకు పూచీకత్తు ఇవ్వాల్సిన మిల్లులు రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇప్పటికి ఇవ్వలేదు. బ్యాంకులో ప్రాసెస్‌లో ఉందని చెబు తూ ప్రభుత్వంను మభ్యపెడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదలుకొని గద్వాలజిల్లావరకు డబ్బులు ఇస్తేనే మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరుగుతున్నాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కరీంనగర్ జిల్లాలో డిఫాల్టర్ మిల్లర్లకు ప్రయోజనం కలిగించడానికి డబుల్‌షిఫ్టింగ్ ప్రయోగం చేసున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మిల్లుకు లక్షన్నర చొప్పన వసూలు చేసి డబుల్ షిఫ్టింగ్ పేరుతో ధాన్యం కేటాయింపులు చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కరీంనగర్‌లోనే లీజుల పేరుతో మిల్లర్లు టోకరావేసిన సంఘటనలు కూడాఉన్నాయి. ప్రస్తుతం డబుల్‌షిఫ్టింగ్ తెరపైకి తెచ్చారు. డబుల్‌షిఫ్టింగ్‌అంటే ఒక రైస్ మిల్లు నుంచి మరో రైసుమిల్లుకు అదికూడా బకాయిలు ఉండి బ్యాంకు గ్యారెంటీలు తదితర ఫార్మాల్టిలు పాటించని డిఫాల్టర్లకు ధాన్యం బదలాయించడంకు ఈ పేరుతో ధాన్యం ఇస్తున్నారని తెలిసింది. దీనిని అధికారులు ధృవీకరించి కొత్తధాన్యం ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తంచేశారని తెలుస్తోంది. ●

ఢిల్లీ

మరో మహాసమరానికి తలుపులు తెరుచుకున్నాయి. గతవారం ఎన్నికల సంఘం షెడ్యూలును ప్రకటించడంతో ఢిల్లీ గద్దె అధిష్టించడానికి ఎవరి వ్యూహాలు వారు రూపొందించుకొనడంలో పూర్తిగా మునిగిపోయారు. వీరిలో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఒక అడుగు ముందుకు వేస్తుండగా, దానిని ఏవిధంగానైనా దాటడానికి బిజెపి వడివడిగా కదులుతోంది. ఆ రెండింటితోను పోటీపడడానికి కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బిజెపి, ఆప్‌లతో పోల్చితే కాంగ్రెస్‌కు గల విజయావకాశాలు తక్కువే అని చెప్పవచ్చు. గత సంవత్సరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమికి దాదాపు అన్ని పార్టీలు మద్దలు ఇచ్చి పోటీచేయడంతో కూటమి అధికారంలోకి రాలేకపోయినా అందలం సమీపం వరకైనా రాగలిగింది. కానీ తర్వాత జరిగిన పరిణామాలలో కాంగ్రెస్ దాదాపు ఒంటరిగా మారింది. ఆప్ మొదటినుంచి కాంగ్రెస్‌తో అంటీముట్టనట్లుగానే ఉన్నా సమాజ్‌వాది వంటి పార్టీలు గట్టి మద్దతునిస్తూ వచ్చాయి. కాంగ్రెస్‌తో తగినంత ఉపయోగం లేదని తెలిసినా తమిళనాడులో సిఎం స్టాలిన్‌కూడా కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా కొనసాగిస్తూనే వచ్చారు. అయితే ఎన్నికల షెడ్యూలును గత మంగళవారం (7,జనవరి) సిఇసి రాజీవ్ కుమార్ ప్రకటించగానే ఢిల్లీలో కాంగ్రెస్ వ్యతిరేకస్వరాలు మరింత అధికంగా వినిపించాయి. ఇప్పటికే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్న మమతాబెనర్జీ నాయకత్వంలోనిటిఎంసి, అఖిలేష్ నాయకత్వంలోని ఎస్పీ రెండూ కూడా ఆప్‌కే మద్దతునిస్తున్నట్లు ప్రకటించాయి. ఇది ఇండియా కూటమికీ నష్టమే, కాంగ్రెస్‌కునష్టమే. ఒకప్పుడు ఢిల్లీ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. కేంద్రప్రభుత్వంలో ఏ పార్టీఉంటే ఢిల్లీలో కూడా అదేపార్టీ అధికారంలోకి రావడం రివాజుగా ఉండేది. కానీ ఆ ట్రాక్‌ను మార్చుతూ బిజెపి, తర్వాత ఆప్‌ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమిస్తూండడంతో 2013తర్వాత కాంగ్రెస్‌మళ్లీ ఆ ఛాయలకు కూడా వెళ్లలేకపోయింది. గతపదేళ్లలో ఆప్ రెండుసార్లువరుసగా విజయంసాధించగా, అంతకు ముందు బిజెపి ముందువరుసలోకి వచ్చింది. గతంలో షీలాదీక్షిత్ మూడు పర్యాయాలుముఖ్యమంత్రిగా ఢిల్లీలో కాంగ్రెస్‌ప్రతిష్టను ఇనుమడింపచేశారుగానీ తర్వాత వర్గపోరు పెరిగిపోయిచాలా బలహీనపడింది. చివరికి ఒక్కసీటు కూడాసాధించలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా 2015, 20ఎన్నికలలో తిరిగికోలుకో లేని దెబ్బతింది. దేశరాజధాని అయిన న్యూఢిల్లీలో ఒక పార్టీ, రాష్ట్రఅసెంబ్లీగా ఢిల్లీలో మరోపార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి కుంటు పడుతుందనే ప్రచారంతో బిజెపి గతంలో అధికారంలోకి వచ్చినా, ఆప్ దానిని వమ్ముచేస్తూ గత రెండు పర్యాయాలుగా అధికారంలో కొనసాగుతోంది. కానీ కేజ్రీవాల్ లిక్కర్‌స్కామ్‌లో చిక్కుకోవడం, అలాగే ఆయన కేబినెట్‌లోని సిసోడియా, మరికొందరు మంత్రులు కూడాతీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ఆప్‌ప్రతిష్ట చాలావరకు మసక బారింది. కానీ పేదప్రజలలో ఆప్‌కు ఇంకాఆదరణ ఉన్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఢిల్లీ మహానగరంలో పేదలశాతం, అక్షరాస్యత లేనివారిశాతం అతితక్కువ గనుక ఆప్‌కువచ్చిన చెడ్డపేరును అడ్డంపెట్టుకొని తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి చాలాగట్టి ప్రయత్నమే చేస్తోంది. ప్రధాని మోడీస్వయంగా వీధివీధి తిరుగుతూ చేస్తున్న ప్రచారమే అందుకు ఉదాహరణ. దాదాపు 26 సంవత్సరాలుగా ఢిల్లీ అసెంబ్లీని కోల్పోయిన బిజెపి కూడా ఈఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని సర్వశక్తులను కూడగడుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ 53.6శాతం ఓట్లతో 62 సీట్లను సాధించింది. ఆఎన్నికల్లో బిజెపికి 8సీట్లుమాత్రమేలభించాయి. ఓట్లశాతం 38.5వరకుఉంది. అంటే సీట్లలోను, ఓట్లశాతంలో కూడా ఆప్‌అటు బిజెపికి గాని, కాంగ్రెస్‌కుగాని అందనంత దూరంలో ఉన్నదనే చెప్పాలి. అప్పట్లో కాంగ్రెస్‌కు వచ్చినవి4.3శాతం ఓట్లు మాత్రమే. అసెంబ్లీలోకి అడుగుపెట్టే అవకాశం కూడాకోల్పోయింది. దానికి ముందు2015లో జరిగినఎన్నికల్లో 54.6శాతం ఓట్లతో ఆప్ 67 సీట్లు సాధించింది. అంటే బిజెపి మూడు సీట్లను మాత్రమే సాధించగలిగింది. ఆపార్టీకి వచ్చినఓట్లు 32.8శాతం. అదే సమయంలో కాంగ్రెస్‌కు ఒక్క సీటు రాకపోయినా 9.7శాతం ఓట్లు మాత్రం వచ్చాయి. దీనిని బట్టిచూస్తే 20 కంటె 25లో ఆప్ ఓట్లశాతం కొంతకోల్పోగా కాంగ్రెస్‌మరికొంత ఓట్ల శాతాన్ని కోల్పోయింది. ఆ మేరకు బిజెపి ఓట్లశాతాన్ని పెంచుకోగలిగింది. కానీ సీట్ల మెజారిటీ మార్కును దాటకపోవడంతో అధికారానికి దూరంగా ఉండిపోవలసి వచ్చింది. కానీ ఇప్పుడు పరిస్థితిలో చాలామార్పు కనిపిస్తోంది. శాంతిభద్రతలు క్షీణించడం, వాతావరణ కాలుష్యం పెరిగిపోవడం, పౌరసౌకర్యాలు సంతృప్తికరంగా లేకపోవడం, దానికితోడు అవినీతి ఆరోపణలు ఎక్కువ కావడం ఆప్‌కు మైనస్‌గా మారుతున్నాయనీ, వాటిని తనకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి బిజెపి యత్నిస్తున్నదనీ అంటున్నారు. ఈ పోటీలో కాంగ్రెస్ తనకు అనుకూలంగా ఒక్క అంశాన్ని కూడా ప్రస్తావించలేకపోవడంతో ఈ సారి కూడా ఆపార్టీ 'జీరో' స్థాయి దాటబోదనే అభిప్రాయమే వినిపిస్తోంది. కేంద్రం లో బిజెపి రాష్ట్రంలో ఆప్‌అధికారంలో ఉండడంతో 'ఉచిత' హామీలు యధేచ్ఛగా ప్రకటిస్తున్నారు. ప్రచారం విషయంలోకూడా కాంగ్రెస్‌కొంత వెనుకబడినట్లుగానే కనిపిస్తోంది. అన్ని పార్టీలకంటె ముందుగా, షెడ్యూలు రాకముందే ఆప్ తన అభ్యర్థులందరిని మూడు విడతలుగాప్రకటిం చింది. తర్వాత బిజెపి అభ్యర్థుల ప్రకటనదాదాపు పూర్తయింది. కానీ కాంగ్రెస్ ఇంకా మూడు వంతుల మంది అభ్యర్థులను ప్రకటించవలసిఉంది. ఇలా ఏవిధంగా చూసినాపోరు ప్రధానంగా బిజెపి, ఆప్‌మధ్యనే కనిపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ ముగిసిన తర్వాత 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. బిజెపి అధికారంలోకి వస్తే ఆప్ మరిన్ని గడ్డు పరిస్థితులను ఎదుర్కొనే సూచనలున్నాయి. ●

# సమర సన్నాహం!

**ఎ.వి.వి ప్రసాద్**



ఓటింగ్ యంత్రం

వెనిజులా

ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నా అమెరికా, బ్రిటన్, యూరోప్ వంటి దేశాల ఎన్నికలు చెల్లనేరవని, తాము అధ్యక్ష ఎన్నికను గుర్తించడంలేదని ప్రకటించినా దక్షిణ అమెరికా దేశాల్లో కీలక దేశమైన వెనిజులాకు అధ్యక్షుడుగా నికోలస్ మదురో మూడో సారి ప్రమాణం చేసారు. ప్రమాణ స్వీకారానికి నికరాగ్వా అధ్యక్షుడు డేనియల్‌ఓర్టెగా, క్యూబా మిగ్యూఎల్ డియాజ్ కేనెల్‌లతోపాటు చైనా, రష్యాల ప్రతినిధులు ఈ ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. గత ఏడాదిజులైలో జరిగిన ఎన్నికల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ప్రతిపక్ష నేత ఎడ్మండో గోంజాలెజ్ విజయం తనను వరించినా నికోలస్ ఏకపక్షంగా నియంతృత్వంతో తనకుతానుగా గెలిచినట్లు ప్రకటించుకుని ప్రమాణ స్వీకారంచేసారన్న అభియోగాలు వెంటాడుతున్నప్పటికీ మదురో ఈ వారంలో వెనిజులాకు యునైటెడ్ సోషలిస్టుపార్టీ నేతగా, అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసి అగ్రరాజ్యాలకు కంట్లో నలుసుగా మారారు. వెనువెంటనే అమెరికా, యూరోప్ దేశాలు తనపై ఆంక్షలు విధించడాన్ని కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రపంచంలో ఏశక్తికూడా వెనిజులాను లొంగదీసుకోలేదని ప్రకటించి అగ్రరాజ్యాలకు సవాల్ విసిరారు. వాస్తవానికి ప్రతిపక్ష నేత గొంజాలెజ్‌కు ఈ ఎన్నికల్లో 67శాతం ఓట్లు వచ్చినట్లు ఆధారాలు చూపించారు. అలాగే మదురోకు 30శాతం మాత్రమే ఓట్లువచ్చినట్లు కూడా ఆయన తనవద్ద ఉన్న రుజువులు చూపించారు. వీటన్నింటితోనూ ఏకీభవించిన అగ్రరాజ్యాలు మదురో ఎన్నికను తాము గుర్తించడంలేదని ప్రకటించాయి. బైడెన్ సర్కారు అయితే మదురో ఆయన సన్నిహితుడు విధేయుడు కాబెల్లోను అరెస్టు చేసేందుకు అమెరికా సిద్ధం అయింది. ఆధారాలుచూపిస్తే ఏకంగా 10 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 215కోట్లరూపాయలు రివార్డును కూడా ప్రకటించడం విశేషం. అంతేకాకుండా మదురోను వ్యతిరేకించి అమెరికాకు వలసవచ్చిన ఆరులక్షలమంది వెనిజులా వాసులకు తాత్కాలిక రక్షిత హోదా ఇచ్చింది అంటే వారివీసా గడువును పొడిగించింది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అమెరికాలో ఇప్పటికే పలుకేసులు నమోదయ్యాయి. నార్కో ఉగ్రవాదం, అంతర్జాతీయ కొకైన్ అక్రమరవాణా కుట్రలో మదురో నిందితుడు. ప్రమాణ స్వీకారంచేసిన కొద్దినిమిషాలకే అమెరికా ఆర్థికశాఖ ఎనిమిది మంది వెనిజులాఅధికారులపై పలుఆంక్షలు ప్రకటించింది. మదురోతోపాటు ఆయన విధేయులుగా ఉన్నవారందరికీ వీసా ఆంక్షలు కఠినం చేసింది. దీనికంతటికీ కారణం వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో మదురో తీవ్ర అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలే. అమెరికా బాటలోనే బ్రిటన్‌కూడా మదురోతోపాటు ఆయన విధేయులు 15మందిపై ఆంక్షలు ప్రక టించింది. వెనిజులా సాయుధ దళాలఅధికారులు, సుప్రీం జస్టిస్ ట్రిబ్యునల్‌కు చెందిన ఉన్నతస్థాయి వ్యక్తుల పైనా ఈ ఆంక్షలు విధించింది. యూరోపియన్ యూనియన్‌కూడామదురోతోపాటు 15మందిపై ఆంక్షలు ప్రకటించింది. ఎన్నికల్లో అవకతవకలే వీటికి కారణాలుగా ఈ దేశాలు చూపించాయి. వెనిజులాలో మానవ హక్కులు హరించి వేస్తున్నారన్న ఆరోపణలతో ఆంక్షలు విధించిన దేశాల్లో కెనడాకూడా చేరింది. మదురోతోపాటు 14మంది సీనియర్ అధికారులపైనా ఆంక్షలు ప్రకటించింది. జి7దేశాల కూటమి వెనిజులా అధ్యక్షుడుగా మదురో ప్రమాణ స్వీకారాన్ని వ్యతిరేకించింది. ప్రజాస్వామ్య విధానంలోపించిందని మదురోను అధ్యక్షుడుగాతాము గుర్తించడంలేదని ప్రకటించాయి. ప్రతి పక్షాల ఆధ్వర్యంలో భారీఎత్తున ర్యాలీలునడిచినా మదురోవాటన్నింటినీ అణిచివేస్తూ అధ్యక్షుడుగా ప్రమాణం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని చెపుతూ ఆ ఎన్నికలను గుర్తించడంలేదని, అధ్యక్షుడుగా మదురోనుకూడా గుర్తించలేమని ప్రకటించాయి. అయినా కూడా మదురో తనదైనశైలిలో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటూ ప్రమాణం చేసారు. కలిసివచ్చే శక్తులు, ఇరుగుపొరుగు మిత్రదేశాలు సహకరిస్తున్నాయని, తన ప్రజలే తనకు మూలం అంటూ పెద్దపెట్టున నినాదాలుచేస్తూ వెనిజులాను ఏశక్తికూడా లొంగదీసుకోలేదంటూ అగ్రరాజ్యాలకుసవాళ్లువిసిరారు. ఒకవవిధంగా చెప్పాలంటే అంతర్జాతీయంగా కూడా ప్రపంచదేశాలు ఈఎన్నికను అంగీకరించడంలేదు. 2019లో తిరుగుబాటుతో వచ్చిన ఆనాటి నాయకుడు జువాన్ గ్వైయిడో అధ్యక్షుడుగా వచ్చారు. అతడి ఎన్నికను అమెరికాతోపాటు 50దేశాలు గుర్తించాయి. ప్రతిపక్షనేత గోంజాలెజ్‌తోపాటు మరో ప్రతిపక్షనేతమూరియా కోరినా మచాడో కూడా భారీఎత్తున మద్దతుసమీకరించుకున్నా మదురో తనకుతాను అధ్యక్షుడుగా ప్రకటించుకుని ప్రమాణస్వీకారంచేసారు. దక్షిణ అమెరికా దేశాల్లో కేవలం 3.05కోట్ల జనాభా ఉన్న దేశంలో ఈ రాజకీయ అనిశ్చితి ఇప్పుడు ఆర్థికవృద్ధిని క్షీణింపచేస్తుందన్న వాదనలున్నాయి. 92.2 బిలియన్‌డాలర్ల జిడిపి ఉన్న దేశంలో సహజవనరులు కూడా పుష్కలంగానే ఉన్నాయి. కొలంబియా, గయానా, బ్రెజిల్‌దేశాలు సరిహద్దులుగాఉన్న ఈదేశంలో డ్రగ్స్ విచ్చలవిడిగా వ్యాపారం జరుగుతుందని, నార్కొటిక్స్‌కు వెనిజులా మద్దతిస్తోందన్న అగ్రరాజ్యాలు ఇప్పటికే కేసులు నమోదుచేసాయి. ఈపరిస్థితుల్లో వెనిజులా అధ్యక్షుడుగా మూడో సారిపగ్గాలు చేపట్టిన నికొలస్ మదురోఅగ్రరాజ్యాల ఆంక్షలను ఏవిధంగా అధిగమిస్తారన్నది ప్రపంచ దేశాలకు ఉత్కంఠగా మారింది. ప్రతిపక్షాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేసిన మదురో పూర్తికాలం కొనసాగుతారా లేక నిరసనలకు తలొగ్గి విపక్షనేత గొంజాలెజ్‌కుపాలన అప్పగిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. అయితే ఆయన మద్దతుదారుల అంతరంగాన్ని పరికిస్తే ఒకసారి బాధ్యతలంటూ చేపట్టాకా ఎవ్వరు వ్యతిరేకించినా ఈ యుఎస్‌పినేత మదురో తనపదవిని సుతరాము వదులుకోరని బలంగా వినవస్తోంది ఈక్రమంలో అగ్రరాజ్యాలు వెనిజులాపై ఏ విధంగా వ్యవహరిస్తాయన్నదే ప్రపంచదేశాలకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా నలుగుతోంది. ●


# నియంతకే పగ్గాలు

**గన్ని మోహన్**



నికొలస్ మదురో

# భారతజాతి హృదయ సంపద 'యువతరం'



సుంకవల్లి సత్తిరాజు

గాఢాంధకారంలో వెలుతురు కోసం అన్వేషించడం కంటే, చీకట్లు కమ్ముకోకముందే, రాబోయే విపత్కర పరిణామాలను సునిశితంగా పరిశీలించి, అవరోధాలకు అడ్డుకట్టవేయడం శ్రేయస్కరం. సచ్ఛీలత, నిజాయితీ, మానవీయత మనిషి వ్యక్తిత్వాన్ని శిఖర స్థాయిలో నిలబెడుతుంది. బ్రతుకు దెరువు కోసమో, ఇతర స్వార్థ ప్రయోజనాల కోసమో వ్యక్తిత్వాన్ని మసకబార్చు కోవడం దురదృష్టకరం. ఇదొక రకమైన భావదారిద్రం. పరుల అడుగులకు మడుగులొత్తే సంస్కృతిమారాలి. ఆత్మాభిమానం ప్రాణం కంటే విలువైనదనే సత్యాన్ని నేటి యువతరం గ్రహించాలి. వర్షం వెలసిన తర్వాత గొడుగును అవతలికి విసిరికొట్టడం, రుచిని ఆస్వాదించిన తర్వాత కూరలో కరివేపాకును తీసిపారేయడం, అవసరానికో రంగు మార్చడం, అవసరానికి అక్కరకు చేరి, అవసరం తీరిన తర్వాత అధఃపాతాళానికి తొక్కడం విలువల పతనానికి పరాకాష్ఠ. ఇలాంటి భావాలు మారాలి. ముఖ్యంగా యువతను ఇలాంటి పెడధోరణుల నుంచి కాపాడాలి. యువజనం నిస్వార్థంతో, ఆత్మాభిమానంతో విలువల ఆధారంగా శ్రమశక్తిని, నైపుణ్యాన్ని ఆయుధంగా చేసుకుని జీవించాలి. ప్రతిభకు మించిన ఆయుధం, వ్యక్తిత్వానికి మించిన ఆభరణం మరొకటి లేదనే సత్యం గ్రహించాలి. నిజమైన ప్రతిభ మరుగునపడిపోతే, అది సమాజానికి శాపం. దురదృష్టవశాత్తూ వర్తమాన పరిస్థితులు మేథస్సుకు, శ్రమకు గుర్తింపునిచ్చే విధంగా లేవు. అందుకే ప్రతిభకు గుర్తింపును దూరం చేయకూడదు. ప్రతిభ ఏ రూపంలో ఉన్నా గౌరవించే సాంప్రదాయం నెలకొనాలి. ప్రతిభను, గౌరవాన్ని, గుర్తింపును అడ్డదారిలో అణగద్రొక్కితే చరిత్రలో స్థానాన్ని కనుమరుగు చేస్తే భవిష్యత్తరాలు విలువైన సంపద కోల్పోయినట్టే. ఈ నిజాన్ని గ్రహించాలి. పూర్వకాలంలో ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ జనం ఈ పోకడలను ఖండించేవారు. గొప్పవ్యక్తులను ఆరాధించేవారు. అందుకే నాటి మహనీయులు ఈనాటికీ జన హృదయాల్లో సజీవంగా మిగిలే ఉన్నారు. ఈ కోవలోకి చెందిన మహావ్యక్తి 'స్వామి వివేకానంద'. వివేకానందుని మార్గ నిర్దేశనం తరతరాలకు స్ఫూర్తిదాయకం. భారతదేశంలో నిరంతరం స్మరించుకునే మహనీయులెంతోమంది ఉన్నారు. వారిలో స్వామివివేకానందకు అగ్రతాంబూలం ఇవ్వాలి. ఇనుక కండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరమని వివేకానంద ప్రబోధించాడు. ఆత్మసాక్షికి మించిన దైవం గురువు మరొకటి లేదనే ఆ మహనీయుని సందేశం ప్రశంసనీయం. వివేకానందుని ప్రవచనాలు నేటి ప్రపంచానికి ఆదర్శప్రాయం. విద్య ద్వారా యువత చైతన్యమవుతుందని, విద్యద్వారా జాతికి జవసత్వాలు సిద్ధిస్తాయని విద్యప్రాధాన్యత చాటిచెప్పిన మహా యోగి, యువతకు స్ఫూర్తి, ఆధ్యాత్మిక ప్రపంచానికి ఆరాధ్యుడు "స్వామి వివేకానంద". భారతీయ ఔన్నత్యాన్ని శిఖరాగ్ర పథంలో నిలబెట్టిన వివేకానందుని ఖ్యాతి అజరామరం. వివేకానంద జీవితంలో పెనుమలుపు తీసుకువచ్చిన 1893 సెప్టెంబర్ 11, చికాగో సర్వమత సమ్మేళనం చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుంది. "చికాగో" సర్వమత సమ్మేళనంలో మహామహులైన విద్యావంతులు, మత ప్రబోధకులుహాజరైనారు. వయసులోను, విద్యలోను ఉద్దండులైన వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్న నాటి సభలో వివేకానంద పాల్గొనడం భారతదేశానికి అఖండ ఖ్యాతిని తీసుకువచ్చింది. "మైడియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా"అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన వెంటనే చికాగో సమ్మేళనం కరతాళ ధ్వనులతో మార్మోగిపోయింది. అప్పటి వరకు ప్రపంచానికి అంతగా పరిచయంలేని వివేకానందుని కీర్తి ఖండాంతరాలకు వ్యాపించింది. వివేకానందుని చికాగో ప్రసంగం ఆద్యంతం స్ఫూర్తి దాయకంగా, ఉత్కంఠ భరితంగా, ఉత్తేజభరితంగా కొనసాగింది. అలాంటి ప్రసంగం వినడం జన్మజన్మాల పుణ్యఫలంగా సభికులంతా ముక్తకంఠంతో నినదించారు. సామాజిక, తత్వ, సాహిత్యాంశాల్లో వివేకానందుని జ్ఞానాన్ని చూసి అంతా ఆశ్చర్యచకితులై, వివేకానంద ప్రతిభను వేనోళ్ళ కొనియాడారు. అమెరికాలోని పలు విశ్వవిద్యా లయాల ఆచార్యులు వివేకానందుని ప్రసంగానికి ఆక ర్షితులైనారు. పలు దేశాలు వివేకానందునికోసం ఆహ్వానాలు పంపాయి. వివేకానందుని అమెరికా ప్రయాణానికి ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా, ఎంతోమంది దాతలు విరాళాలు ప్రకటించి వివేకానందుని అమెరికా పయనానికి వెన్నుదన్నుగా నిలిచారు. ఎంతోమంది రాజులు వివేకానందుని ఆధ్యాత్మిక ప్రవచనాలకు, దేశభక్తికి ఉత్తేజితులై, అమెరికా ప్రయాణానికి ద్రవ్యాన్ని సమకూర్చి పెట్టారు. అయినా అతను తనప్రయాణానికి అవసరమైనదే తీసుకుని, చికాగో సర్వమత సమ్మేళనానికి అమెరికా బయలుదేరాడు. సభలో ముందుగామాట్లాడకుండా చివర మాట్లాడతానని ప్రకటించి, అనర్గళంగా ప్రసంగించి, తన దివ్యమైన రూపంతో, ప్రసంగపటిమతో, తన హృదయాంతరంగాన్ని అత్యున్నతంగా సభావేదికపై ఆవిష్కరించాడు. తరతరాలకు తరగని ఖ్యాతిని భారతీయులకు వారసత్వ సంపదగా అందించిన కారణజన్ముడువివేకానంద. మహాత్మాగాంధీ, బోస్ లాంటి భిన్న ధృవాలు వివేకానంద బోధనలకు ప్రభావితం కావడం విశేషం. కోల్‌కతాలో జన్మించిన నరేంద్రనాథ్ దత్తా యోగ, తత్త్వశాస్త్రాల్లో ప్రతిభ గడించి, ప్రపంచంలో వీటికి విశేషమైన ప్రాచుర్యాన్ని తీసుకువచ్చాడు. వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వివేకానందుడు విగ్రహారాధ నను ఖండించాడు. తండ్రిని కోల్పోయిన తర్వాత కుటుంబ బాధ్యత మీద నరేంద్రునిపై పడింది. పేదరికం పీడించింది. సాధు సాంగత్యంలో, ఆధ్యాత్మిక చింతనలో పడి సర్వసంగ పరిత్యాగిగా మారిన నరేంద్రనాథ్ దత్తా వివేకానందుడిగా విశ్వవ్యాప్తపై వెలుగొందాడు. కాలినడక పయనం, సత్రాలు, గుడిసెలు విడిది. కటికనేలపై నిద్ర, జ్ఞాన సముపార్జన, జ్ఞాన బోధ ఇవే వివేకానంద నిత్య కృత్యాలు. "మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన వివేకానందుడు" యువతపై తనదైన ముద్ర వేశాడు. రామకృష్ణ పరమహంస శిష్యుడిగా, రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడిగా వివేకానంద సేవలు మరపురానివి. వివేకానంద దేశభక్తి, జాతీయవాదం జాతీయ యోధ్యమానికి ప్రేరణ, వన్నె తెచ్చాయి. రామకృష్ణ పరమహంస మరణం తర్వాత వివేకానంద భారత ఉపఖండంలో పర్యటించాడు. ప్రపంచంలోని పలు దేశాల్లో పర్యటించి, భారతీయఖ్యాతిని ఇనుమడింప చేసాడు. తాను 40 సంవత్సరాలకు మించి తాను జీవించబోనని వివేకానంద ముందుగానే తన శిష్యులకు చెప్పడం జరిగింది. కేవలం 39సంవత్సరాల వయస్సులోనే తనువు చాలించి, భువి నుంచి దివి కేగాడు. ఆరోగ్యం క్షీణించినా తన శిష్యులకు జ్ఞాన ప్రబోధ చేస్తూ, దీర్ఘశ్వాస వదిలాడు. వివేకానందుడు సకల సద్గుణ సంపన్నుడు. మానవతావాది, జాతీయవాది. వివేకం, వినమ్రత కలగలిసిన మహావక్త. గుణాలలోను, ప్రసం గాలలోను, వ్యక్తిత్వంలోను వివేకానందునికి సరిసమానమైన వారు ఈ భూప్రపంచంలో ఎవరూ లేరనేది నిర్వివాదాంశం. మనిషిని మనిషిగా ప్రేమించి, మంచిని పంచి, మానవత్వంతో, సద్గుణాలతో, నిండైన వ్యక్తిత్వంతో జీవిస్తే, అలాంటి మనుషులే దేవుళ్ల వుతారు. ఆచంద్రతారార్కమై ప్రపంచం చేత కీర్తింపబడి, ప్రజల హృదయాల్లో సజీవంగా నిలబడిచరిత్రకు శోభను సమకూర్చగలరు. సద్గుణాలే సకల సంపద. కుబేరుడైనా, కుచేలుడైనా గుణం గడ్డికరిస్తే అధః పాతాళానికే. పుడుతూ తెచ్చే ధనంలేదు. పోతూ పట్టుకుపోయేదేమీలేదు. ఎంత విత్తమార్జించినా బంగారము మ్రింగి బ్రతకలేడన్నది జీవిత సత్యం. దేహమున్నంత వరకు మోహసాగరంలో మునిగి తేలుతూ, శరీరం ముడతలు పడి, జవసత్వాలుడిగి, అస్థిపం జరంలా మారి, జీవశ్ఛవంలా బ్రతుకీడ్చిననాడు జ్ఞానభిక్ష కోసం ప్రాకులాడడం, ముక్తి కోసం ఆరాటపడడంలో స్వార్థమే తప్ప పరమార్థంలేదు. కర్మఫలాన్ని అనుభవించక తప్పదు. ఉన్నాపోయినా మంచితనాన్ని, జ్ఞానాన్ని దొంగలు దొంగిలింపజాలరు. ఈ భువిపై జీవించి ఉన్నప్పుడే సక్రమమైన నడవడికతో, వ్యక్తిత్వ వికాసంతో మెలగాలి. జీవిత చరమాంకంలో పశ్చాత్తాప పడినాఫలం శూన్యంవర్తమానంలో స్వార్థం పరాకాష్ఠకు చేరింది. మానవత్వ విలువలు మంటగలిసాయి. ధనార్జనకే గాని, విలువలకు పనికిరాని వ్యక్తుల వలనజాతికి ఒరిగేది శూన్యం. పరులనుహింసించి, జీవించే నాగరికత ప్రబలింది. యువతరం వెర్రివ్యామోహాల్లో తలమునకలై, సకల వ్యసనాలతో జాతికి పెనుభారంగా మారుతున్న నేపథ్యంలో భారతీయ యువకెరటం, వివేకానికి నిలువెత్తు నిదర్శనమైన స్వామి వివేకానంద చికాగో చారిత్రక ప్రసంగ స్ఫూర్తిని జ్వలింప చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●



నేడు స్వామి వివేకానంద జయంతి

# ఎన్నికల వేళ ఆప్‌కు కాగ్ షాక్




## ఢిల్లీ మద్యం పాలసీవల్ల రూ.2026 కోట్ల నష్టం, తేల్చిచెప్పిన కాగ్

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఢిల్లీ మద్యంపాలసీ వ్యవహారం ఇపుడు ఎన్నికల సమయంలో కాగ్ పుణ్యమా అని మరోసారి తెరపైకి వచ్చింది. పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2026 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ మేరకు కాగ్ దీనిపై రూపొందించిన నివేదిక లీక్ అయినట్లు ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. ఢిల్లీమద్యం పాలసీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో ఆమ్ ఆద్మీపార్టీ విఫలం అయిందని కాగ్ వెల్లడించింది. దీనిపై నిపుణుల కమిటీ సిఫారసులను నాటి డిప్యూటిసిఎం మనీశ్‌సిసోడియా నేతృత్వంలోని మంత్రులబృందం విస్మరించిందని తెలిపింది. అంతేకాకుండా ఈ పాలసీపై కీలక నిర్ణయాలు తీసుకునే క్రమంలోమంత్రిమండలి, లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం కూడా తీసుకోలేదని వెల్లడించింది. లైసెన్సులు జారీ నిబంధనలు ఉల్లంఘనలు జరిగినట్లు పేర్కొంది. ఈ పాలసీ వ్యవహారంలో అనేక ఫిర్యాదులు ఉన్నా అన్ని సంస్థలను వేలం వేసేందుకు అనుమతించారని గుర్తించింది. వేలం వేసిన సంస్థల ఆర్థికస్థితిగతులపై ఎలాంటిపరిశీలనలు జరపలేదని నష్టాల్లో ఉన్న కంపెనీలకూ అవకాశం ఇచ్చినట్లు తెలిపింది. వారికి లైసెన్సులను కూడా పునరుద్ధరించినట్లు నివేదిక తెలిపింది.

కాగా ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబరు 17న మద్యం పాలసీ తెచ్చింది. 2022 సెప్టెంబరు చివరిలో వెనక్కి తీసుకుంది. ఈ మద్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని ఆప్‌నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్‌పాలసీని సవరించేటపుడు సిసోడియా అక్రమాలకు పాల్పడ్డారనేది సిబిఐ ఇడిలు ఆరోపించాయి. లైసెన్స్ దారులకు అవసరమైన సాయంచేసి ప్రతిఫలంగా కొంతమొత్తాన్ని పొందినట్లు దర్యాప్తుసంస్థలు చెప్పాయి.

ఈ కుంభకోణంలో భాగంగా సిసోడియా ఢిల్లీమాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ ఇతర ఆప్ నేతలను అధికారులు అరెస్టుచేసారు. కొంతకాలం క్రితం నేతలు బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదిలా ఉండగా త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి ఐదున పోలింగ్ జరుగుతుండగా 8న ఫలితాలు వెలువడతాయి. ఈక్రమంలోనే కాగ్ నివేదికలోపేర్కొన్న అంశాలు ఇపుడు ఆప్ ప్రభుత్వానికి సంకట స్థితిని తెచ్చిపెట్టాయనడంలోసందేహంలేదు. ఎన్నికల్లో ఇపుడు కాంగ్రెస్, బిజెపిలు మద్యం పాలసీ, కాగ్ అంశాలనే ప్రధాన అస్త్రాలుగా మలుచుకోనున్నాయి.



## ప్రధానిమోడీపై సంస్కృతంలో మహాకావ్యం


**గంజాం(ఒడిశా), జనవరి 11:** రాష్ట్రంలోని గంజాం జిల్లాకు చెందిన సంస్కృత పండితుడు సోమనాథ్ ప్రధాని నరేంద్రమోడీపై మహాకావ్యాన్ని రచించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ తిరుపతిలోని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మోడీ జీవన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, ఆయన రాసిన రచనలను వివరిస్తూ 12 అధ్యాయాలు, 1200 శ్లోకాలతో నరేంద్ర ఆరోహణం పేరిట ఈ మహాకావ్యాన్ని రాసినట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఈగ్రంథ రచనకు ప్రతాప రుద్రీయం, కావ్య ప్రకాశం వంటిప్రాచీన సంస్కృత ఇతిహాసాల శైలిని అనుసరించానన్నారు. దీనిని రాయడానికి నాలుగేళ్లు పట్టిందని వివరించారు. గుజరాత్‌లోని వెరావల్‌లో జరిగిన యువజనోత్సవంలో ఈపుస్తకం ఆవిష్కరించినట్లు సోమనాథ్ అన్నారు. ఈ కావ్యాన్ని హిందీ, ఆంగ్లభాషల్లో అనువదించినట్లు చెప్పారు. సోమనాథ్ ఈ కావ్యంపై మాట్లాడుతూ ప్రధానిమోడీ జీవన విధానం రాజకీయ ప్రయాణం ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు.

# నీలిరంగులో సూర్యుడు!

## 200 యేళ్లక్రిత్రం అలా కనిపించడంపై వీడిన రహస్యం

### భూమిపై భారీ అగ్నిపర్వతం బద్దలవడం వల్లేనని తేల్చిన శాస్త్రజ్ఞులు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రస్తుతం సూర్యుడు ఏ రంగులో వుంటాడంటే అందరు చాలా సులభంగా సమాధానం చెబుతారు. సూర్యోదయం, సూర్యాస్తమయం వేళలో నారింజరంగు మధ్యాహ్నం వేళ తెల్లటి పాలరంగులో వుంటాడనేది అందరికి తెలిసిన విషయమే.



అయితే రెండు వందల సంవత్సరాల క్రితం సూర్యుడు కొంతకాలం పాటు నీలి రంగులో మారడంపై నెలకొన్న రహస్యాన్ని స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు రట్టు చేశారు. సూర్యుడు ఏమిటి నీలం రంగులో మారడం ఏమిటని అందరు ఆశ్చర్యపోవచ్చు. కానీ 1831లో ఇది జరిగిందని స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు ఆధారాలతో సహా రుజువు చేశారు. దీనికి సంబంధించి సూర్యుడు నీలి రంగులో మారితే ఎలా వుంటాడనే దానిపై ఒక ఫోటోను కూడా వారు విడుదల చేశారు. 1831 సంవత్సరంలో భూమిపై సంభవించిన భారీ అగ్ని పర్వత విస్పోటనం వల్ల ఎగసిపడిన సల్ఫర్ డయాక్సైడ్ భూవాతావరణంలోకి ప్రవేశించిందని, దీని కారణంగా గాలిలో ఇది భారీగా విస్తరించి మేటలు వేసిందని, ఈ కారణంగా దాదాపు భూమండలంలో అన్ని ప్రాంతాలలో కొంతకాలం పాటు సూర్య కిరణాలు నీలం రంగులో కనిపించాయని ఆ యూనివర్సిటీ సైంటిస్టులు తేల్చారు. అప్పట్లో అగ్ని పర్వతం బద్దలవడం వల్ల భూవాతావరణం చాలామేరకు చల్లబడిందని, ఇదే సమయంలో కొన్ని విచిత్రమైన మార్పులు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. దీని ప్రభావం వల్ల సూర్యుడి కాంతి భూవాసులకు నీలి రంగులో కొంత కాలం కనిపించిందని ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సెస్ అనేజర్నల్‌లో ఒక అధ్యయనం ప్రచురితమయ్యింది. స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు ఈ విషయాలను తమ పరిశోధనలో తేల్చారు. 1831 నాటి వాతావరణ రికార్డులను వారు విస్తృతంగా విశ్లేషించి ఈవిషయాలను ధృవీకరించారు. అగ్నిపర్వతంనుంచి, మంచు అంతర్భాగంనుంచి సేకరించిన బూడిదలను ల్యాబ్‌లో విశ్లేషించగా అసలువిషయం బయటపడిందని అధ్యయన రచయితలు చెబు తున్నారు.

అప్పట్లో పేలిన అగ్ని పర్వతం రష్యా, జపాన్ మధ్యవున్న వివాదాస్పద భూభాగంలో గల సిముషీర్ ద్వీపంలోని జవారీట్స్కీ పేరిట వుందని కూడా వారు నిర్ధారించారు. దీనికి సంబంధించిన రాతపూర్వక వివరాలను ఇంత వరకు ఏనాడు నమోదు చేదయలేదని వారు తేల్చారు. అప్పట్లో పేలిన అగ్ని పర్వతం జవారీట్స్కీ సిమూర్‌షీర్ ద్వీపంలో జనావాసం లేని ప్రాంతంలో వుండడం, ఆ ప్రాంతానికి చాలా దూరం వరకు జనసంచారం లేకపోవడంతో దీని గురించి అప్పట్లో ఎవరు పట్టించుకోలేదని సైంటిస్టులు తెలిపారు.

# భారత్‌ను దెబ్బతీసేందుకు పాక్ కొత్త వ్యూహం!



## సరిహద్దు వెంబడి యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు

**శ్రీనగర్, జనవరి 11:** యావత్ ప్రపంచం అభివృద్ధివైపు పరుగుతీస్తున్నా.. పాకిస్థాన్ ప్రవర్తనలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. అభివృద్ధిని పక్కనబెట్టి.. భారత్‌ను ఎలా దెబ్బ తీయాలా? అని అవకాశం కోసం ఎదురుచూస్తోంది. సమయం దొరికినప్పుడల్లా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించడమే పనిగా పెట్టుకున్న పాక్.. తాజాగా భారత్, పిఒకె సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) వెంబడి రక్షణ సామర్థ్యాన్ని అనూహ్యంగా పెంచుతోంది. కంచె వెంబడి పెద్దసంఖ్యలో యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు చేయడంతోపాటు స్పెషల్‌సర్వీస్ గ్రూప్ కమాండోలు, మాక్ ఫైరింగ్ యూనిట్లను సిద్ధం చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం.

**యాక్షన్‌లోకి మళ్లీ హిజ్బుల్!**

నియంత్రణ రేఖ వెంబడి ఓ పక్క సైనిక బలగాలను బలోపేతం చేసుకుంటున్న పాకిస్థాన్.. స్థానిక ఉగ్రవాద సంస్థలను కూడా యాక్టివేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో భారత సైనిక వాహనాలే లక్ష్యంగా జరిగిన దాడుల్లో హిజ్బుల్ ఉగ్రవాదుల ప్రమేయం ఉన్నట్లు భారత రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మందుపాతరలు పెట్టి సైనిక వాహనాలను పేల్చేయడం. వారు అప్రమత్తయ్యేలోపే మాటువేసి వారిపై కాల్పులు జరపడం హిజ్బుల్ వ్యూహంలోభాగం. ఈతరహా ఘటనలు జమ్మూకాశ్మీర్‌లో ఇటీవలకాలంలో ఎక్కువవు తున్నాయి. దీన్నిబట్టి కొన్నాళ్లుగా స్తబ్దుగాఉన్న హిజ్బుల్ ముజాహిదీన్ తన కార్యకలాపాలను మళ్లీ ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీని వెనక పాక్‌హస్తం ఉందన్నవిషయం బహిరంగ రహస్యం.

**వ్యూహం మార్చిన పాకిస్థాన్**

సైన్యంతో భారత్‌ను ఎదుర్కొనే సత్తాలేని పాకిస్థాన్.. దొంగదెబ్బ తీయాలని ప్రయత్నిస్తోంది. నేరుగా యుద్ధానికి దిగకుండా ఉగ్రవాదులను పావులుగా వాడుకుంటోంది. వారికి ఆశ్రయం కల్పిస్తూ మారణహోమాలకు పురిగొల్పుతోంది. ఒకవేళ భారత్ ఎదురు తిరిగితే.. పాకిస్థాన్‌పై దాడికి పాల్పడుతోందంటూ అంతర్జాతీయ వేదికలపై భారత్‌నుదోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే.. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్, హిజ్బుల్ తదితర ఉగ్రనాగులకు పాలుపోసి పెంచుతోంది. కశ్మీర్ లోయలోఉండే స్థానిక ఉగ్రవాదులనే తమకు అనుకూలంగా మార్చుకుంటూ భారత్‌పై దాడులకు సిద్ధం చేస్తోంది.



## బిజెపి సిఎం అభ్యర్థి బిదూరీయే!

### - కేజ్రీవాల్ విమర్శ

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న తరుణంలో ఆప్, బిజెపి ఒకదానిపై ఒకటి తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో తనకు ఉన్న సమాచారంన రపకారం బిజెపి సిఎం అభ్యర్థి రమేశ్‌బిదూరి అని ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. అంతకుముందు ఢిల్లీ సిఎం అతిశికూడా ఇవే వ్యాఖ్యలుచేయడం గమనార్హం. మాకున్న సమాచారం మేరకు రమేష్ బిదూరీయే బిజెపి తన సిఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో ప్రకటన వస్తుందని, సిఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు.

దేశరాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. బిజెపి తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత ఢిల్లీ అభివృద్ధి ఇతర అంశాలపై సిఎం అభ్యర్థులు చర్చల్లో పాల్గొనాలని కేజ్రీవాల్‌సవాల్ విసిరారు. ఢిల్లీ సిఎం అతిశి లక్ష్యంగా బిదూరి ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. సిఎం అతిశి ఆమె తండ్రినే మార్చేసారని, గతంలో ఆమెకు ఒక ఇంటిపేరు ఉండగా ప్రస్తుతం మరోపేరు వినియోగిస్తున్నారని ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన అఫ్జల్‌గురుకు క్షమాబిక్ష ప్రసాదించాలని ఆమె తల్లితండ్రులు పిటిషన్‌కూడా దాఖలుచేసారంటూ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక వాద్రాపైనా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తన నియోజకవర్గంలోని రోడ్లన్నీ ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతామని అన్నారు. దీనితో కాంగ్రెస్ నాయకులు మొత్తం ఆయనపై మండిపడ్డారు. తనపై చేసిన వ్యాఖ్యలకు ఢిల్లీ సీఎం అతిశి నిప్పులు చెరిగారు. ఓట్లకోసం ఎంతకైనా దిగజారుతారని ఆమె రమేష్‌ను విమర్శలతో చీల్చిచెండాడారు.

# ఇది డెమోక్రాట్ల 'నీచమైన ఆట'

## హష్‌మనీ కేసులో బేషరతు విడుదల అమలుపై ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 11:** హష్‌మనీ వ్యవహారంలో అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యూయార్క్ జడ్జి బేషరతు విడుదలను అమలు చేస్తూ తీర్పు ఇచ్చిన విషయం విదితమే. తాజాగా ఈ తీర్పుపై ట్రంప్ స్పందించారు. ఇది డెమోక్రాట్ల 'నీచమైన ఆట' అని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్టు చేశారు. 'నాకు బేషరతు విడుదలను ఇచ్చారు. ఇలాంటి కేసు ముందెన్నడూ లేదని లీగల్ స్కాలర్లు, నిపుణులు చెబుతున్నారు. ఈ స్కామ్ మొత్తం కొట్టివేయడానికి అర్హమైనది. ఈ బూకటపు కేసుపై మేము అప్పీల్ చేస్తాం.

అంతేకాక, ఒకప్పటి మన గొప్ప న్యాయవ్యవస్థపై అమెరికన్లు పెట్టుకున్న నమ్మకాన్ని పునరుద్ధరిస్తాం' అని ట్రంప్ రాసుకొచ్చారు.

హష్‌మనీ కేసులో ట్రంప్ ఇప్పటికే దోషిగా తేలారు. అయితే.. గత నవంబరులోనే న్యూయార్క్ కోర్టు ఆయనకు శిక్ష ఖరారు చేయాల్సి ఉంది.

అదే సమయంలో అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. దాంతో తాను క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు తొలుత శిక్షను నిరవధికంగా వాయిదా వేయగా.. అనంతరం రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చింది.

ఈ క్రమంలోనే శుక్రవారం న్యూయార్క్ జడ్జి తీర్పు వెలువరించారు. దోషిగానే నిర్ధారిస్తూ ఎలాంటి శిక్ష, జరిమానా లేకుండా బేషరతు విడుదలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో దోషిగా నిర్ధారణ అయిన తొలి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ నిలవనున్నారు. జనవరి 20న ఆయన నూతన అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించనున్న విషయం తెలిసిందే.

**ఏమిటీ హష్‌మనీ కేసు..?**

శృంగార తార స్టార్మీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ తన న్యాయవాది ద్వారా 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇప్పించారన్నది ఆరోపణ. ప్రచార కార్యక్రమాల కోసం అందిన విరాళాల నుంచే ఆ మొత్తాన్ని ఖర్చు చేశారని, అందుకోసం రికార్డులన్నింటినీ తారుమారు చేశారన్నది ప్రధాన అభియోగం.

ఇలా మొత్తం 34 అంశాల్లో ఆయనపై నేరారోపణలు నమోదయ్యాయి. ఆరు వారాల విచారణ తర్వాత ట్రంప్‌పై మోపిన అభియోగాలన్నీ నిజమేనని 12 మంది జడ్జిలతో కూడా ధర్మాసనం ఏకాభిప్రాయంతో ఆ మధ్య తీర్పు వెలువరించింది.

ట్రంప్‌తో ఏకాంతంగా గడిపిన మాట వాస్తవమేనని స్టార్మీ డానియల్స్ స్వయంగా కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెతో సహా మొత్తం 22 మంది సాక్షులను విచారించిన న్యాయస్థానం.. శిక్షను వెలువరించింది.




## కార్చిచ్చులో బుగ్గిపాలయిన

# వెయ్యికోట్ల భవనం!

**లాస్ ఏంజెల్స్, జనవరి 11:** అమెరికాలోని లాస్‌ఏంజెల్స్ ప్రాంతంలో కార్చిచ్చు ఎన్నో ఇళ్లను బూడిదగా మార్చేసింది. ఈ విలయం పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంతంలో అత్యంత ఖరీదైన భవనాన్ని శిథిలంగా మార్చింది. ఆ మాన్షన్ విలువ సుమారు 125 మిలియన్ డాలర్లు ఉంటుంది. అంటే భారత కరెన్సీలో సుమారు 1077 కోట్లకుపైనే అని అంచనా. 18 పడకగదుల ఈ విలాస భవనం లుమినార్ టెక్నాలజీస్ సిఇఒ ఆస్టిన్‌రస్సెల్‌కు చెందినది. దీనిని అద్దెకు ఇస్తే రూ.3 కోట్లకుపైగానే వస్తోంది. సక్సెషన్ అనే టివి సిరీస్‌లో ఈ ఇల్లు కనిపిస్తుంది. దాంతోనే ఈ ఇల్లు అందరి దృష్టిని ఆకర్షించింది. కానీ ఇపుడు అబ్బురపరిచే ఫర్నిటచర్, సుందరమైన గార్డెన్స్ అన్నీ బూడిదగా మారిపోయాయి. అయితే ఈ ఇంటిగురించిన కథనాల్లో పూర్తిస్థాయి ధృవీకరణ లేదు. సిరిసంపదలతో తులతూగిన లాస్ ఏంజెల్స్ నగరం నేడు మరుభూమిని మరిపిస్తోంది. ఎగిసిపడుతున్న పొగ, మంటలు అంతరిక్షంలోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎటుచూసినా పూర్తిగా కాలిపోయి బూడిదగా మారిన గృహాలు దర్శనమిస్తున్నాయి. మరోవైపు ధనవంతులు, హాలివుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. ఆస్తినష్టం సుమారు 150 బిలియన్ డాలర్లకు పెరగవచ్చని అక్యూవెదర్ అంచనావేసింది. అమెరికా బీమారంగంకూడా ఈకార్చిచ్చుకు కుదలయ్యే భయాలున్నాయి. జెపిమోర్గాన్, మార్నింగ్‌స్టార్ అంచనాలప్రకారం 20 బిలియన్ డాలర్లవరకూ బీమా సంస్థలకు నష్టం ఎదురవుతుందని వెల్లడించాయి. కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమాసంస్థ స్టేట్‌ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది.

## నేను పోటీలో ఉంటే...

# ట్రంప్‌ను ఓడించేవాడినే!



### మీడియాతో బైడెన్ చిట్‌చాట్

**వాషింగ్టన్, జనవరి 11:** నేనుకానీ ఎన్నికల్లో పోటీచేసి ఉంటే ట్రంప్‌ను సులువుగా ఓడించేవాడినని ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తిరిగి పోటీచేయకూడదనే నిర్ణయంపై విచారిస్తున్నారా ఆ చర్య ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కావడానికి సహాయపడిందని అనుకుంటున్నారా అని మీడియా ప్రశ్నలకు బైడెన్ స్పందిస్తూ తాను అలా అనుకోవడం లేదన్నారు. తాను ఎన్నికల బరిలోఉంటే ట్రంప్‌ను కచ్చితంగా ఓడించేవాడినని విశ్వాసం వ్యక్తంచేసారు. కమలా హ్యారిస్ ఎన్నికల్లో ట్రంప్‌ను ఓడించగలదని తాను భావించానని అందుకనే ఆమెకు మద్దతిచ్చానని అన్నారు. అందుకు అనుగుణంగానే కమల కూడా తీవ్రస్థాయిలో కృషిచేసారన్నారు. ఆమె ట్రంప్‌ను ఓడిస్తుందన్న నమ్మకంతోనే తాను పోటీనుంచి వైదొలిగినట్లు చెప్పారు. తొలుత అధ్యక్ష ఎన్నికల రేసులో నిలబడిన జోబైడెన్‌కు సొంతపార్టీనేతలనుంచే వ్యతిరేకత వచ్చింది. ఆరోగ్యసమస్యలతో అధ్యక్ష ఎన్నికల రేసునుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. డెమొక్రటిక్‌పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్‌కు తన మద్దతును ప్రకటించారు. పదవులకంటే ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే కీలకమని అందుకే పదవినుంచి దిగిపోవాలన్న తన నిర్ణయాన్ని అప్పట్లో బైడెన్ సమర్థించుకున్నారు. అమెరికా రాజకీయాల్లో స్పష్టమైన విభజన ఉందని దానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

నియంత నిరంకుశులకంటే కూడా దేశం గొప్పదన్నారు. అమెరికాలో మెటా థర్డ్‌పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్ కార్యక్రమాన్ని ఉపసంహరించుకోడాన్ని జోబైడెన్ తీవ్రంగా విమర్శించారు. ఈ చర్య సిగ్గుచేటని అన్నారు. లాస్‌ఏంజెల్స్ ప్రస్తుతపరిస్థితి యుద్ధభూమిలా మారిందని బైడెన్ అన్నారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సమర్థురాలంటూ ప్రశంసించారు. నవంబరు 5న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌చేతిలో కమాలా ఓడిన సంగతి తెలిసిందే.

## ఎమ్మెల్యే అనుమానాస్పద మృతి



**లూధియానా,జనవరి 11:** పంజాబ్‌లోని లూదియానా వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే గురుప్రీత గోగీ(58) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాలప్రకారం ఎమ్మెల్యే గోగీకి శుక్రవారం అర్ధరాత్రి బుల్లెట్ గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన తలలో రెండు బుల్లెట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదవశాత్తూ తుపాకీ పేలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు డిసిపి కుల్దీప్‌సింగ్‌చాహల్‌పేర్కొన్నారు. 2022లో ఆప్ పార్టీలోచేరిన గోగీ లూథియానా నియోకవర్గం నుంచి రెండుసార్లు గెలిచారు. గోగీ మృతిపై కుటుంబసభ్యుల వివరాలు భిన్నంగా ఉన్నాయి. ఆయన కుటుంబసభ్యులు మాత్రం ఎవ్వరూ కాల్చలేదని, ఆటైమ్‌లో ఆయన గదిలో ఒంటరిగానే ఉన్నారని, అదిప్రనమాదవశాత్తూ జరిగిన సంఘటన కావచ్చని చెపుతున్నారు. తుపాకీని గురుప్రీత్ శుభ్రంచేస్తుండగా ప్రమాదవశాత్తూ పేలి బుల్లెట్ గాయం అయిందని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. శవపరీక్ష నివేదిక వచ్చాక ఘటనపై మరింత స్పష్టత రావొచ్చని అధికారులు చెపుతున్నారు. కాగా ఎన్నికల్లో లూదియానా వెస్ట్‌లో ఆయన మాజీ మంత్రి భరత్ భూషణ్ ఆషూని ఓడించారు.

## తమిళనాడు అభివృద్ధిపై ఓర్వలేని గవర్నర్



### సిఎం స్టాలిన్ రుసరుసలు

**చెన్నై, జనవరి 11:** డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్‌ఎన్ రవికి మధ్య దూరం పెరుగుతోంది. మరోసారి గవర్నర్‌పై ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధినిచూసి ఆయన జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. గవర్నర్ అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండానే మధ్యలో వెళ్లిపోయారు. ఆయన తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరిగా ఉందని రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతలు నిర్వర్తించలేకపోయారని తమిళనాడు అభివృద్ధిని చూసి ఆయన జీర్ణించుకోలేక పోతున్నారని సిఎం తీవ్ర విమర్శలుచేసారు. ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని ఆరోపిస్తూ గవర్నర్ ఆర్‌ఎన్‌రవి ప్రసంగం చేయకుండానే వెళ్లిపోయారు. రాజ్యాంగం జాతీయ గీతానికి మరోసారి అవమానం జరిగిందని, జాతీయ గీతాన్ని గౌరవించడం రాజ్యాంగం ప్రకారం మన ప్రాథమిక విధి అని అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నాయంటూ ఇటీవలే ఎక్స్‌లో పోస్టుకూడాచేసారు. ఈ పరిణామాలతో అధికార డిఎంకె ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య మరోసారి విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రప్రజలను ప్రభుత్వాన్ని ఆయన ఎప్పుడూ అవమానిస్తు న్నారని ఆరోపించిన సిఎం స్టాలిన్ గవర్నర్ చర్యపై మరోసారి విమర్శలుచేసారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కి ఘన స్వాగతం



**ఏలూరు/పోలవరం, ప్రభాతవార్త :**
పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు శనివారం చైర్‌పర్సన్ రాజీవ్ ప్రతాప్ రూడీ నేతృత్వంలో ప్రాజెక్ట్ సైట్ కి చేరుకున్న కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2024-25) చైర్మన్, సభ్యులకు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ వెంకట ప్రతాప్ శివకిశోర్, జె. పి. ధాత్రిరెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ రాజీవ్ ప్రతాప్ రూడీ తో పాటు కమిటీ సభ్యులు రాజ్యసభ సభ్యులుహౌ ఖిరు మహెస్తా,హౌ శ్రీమతి ధర్మశీల గుప్తా,హౌ లోక్ సభ సభ్యులు రీ షేర్ సింగ్ ఘుబాయా, రోడ్మల్ నగర్, జోయంత బసుమతరీ, నారాయణ్ దాస్ అహిర్వార్, శ్రీమతి సంజ్ఞ జాతవ్,హౌ సాగర్ ఈశ్వర్ ఖండ్రే,హౌ విశాల్ (దాదా) ప్రకాష్బాపు పాటిల్,హౌ మోహితే-పాటిల్ ధైర్యశీల్ రాజ్‌సిన్హ లను రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కు జీవనదిగా ఉందని, గతంలో తమ ప్రభుత్వ హయాంలో 72 శాతం పనులు పూర్తి అయ్యాయని మంత్రి రామానాయుడు కమిటీ కి వివరించారు. భారత ప్రధాని నరేంద్రమోది , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం నదుల అనుసంధానమని కమిటీ మంత్రి వివరించారు. ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు నరసింహా మూర్తి, బి. రాంబాబు లు , పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మెంబెర్ సెక్రటరీ ఎం. రఘురాం, ఏ పి జెన్కో ఎండి కె.వి. ఎన్ . చంద్రశేఖర్, కేంద్ర జలసంఘం మెంబెర్ గోపాల్ సింగ్, మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఎండి సిహెచ్.వి. సుబ్బయ్య, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వర రావు, ఆర్డీఓ ఎం.వి. రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.





# కోడిపందాలు నేరం :ఎస్పీ



భీమవరం **జనవరి 11 ప్రభాతవార్త** : సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి హెచ్చరించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని, జిల్లా పోలీసు వారి నిషేధాజ్ఞలను దిక్కరించి ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరగుతుందని ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి నిర్వాహకులను ఉద్దేసించి అన్నరు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల దృష్ట్యా దొంగతనాలు, కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలు ఇతర అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసినారు. జిల్లా పోలీసు వారి సూచనలు పాటిస్తూ... ఈ సంక్రాంతి పండుగను మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా మరియు ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసు వారి మనవి.

# రానున్న ఐదు సంవత్సరాలలో వైద్య రంగంలో సమూలన మార్పులు

- సరైన వైద్యం అందక ఏ ఒక్కరు మరణించకూడదనేదే లక్ష్యంగా సేవలు ఉంటాయి .
- భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రూ.24 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం...
- హార్ట్ ఎటాక్ ను నివారించేందుకు పీహెచ్సీలలో అందుబాటులో ఉంచిన ఇంజక్షన్ కారణంగా గత ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 965 మందిని కాపాడుగలిగాం..
- రాష్ట్రవ్యాప్తంగా దయాలసిస్ కేంద్రాల్లో పనిచేయుటకు నెఫ్రాలజిస్టులు చొరవ చూపాలి..





**ప్రభాతవార్త**
**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు :**
ప్రభుత్వ వైద్యులు బాధ్యతగా వైద్య సేవలు అందించాలి, నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 1.99 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఓపి విభాగాన్ని, రూ. 65 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన నాలుగు పడకల దయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా శనివారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి నందు అన్ని విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సహాయాలపై వైద్యులను ఆరా తీశారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్తి కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు ఆకివీడు రావడం, నూతన ఆసుపత్రి విభాగాన్ని, దయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి చేస్తున్న పనులు రాష్ట్రవ్యాప్తంగా అనుసరణీయం అన్నారు. నేడు మీ ఆసుపత్రిని చూస్తుంటే ఆశ్రమంగా మార్చిన అద్భుత కార్యక్రమంగా ఉందని, ఈ గొప్పతనం మీ శాసనసభ్యులదే నన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా రానున్న ఐదు సంవత్సరాలలో వైద్య రంగంలో అనేక వినూత్న మార్పులను తీసుకువచ్చే దిశగా కార్యాచరణను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే క్యాన్సర్, కిడ్నీ, దయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర సర్వేలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నేడు ఏర్పాటు చేసిన దయాలసిస్ కేంద్రం నందు ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అశోక్ వర్మ భీమవరం నుండి ఆకివీడు వారానికి రెండుసార్లు వచ్చి వైద్యం చేస్తాననడం ఎంతో గొప్ప విషయం అని, వీరిని ప్రభుత్వ వైద్యులు స్ఫూర్తిగా తీసుకుని పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం కాకుండా నిరంతరాయంగా పనిచేయడానికి అవసరమైన వైద్య, టెక్నికల్, తదితర సిబ్బంది టీంను కూడా ఏర్పాటుచేసిన దాత దాట్ల సత్యనారాయణ రాజు అభినందనీయులన్నారు. ఉ



ద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, నెఫ్రాజిస్టులు కొరత కారణంగా ఉద్దానంకు ఎవరినైనా వైద్యులను విధులకు కేటాయిస్తే, సేవా భావంతో వైద్యం అందించకుండా పలు సిఫారసులతో రావడం ఎంతో ఆవేదన కలిగిస్తుందని అన్నారు. ఈ విధమైన విధానం సరైనది కాదని ప్రభుత్వ వైద్యులుగా ప్రజలకు సేవ చేయవలసిన సామాజిక బాధ్యత మీపై ఉందని గుర్తుతెరగాలన్నారు. ఉద్దానంలోనే సుమారు 34 వేల కిడ్నీ కేసులు ఉన్నాయని, సికెడిగా మారకుండా నిరంతర సేవలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వం నాణ్యతలేని మద్యం సరఫరా కారణంగా 1300 శాతం కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరిగారని, ఎన్నో కుటుంబాలు ఛిద్రం అయ్యాయని ఈ సందర్భంగా తెలిపారు. మన రాష్ట్రంలో సుమారు లక్ష మంది పైగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, దేశంలో సికెడి 17.2 శాపం ఉంటే, అది రాష్ట్రంలో 40 శాతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో 55 దయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసే 650 మిషన్లను అమర్చడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకో 8 దయాలసిస్ సెంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మూత్రపిండాల వ్యాధి నుండి ప్రజలను రక్షించేందుకు దయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వేలను చేస్తున్నామని, ముందే గుర్తించడం ద్వారా ముందస్తు వైద్యం అందించేందుకు వీలవుతుందన్నారు. హార్ట్ ఎటాక్లను నివారించేందుకు కూడా ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటున్నామన్నారు. ఒక శాతం ప్రాణాలను కాపాడడం ద్వారా ఆరు శాతం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రజల సహకారంతో ఆకువీడును స్మాల్ మున్సిపాలిటీలో బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాతానని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, దయాలసిస్ కేంద్రం దాత దాట్ల సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఏ అవసరం కావాలన్నా ముందు ఉంటామని, ప్రస్తుతం ఏర్పాటు చేసుకున్న దయాలసిస్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గతంలో దయాలసిస్ వైద్యానికి తణుకు, ఏలూరు హాస్పిటల్స్ కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం మన ముందటకే సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ టిటిడి బోర్డు చైర్మన్ కనుమూరి బాపిరాజు, దయాలసిస్ సెంటర్ దాత దాట్ల సత్యనారాయణ రాజు, పీహెచ్సీ సూపరింటెండెంట్ ఏ వి ఎల్ గణేశ్వరరావు, డిసిహెచ్ఎస్ సూర్యనారాయణ, డిఎం అండ్ హెచ్ ఓ భాను నాయక్, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జామి హైమావతి, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్, తాహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఒకటో వార్డు కౌన్సిలర్ పుప్పాల సత్యనారాయణ, స్థానిక నాయకులు మోటుపల్లి సత్యప్రసాద్, బిజెపి నాయకులు నార్నే తాతాజీ, సుభాష్, కే రామ్మూర్తి, JSP నాయకులు జుత్తిగ నాగరాజు, ఐఎంఏ వ్యవస్థాపకులు డాక్టర్ సూర్యనారాయణ రాజు, అధ్యక్షులు డాక్టర్ బిలాల్, వైద్యులు డాక్టర్ మాధవి, రామకృష్ణంరాజు, ప్రతాప్ కుమార్, ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ పి దంత వైద్యశాల సహకారంతో..,
## ట్రాఫిక్ బార్ కేడ్స్ పంపిణి

**పెనుమంట్ర, జనవరి-11, ప్రభాతవార్త:**
పెనుమంట్ర మండలం మారుటేరు గ్రామం లో ఎల్ పి దంత వైద్యశాల నిపుణులు డా. నూలి సందీప్ పోలీస్ శాఖకు ట్రాఫిక్ బార్ కేడ్స్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్ విచ్చేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ భారీ కేడ్ లను అందించిన డాక్టర్ నూలి సందీప్ ని సి ఐ అభినందించారు. పెనుమంట్ర మండలం ఎస్సై స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి సహాయ సహకారాలలో ముందుండాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ భారీ కేడ్స్ లను పోలీసువారికి సహాయ సహకారాలు అందించిన సందీప్ నీ




అభినందించారు. పోలీస్ ట్రాఫిక్ భారీ కేడ్ ల కు స్టిక్కరింగ్ డిజైన్ వర్క్ చేసిన బయ్యే బాలాజీకి పెనుగొండ సిఐ, ఎస్ఐ పెనుమంట్ర మండల జనసేన అధ్యక్షులు కోయ వెంకట్ కార్తీక్, దీపక్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ మిల్లి దీపక్ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో సంక్రాంతి సంబరాలు

**పెనుమంట్ర, జనవరి-11, ప్రభాతవార్త:**
మండలంలోని మార్టేరు అంగన్వాడి 5,6 సెంటర్స్ లో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మార్టేరు సెక్టార్ సూపర్వైజర్ టి పోచమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ సందర్భంగా తమ చిన్నారులంతా విభిన్న వేషధారణలతో ముద్దులొలుకుతూ సందడి చేశారని అన్నారు. మనది వ్యవసాయ ఆధారిత దేశం అని, పంటలు చేతికందే సమయానికి వచ్చే పండుగ సంక్రాంతి అని అన్నారు. అప్పుడు రైతులు పంట అమ్ముకునే సంతోషంగా ఉంటారు అందుకే ఈ పండుగను ఘనంగా చేసుకుంటారని అన్నారు. రైతులకు అండగా చేదోడు వాదోడుగా ఉండే అన్ని వృత్తి పనుల వారు ఆదరణ పొందే విధంగా ఐకమత్యాన్ని చాటే పండుగ సంక్రాంతి అని అన్నారు. ఇది మన సంస్కృతి సంప్రదాయాలు ఆలవాలమని పండుగ గొప్పతనాన్ని విశిష్టతను చిన్నారులకు తెలియజేశారు. చిన్నారులతో బోగి మంట వేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రామలక్ష్మి, సుధారాణి, ఆయాలు దుర్గ, దేవి, విజయ, పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు.




# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పల్లెల్లో ముందే వచ్చిన సంక్రాంతి
## - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**ఏలూరు టౌన్,జనవరి 11, ప్రభాత వార్త :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పల్లెల్లో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భీమడోలు మండలం గుండుగొలనులో రూ. 25 లక్షలు, భీమడోలులో రూ. 90 లక్షలు నరేగా నిధులతో చేపట్టిన సిమెంటు రహదారులు, వడ్డిగూడెంలో రూ. 2. 30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాల వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తరువాత మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సౌజన్యంతో ఆంధ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ఎమ్మెల్యే ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధే ధ్యేయంగా పెద్ద ఎత్తున పథకాల అమలు చేస్తుందని, దీనిలో భాగంగా గోకులం పథకంలో భాగంగా పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించారని ఎంపీ పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని రహదారులు సిమెంట్ రోడ్లుగా నూతన శోభను సంతరించుకుంటూ ఉన్నాయని ఎంపీ తెలిపారు. అలాగే గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధికినోచని ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధి కూడా రూ. 97 కోట్లతో వేగవంతంగా జరుగుతుందని అన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రసంగించారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# కోడిపందాల బరులను ధ్వంసం
## - బంధువులతో పండగ జరుపుకోండి -చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ

**చాట్రాయి, జనవరి 11, ప్రభాతవార్త :**
సంక్రాంతి పండగను పురస్కరించుకుని చనుబండ గ్రామంలో కోడిపందాల నిర్వహణ కొరకు ఏర్పాటు చేయబడిన బరులను గుర్తించిన చాట్రాయి ఎస్.ఐ రామకృష్ణ మరియు సిబ్బందితో బరులను ట్రాక్టర్ ద్వారా ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రానున్న పండగ రోజులలో ప్రజలు కుటుంబ సభ్యులతో ఆహ్లాదముగా సంతోషంగా పండగలు జరుపుకోవాలని జూదాలకు వెళ్ల వద్దని అయన చెప్పారు.పండగ నాలుగు రోజుల్లో కూడా యువతకు ప్రేరణ కలిగించే సాంప్రదాయ క్రీడలైనటువంటి కబడ్డీ,కోకో,వాలీబాల్ క్రికెట్, బాల్ బ్యాట్మెంటన్ క్రీడలను ప్రోత్సహించి భవిష్యత్ తరాలకు మన సాంప్రదాయాల పట్ల మక్కువ కలగజేయాలని ఆయన విజ్ఞప్తి చేసినారు.



# పాఠశాల శానిటరీ వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలి

**పోడూరు(పెనుగొండ ), జనవరి-11, ప్రభాతవార్త:**
గత 5 సంవత్సరాలుగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో ఆయాలుగా పనిచేస్తున్న శానిటరీ వర్కర్స్ కు కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, నెల నెలా వేతనాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. శనివారం పెనుగొండ గ్రామపంచాయతీ పార్కు వద్ద జరిగిన శానిటరీ వర్కర్స్ సమావేశంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని, రోజుకు నాలుగు సార్లు టాయిలెట్స్ శుభ్రం చేస్తున్నారు. కానీ ప్రభుత్వ విధానాల కారణంగా ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఉన్నత పాఠశాలలో 300 విద్యార్థులకు ఇద్దరు ఆయాలు పనిచేస్తున్నారని, 300 మంది విద్యార్థులో ఒక విద్యార్థి తక్కువై 299 ఉంటే రెండవ ఆయాను దేవ, వడలి పాఠశాలల్లో తొలగించారని విమర్శించారు. ఉన్నత పాఠశాలలో 20 నుంచి 30 వరకు టాయిలెట్స్ ఉంటాయని ఒక ఆయా వాటిని శుభ్రం చేయడం సాధ్యం కానిది, కనుక 50 నుండి 200 వరకు విద్యార్థులు ఉంటే ముగ్గురిని పనిలో ఉంచాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని, కోరారు. స్కూళ్లలో ఆయాలచే పారిశుద్ధ్య పనులే కాక ఇతర పనులు కూడా చేయిస్తున్నందున వారికి పని భారం పెరుగుతున్నదని, ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూలులోనే ఉండాలని టీచర్లు ఆయాలపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటరీ వర్కర్స్ పనిని సమీక్షించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ పాదుషా, సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు ఉటాల కుమారి, వెన్నపు సుధారాణి, వమ్ము అరుణ, టి దుర్గ, బి .ఎంరూ.తాయారు తదితరులు పాల్గొన్నారు.




# రూ.85 లక్షలతో రహదారి పనులు ప్రారంభం...



**పాలకొల్లు ప్రభాతవార్త:**
పాలకొల్లు మండలం శివ దేవుని చిక్కాల గ్రామం నుంచి తిల్లపూడి పాలెం వరకు 6 కిలోమీటర్లు పొడవునా ఆర్ అండ్ బి రహదారి పనులను రూ .85 లక్షలతో కూటమి నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కామిశెట్టి అయ్యప్ప నాయుడు, నడపన జగపతిరావు, నీలం తాతాజీ, ఇంటి శ్రీరాముడు, బోడపాటి కాశీ విశ్వనాథం, దిడ్ల రామాంజనేయులు, ఎంపీటీసీ నడపన నరసింహారావు స్వామి, నడపన బాబ్జి, పాముల రజిని కుమార్, రాయి ప్రసాద్, అంగర వీరభద్ర కుమార్, అంద కోటి వీరభద్రం, పెనుమత్స శ్రీనివాసరాజు, వద్దేగని, బొప్పనపల్లి రంగారావు. బల్ల వాసు, ఈవన సతీష్ నడపన మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు

# నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం: జనవరి 11,2025:**
నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు శనివారం సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని నరసాపురం పట్టణం వలందరరేవు లో నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సతీమణి సునీత నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఈ సందర్భంగా అన్నారు. ముందుగా నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సతీమణి సునీత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి పూల బొకే అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆర్డిఓ దాసిరాజు, డీఎస్పీ పి .శ్రీ వేద, పట్టణ ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# చింతలపూడిలో సంక్రాంతి సంబరాలు - ట్రాక్టర్లతో భారీ ప్రదర్శన

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :**
సంక్రాంతి శోభ, సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం చింతలపూడి నియోజకవర్గ స్థాయిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్. చింతలపూడి సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన ట్రాక్టర్ల భారీ ర్యాలీలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్, విజయ దంపతులు పాల్గొన్నారు. ట్రాక్టర్ల ర్యాలీలో మా సొంగా రోషన్‌కుమార్ అన్న, మా పేదల పెద్దన్న కూడా అంటూ ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌పై పాడిన పాటలతో ర్యాలీ జరిగింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో ట్రాక్టర్లు వచ్చి ర్యాలీలో పాల్గొన్నాయి. ట్రాక్టర్లను తెలుగుదేశం జెండాలతో, పసుపు వర్ణంతో అలంకరించారు. అనంతరం ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, చింతలపూడి, కామవరపుకోట, లింగపాలెం, జంగారెడ్డిగూడెం మండలం కూటమి నాయకులు, టీడీపీ మండల అధ్యక్షుడు పలువురు పాల్గొన్నారు.



# ముందస్తు వాహనాల పన్ను చెల్లించాలి
## - ఉప రవాణా శాఖ కమిషనర్ షేక్ కరీం

**ఏలూరు టౌన్, జనవరి 11,ప్రభాత వార్త :**
వాహనాలకు పన్ను చెల్లించాల్సిన యజమానులు ఈ త్రైమాసిక పన్నును ముందుగానే చెల్లించాలని జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ షేక్ కరీం తెలిపారు. ఈ క్వార్టర్ నుంచి వాహన వెబ్సైట్ (నేషనల్ సాఫ్ట్వేర్) ద్వారా పన్నులు చెల్లించే కారణంగా ముందుగానే ఆయా వాహన సంబంధిత మండల మ్యాపింగ్, ఈ కేవైసీలు వెబ్ సైట్లో నమోదు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో మోటారు వాహన కేసులు బకాయి ఉన్నచో త్వరగతిన ఆ రాష్ట్రాల్లోనే అపరాధ రుసుం చెల్లించాలని సూచించారు. లేనిచో ఆన్లైన్లో టాక్స్ తీసుకోరన్నారు. వాహనదారులు పెండింగ్లో ఉన్న తమ వాహన పన్ను జరిమానాలను వెంటనే చెల్లించి సహకరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా జరిమానా చెల్లించని వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆఖరి రోజు వరకు ఉండి సాంకేతిక పరమైన సమస్యలతో ఇబ్బంది పడకుండా మోటారు వాహనాల యజమానులు ముందస్తుగానే పన్నులు చెల్లించడం వల్ల సమస్యలు పరిష్కరించుకోవచ్చని షేక్ కరీం తెలిపారు.

## లైసెన్స్ లేకుండా కల్లు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్




**పెనుమంట్ర, జనవరి-11, ప్రభాతవార్త:** పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామంలో లైసెన్స్ లేకుండా కల్లు విక్రయిస్తున్న గుత్తుల కిష్టయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 3 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై మధుబాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా కల్లు గీయటం మరియు విక్రయించడం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అప్పల స్వామి, కానిస్టేబుల్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ర్యాలీలో రైతుల ఉత్సాహం...



**లింగపాలెం జనవరి 11 ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా చింతలపూడి నియోజకవర్గ స్థాయిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సొంగా రోషన్ కుమార్ ట్రాక్టర్ భారీ ర్యాలీలో రాముడుతో (రోషన్) లక్ష్మణుడు ( హేని)ఈరోజు చింతలపూడిలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో జరిగిన ట్రాక్టర్ ల భారీ ర్యాలీలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ & శ్రీమతి విజయ రోషన్ దంపతుల చేతులు మీదుగా నియోజకవర్గ స్థాయిలో వివిధ గ్రామాల నుంచి ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ఇవ్వటం జరిగింది ఈకార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,రైతులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు



**అత్తిలి - జనవరి 11 ( ప్రభాత వార్త ):** అత్తిలి గ్రామపంచాయతీ నందు పనిచేయుచున్న పారిశుధ్య సిబ్బందికి వాటర్ వర్క్స్ సిబ్బందికి,ఎలక్ట్రికల్ సిబ్బందికి , పంచాయతీ సిబ్బందికి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కొత్త బట్టలు, పారిశుధ్య సిబ్బందికి సంవత్సరమునకు సరిపడా సబ్బులు, కొబ్బరినూనె ఇతర సామాగ్రిని పంచాయతీ పాలకవర్గ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంటా విజేత నాగరాజ్, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్, వార్డు సభ్యులు కోరిపల్లి హరి, గారపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి క్యాలెండర్ ఆవిష్కరణ..

**లింగపాలెం జనవరి10 ప్రభాతవార్త :** 1న ఏలూరు జిల్లా గ్రామ వ్యవసాయ సహాయకుల సంక్షేమ సంఘం (360/2022) రాష్ట్ర ఉపాధ్యక్షులు తొర్లపాటి కుమార్ , జిల్లా అధ్యక్షుడు బొద్దేపల్లి వినోద్ కుమార్ మరియు జిల్లా కార్యదర్శి గుడిదల బాలర్జున్ ఆధ్వర్యంలో గౌరవ జిల్లా వ్యవసాయ అధికారి గారు శ్రీ హబీబ్ భాషా ,ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి సంఘం అధ్యక్షుడు శ్రీ బాలిన వెంకటేష్ మరియు చౌలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ హబీబ్ భాషా చేతుల మీదుగా APVAAWA జిల్లా అసోసియేషన్ క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ట్రెజరర్ తాడిగడప శ్రీమతి స్వర్ణలత వైస్ ప్రెసిడెంట్స్ శ్రీ పంజా కాళీ ప్రసాద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మెంతుల రవిచంద్ర జాయింట్ సెక్రెటరీస్ శ్రీ వేములూరి రాజు, శ్రీ కంపసాటి శివ నాగరాజు మరియు ఇతర వ్యవసాయ సహాయకులు పాల్గొన్నా

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

కు:
1. M/s మహాలక్ష్మి పౌల్ట్రీ ఫార్మ్స్, బల్లిపాడు, అత్తిలి-534134.
2. శ్రీ కె.వి.వి.ఎస్. వర ప్రసాద్ (మేనేజింగ్ పార్టనర్/హామీదారు), తండ్రి: కొండయ్య, బల్లిపాడు, అత్తిలి-534134.
3. శ్రీ కొసిరెడ్డి సురేష్ బాబు (మేనేజింగ్ పార్టనర్/హామీదారు), తండ్రి: అప్పారావు, బల్లిపాడు, అత్తిలి-534134.
4. శ్రీ కొసిరెడ్డి అప్పారావు (పార్టనర్/హామీదారు), తండ్రి: కొండయ్య, బల్లిపాడు, అత్తిలి-534134.
5. శ్రీమతి కొసిరెడ్డి సత్యవతి (పార్టనర్/హామీదారు), భర్త: కె. సురేష్ బాబు, బల్లిపాడు, అత్తిలి-534134.
6. శ్రీమతి కె. రత్నకుమారి (హామీదారు), భర్త: కె. తాతారావు, ఉక్కునగరం, విశాఖపట్నం-530032.
7. శ్రీ కాళ్ళ తాతారావు (హామీదారు), తండ్రి: కన్నయ్య, ఉక్కునగరం, విశాఖపట్నం.
8. శ్రీమతి కొసిరెడి స్రవంతి (హామీదారు), భర్త: కె.వి.వి.ఎస్.వి. ప్రసాద్, బల్లిపాడు, అత్తిలి-534134.
డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ M/s మహాలక్ష్మి పౌల్ట్రీ ఫార్మ్స్ వారిని బకాయి రూ. 3,46,06,789.63/- (అక్షరాల మూడు కోట్ల నలభై ఆరు లక్షల ఆరు వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మరియు అరవై మూడు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, తణుకు బ్రాంచ్ అధీకృత అధికారి తేది 10-05-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 12.10.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ప్రజాశక్తి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.17-10-2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 10-05-2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 3,46,06,789.63/- (అక్షరాల మూడు కోట్ల నలభై ఆరు లక్షల ఆరు వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మరియు అరవై మూడు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 09-01-2025, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ఘనంగా ముగిసిన వై.యన్ ప్లాటినం వేడుకలు

**ప్రభాతవార్త నరసాపురం :** శ్రీ వై.యన్. కళాశాల ప్లాటినం జూబిలీ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు విచ్చేశారు. ఈ రోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది . ఈ సంధర్భం గా కళాశాల సెక్రెటరీ %డ% కరెస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. వారు అందరూ విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు . కళాశాల విద్యార్థులు వికాసానికి కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. 75 సంవత్సరాలలో కళాశాల ఎంతో ప్రగతిని సాధించినదని తెలిపారు. పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా విరాళాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ సంధర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల ఉపాధ్యక్షులు శ్రీ పొన్నపల్లి రామరావు గారు మాట్లాడుతూ , గురు శిష్య సంబంధం అనేది అనాదిగా వస్తుందని తెలిపారు. వై యన్ కళాశాల సాధించిన అభివృద్ధి ఈ వేదిక పై ఆశీమలైన వారిని చూస్తే అవగతమవుతుందని తెలిపారు . కళాశాల కోశాధికారి శ్రీ పోలిశెట్టి రఘు రామరావు మాట్లాడుతూ , ట్రెజరర్ ఈ కళాశాల అభివృద్ధిలో పాలు పంచుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ కళాశాలకు ఏమి ఇవ్వాలని ఆలోచించాలని అన్నారు. ఈ సంధర్భం గా కళాశాల పూర్వ విద్యార్ధి యర్రమిల్లి శివ సుబ్రమణ్యం గారు మాట్లాడుతూ, డా . చినమిల్లి







సత్యనారాయణ రావు తన జీవితంలో 42 సంవత్సరాలు వెచ్చించి, కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. శ్రీ వై యన్ కళాశాల సజీవమైనదని తెలిపారు.

## పారిజాతగిరిలో ధనుర్మాసోత్సవాలు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం 27వ రోజు స్వామివారికి తిరుప్పావై సేవా కాలం, గోదా కృష్ణ అష్టోత్తర అనుసంధానం, మంగళ శాసనాలు, తీర్థప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాణం ఆళ్వార్ ప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో తిరుప్పావై ప్రవచన కార్యక్రమాన్ని ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు మానికల సూరిబాబు, మానికల వెంకటేశ్వరరావు దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు దండు ధనరాజు, వాసవి సాయినగేష్, రెడ్డి రంగప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆదివారం అక్కర అడిసెల్ ప్రసాదాన్ని 108 గంగాళాలతో నివేదన జరిపి కూడారై నిర్వహిస్తామని ఈవో మానికాల రాంబాబు తెలిపారు.

## నేడే మంత్రి పార్థసారథి పర్యటన

చాట్రాయి, జనవరి 11, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఆదివారం చాట్రాయి మండలం, కొత్తగూడెం గ్రామంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. మంత్రి పర్యటనలో భాగంగా మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొనాల్సిందిగా పార్టీ వర్గాలు తెలిపారు.

## వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం



**భీమవరం జనవరి 11 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పాత్ర చిరస్మరణీయమని, మరువలేనిదని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం వడ్డే ఓబన్న ఎంతగానో పోరాడారని బార్ అసోసియేషన్ సభ్యులు ఉండవల్లి రమేష్ నాయుడు, క్విట్ ఇండియా పునః నిర్మాణ కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి అన్నారు. భీమవరం క్విట్ ఇండియా స్థూపం వద్ద స్వాతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రేనాటి వీరుడు ఓబన్న చరిత్ర నేటి తరాలకు తెలియజేయాలని, బ్రిటిష్ వారి ఆధిపత్యాన్ని ఎదిరించి తెలుగువారి ఆత్మగౌరవం నిలవడం కోసం వీరోచితంగా ఓబన్న పోరాడారని, వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు.

## ముగ్గుల పోటీలను ప్రారంభించిన చైర్‌పర్సన్



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల్లో అందరూ పాల్గొని తమ ప్రతిభను కనబర్చాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. స్థానిక సిటీ కేబుల్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత సిటీ కేబుల్ ఎండీ పాలపర్తి శ్రీనివాస్ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటలను పట్టణ ప్రముఖులు రాజాన సత్యనారాయణ, బత్తిన చిన్న, రిటైర్డ్ ఎంఈవో చావా రమేష్‌బాబు, కేఎల్ఎన్.ధనకుమార్, బవిరిశెట్టి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## 13 న గోదాదేవి కళ్యాణం

**అత్తిలి - జనవరి 11 ( ప్రభాత వార్త ):** అత్తిలి వేణుగోపాల స్వామి వారి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కళ్యాణం బడేటి వెంకన్న దంపతులు నిర్వహిస్తారని ఆలయ అర్చకుడు వాడపల్లి కృష్ణమాచార్యులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ఐటీడీఏ పీవోగా రాములు నాయక్

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** పోలవరం నియోజకవర్గంలోని కోట రామచంద్రాపురం



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా కేతావత్ రాములు నాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న నాయక్ పోస్టింగ్ ఉత్తర్వులు కోసం వేచి ఉన్నారు. వీరిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి ఇన్‌ఛార్జ్ పీవోగా బాధ్యతలు స్వీకరించారు. నాయక్ త్వరలోనే పీవోగా బాధ్యతలు స్వీకరించనున్నారని ప్రభాతవార్త ప్రతినిధికి తెలిసింది.

## అగ్ని బాధిత కుటుంబానికి సాయం



**పోడూరు, జనవరి-11, ప్రభాతవార్త:** ఆచంటకు చెందిన ఎంవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అగ్ని బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. పోడూరు మండలం వద్దిపర్రు గ్రామానికి చెందిన ములగలేటి చిరంజీవికి చెందిన తాటాకు ఇల్లు ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబం సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడిన విషయం తెలుసుకున్న ఆచంట ఎం.వి.ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987- 88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొత్తగా ఇల్లు నిర్మించుకుంటున్న చిరంజీవికి తమ వంతు సహాయంగా రూ.18,000 విలువగల 60 సిమెంట్ బస్తాలు శనివారం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం, గ్రామస్తులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
నిడదవోలు బ్రాంచ్ (1409)
డి.నెం. 3-1-35, శ్రీ బాలాజీ కాంప్లెక్స్, చాగల్లు రోడ్డు, నిడదవోలు-534301, ఆంధ్రప్రదేశ్

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): శ్రీ రావిపాటి సురేంద్ర, తండ్రి: వెంకటరావు, డి.నెం 13-338/2, మసీదు వెనుక, చాగల్లు, తూర్పుగోదావరి జిల్లా-534342. శ్రీమతి రావిపాటి రామ కృష్ణవేణి, భర్త: సురేంద్ర, 2-61, రామాలయం, నెలటూరు, చాగల్లు మండలం, తూర్పు గోదావరి జిల్లా-534342 వారు తేది 31-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.32,15,948.52/- (అక్షరాల ముప్పై రెండు లక్షల పదిహేను వేల తొమ్మిది వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు యాభై రెండు పైసలు) మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 18-02-2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 18.02.2025, ఉ॥ 10.30 గం.ల నుండి 11.30 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములకు తేది: 17-02-2025, సా॥ 5.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తి వివరములు:

షెడ్యూల్-ఎ: పశ్చిమగోదావరి జిల్లా (ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా), నిడదవోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, నిడదవోలు మండలం, నిడదవోలు మున్సిపల్, నిడదవోలు టౌన్, సమీప డోర్ నెం. 2-7-73/B2-41 & 42, టి.ఎల్.పి. నెం.89/2016/ఆర్, ఆర్.ఎస్. నెం.832/1, 832/2, 831/3 లో కొవ్వూరు, ఆర్.డి.ఒ. ఆమోదించబడిన డి.డిస్ నెం. 706/2015(సి) మరియు డి.డిస్.నెం.707/2016(సి) ప్రకారం మొత్తం ఎ. 4-42 సెంట్లు ప్లాట్లుగా మార్చబడిన తరువాత 895.56 చ॥గ॥ ఖాళీ స్థలం అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్ నెం. 41 & 42. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 43 స్థలం, దక్షిణం: ఇతరుల స్థలం, పడమర: ప్లాట్ నెం. 40 స్థలం, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు. పైన తెలిపిన హద్దులతో 895.56 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 44.16 చ॥గ॥.

షెడ్యూల్-బి: షెడ్యూలు-ఎ స్థలంలో నిర్మించిన "సాయి ఎన్‌క్లేవ్" స్టిల్ట్ + గ్రౌండ్ + 4 పై అంతస్తులు గల అపార్ట్‌మెంట్, మొత్తం 895.56 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 44.16 చ॥గ॥ ఉమ్మడి వాటాతో క్రింది అంతస్తులో డి.నెం.2-7-73/B2-G4 తో 1100 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు కారు పార్కింగ్ 270 చ॥అ॥ కలుపుకొని) డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. G4. హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి లిఫ్ట్ మరియు ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం. కరెంట్ సర్వీస్ నెం. 15263013101772౦, ఉమ్మడి వరండా, జనరేటర్, లిఫ్ట్, మెట్లు, కారుపార్కింగ్ మొ అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో.

రిజర్వు ధర: రూ. 28,43,000/- — ధరావత్తు సొమ్ము: రూ.2,84,300/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331015653.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 06-01-2025, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్ ఏలూరు
డి నెం. 23A-3-87, ఆర్.ఆర్. పేట, ఏలూరు, ప॥గో॥ జిల్లా-534002. ✆ 9440905113

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ ఏలూరు స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీమతి ప్రసాదపు శారద, భర్త: ప్రసాదపు వెంకటేశ్వరరావు, (2). శ్రీమతి ప్రసాదపు లక్ష్మి, భర్త: సాయిబాబు మరియు హామీదారు: శ్రీ ప్రసాదపు వెంకటేశ్వరరావు, తండ్రి: నాగభూషణం.వారు తేది. 30-09-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 10,60,86,903.52/- (అక్షరాల పది కోట్ల అరవై లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మరియు యాభై రెండు పైసలు) + వడ్డీ, ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ ఏలూరు స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 29-01-2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 29-01-2025, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, ఏలూరు ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013620కు తేది: 27.01.2025, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు:

ఆస్తి నెం.1: పశ్చిమగోదావరి జిల్లా, పెదవేగి మండలం, భోగాపురం పంచాయితీ & గ్రామం, ఆర్.ఎస్ నెం. 244/1 నందు 4211 చ॥గ॥లు ఖాళీ భూమి. (మొత్తం భూమి 7018 చ॥గ॥లలో కామన్ ఏరియా, రోడ్డు & డ్రైనేజీ కొరకు 40% తీసివేసిన తరువాత). మొత్తం భూమికి హద్దులు: తూర్పు: పొసుర్తి కాళహస్తి భూమి, పడమర: మార్కండేయ స్వామి భూమి, ఉత్తరం: కొమ్మన బుల్లి బాబు గారి భూమి, దక్షిణం: రామ్‌తులాని భూములు.

రిజర్వు ధర: రూ. 95,50,548/- | ధరావత్తు సొమ్ము: రూ. 9,55,100/-

ఆస్తి నెం.2: పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సిటీ, శ్రీనివాసనగర్, పోస్టల్ కాలనీ, మినీ బైపాసు రోడ్డు, రోడ్డు నెం.10, సమీప డి నెం. 27-21-2, ఆర్ ఎస్ నెం.115, ప్లాట్ నెం.44 నందు 287.70 చ॥గ॥ల ఖాళీ భూమి యావత్తు ఆస్తి. ఆస్తిని రెండు ఐటెంలుగా. ఐటెం నెం.1: 102.33 చ॥గ॥ ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు: పి. లక్ష్మి యొక్క స్థలం, పడమర: వై. హైమావతి మరియు వై. విజయకుమారి యొక్క ఆస్తి, ఉత్తరం: 2వ ఐటెం ఉమ్మడి దారి, దక్షిణం: ఎమ్. రామతాతయ్య యొక్క ప్లాట్ నెం.43. ఐటెం నెం.2: 21.82 చ॥గ॥ ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు: పి. లక్ష్మి యొక్క స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: డి.వి. బసవరాజుకు చెందిన ప్లాట్ నెం.45, దక్షిణం: 1వ ఐటెం.

రిజర్వు ధర: రూ. 34,94,340/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,49,500/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్ ఏలూరు, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. మొబైల్ నెం. 9440905113
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 09-01-2025, ప్రదేశం: ఏలూరు — సం/- అధీకృత అధికారి కెనరా బ్యాంక్

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం.

### రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...

**ప్రభాతవార్త పాలకొల్లు :** శనివారం స్థానిక బి.ఆర్.యం.వి పురపాలక సంఘం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేటు లెవెల్ వాలీబాల్ పోటీలను రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు అద్నాన్ నయీమ్ అస్మి సంయుక్తంగా ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకుని, ఏ ప్రాంతం నుండి వచ్చారు, వారి యోగక్షేమాలను మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి లు అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు క్రీడా సామాగ్రి కిట్లను అందజేశారు. క్రీడలను సంయుక్తంగా కలిసి ఆడి, క్రీడాకారులను ఉత్తేజపరిచారు.అనంతరం క్రీడలను మంత్రి రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గత 11 సంవత్సరాలుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలు, సంక్రాంతి సంబరాలు భాగంగా మూడు రోజులు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే గ్రౌండ్లో మూడు రోజులు పాటు రాత్రి, పగలు ఫ్లడ్ లైటింగులో జరిగే ఈ పోటీలు ఈ ఏడాది ప్రముఖ ఆడిటరు కీ!!శే !! కలిదిండి రామరాజు ( ఆడిటరు రామరాజు ) పేరిట జరుపుతున్నామని అన్నారు. పండుగలు రోజున జూదం, తదితర చెడు సంస్కృతి అలవాట్లు వైపు దృష్టి పెట్టకుండా భారతీయ సంస్కృతి సంప్రదాయాల ఆటలు వైపు యువత మొగ్గు చూపాలన్నదే కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం అన్నారు. పాలకొల్లుకు విశిష్టత గల వాలీబాల్ పోటీలను మహిళలు, పురుషులు వేర్వేరు విభాగాల్లో జరుగుతాయని అన్నారు.గత 11 సంవత్సరాలు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయని అంటే నియోజక వర్గం ప్రజలు అందిస్తున్న




సహాయ సహకారాలతో పాటు వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నారని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కోస్తా,ఆంధ్ర ప్రజలకు సంక్రాంతి ఒక గొప్ప పండుగ అని, ఎప్పుడు వస్తుందని ఎదురు చూస్తారని అన్నారు. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు,డిఎస్పీ డా.శ్రీ వేద, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, పురపాలక సంఘం కమీషనరు బి.విజయ సారథి,తహశీల్దారు వై.దుర్గా కిషోర్,వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు, ఛాంబరు ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కారుమూరి వెంకట రత్న నరసింహరాజు, కాస్మో కల్చర్ స్పోర్ట్స్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, క్షత్రియ పరిషత్ చైర్మన్ సూర్యనారాయణ రాజు, వివిధ శాఖల అధికారులు, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చేట్టి బాబు,ఉన్నట్ల కబర్ధి, యర్రంశెట్టి పద్మారావు,బోనం చినబాబు, మామిడిశెట్టి పెద్దిరాజు,కోడి విజయ భాస్కర్,పెచ్చేట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాలవలస తులసీ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు వారి కుటుంబ సభ్యులు,టిడిపి,బిజెపి, జనసేన నాయకులు,పట్టణ ప్రముఖులు,పట్టణ,వివిధ గ్రామాల ప్రజలు,క్రీడా అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పార్థసారథి

### - మంత్రి పార్థసారథికి అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం పలికిన ప్రజలు.

**ఆగిరపల్లి: జనవరి:11 ప్రభాతవార్త :** ఆగిరపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శనివారం ఉదయం పాల్గొన్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గ్రామంలోని ప్రతీ వారిని ఆప్యాయంగా పలకరించి, వారు చెప్పే సమస్యలను సావధానంగా ఆలకించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.శనివారం గ్రామంలోని కొంతమంది వృద్ధులు తాము పేదరికంలో ఉన్నానని, తనకు స్వంత ఇల్లు లేదని, తనకు ఇల్లు మంజూరు చేయాలనీ కోరగా, పరిశీలించి ఇంటి స్థలం మంజూరు చేయాలనీ రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమకు గతంలో టిడిపి ప్రభుత్వం సమయంలో పేదలకు స్థలాలు మంజూరు చేశారని , వాటిల్లో కొంతమంది ఇళ్ళు నిర్మించుకున్నారని, కొంతమంది ఇల్లు ప్రారంభదశలో ఉండగా, తదనంతరం వచ్చిన వై.ఎస్.ఆర్.సిపి



నాయకులు సదరు ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని, ప్రారంభ దశలో ఇళ్ల ఉన్నవాటిని కూడా నిర్మాణ పనులు పూర్తి చేయనివ్వలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు.


## సాంప్రదాయ పద్ధతుల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించాలి



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** సాంప్రదాయ పద్ధతులను మరిచిపోకుండా ప్రతీ ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవాలని విద్యార్థులను చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెంలోని సూర్యా కాలేజీ విద్యాసంస్థలో శనివారం జరిగిన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రోషన్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థులు సెల్ ఫోన్‌ను తగు జాగ్రత్తలతో వాడుకోవాలని హితవు పలికారు. తొలుత సూర్య విద్యాసంస్థల అధినేత ఈసీహెచ్. శ్రీనివాసరావు, కౌన్సిలర్ కరుటూరి రమాదేవి స్వాగతం పలికారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధిడాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

## మొక్కజొన్న పంటను పట్టిపీడిస్తున్న తెగుళ్లు

చాట్రాయి, జనవరి 11 , ప్రభాతవార్త : మొక్కజొన్న పంటను తెగుళ్ల పట్టిపీడిస్తుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. చాట్రాయి మండలంలో మొక్కజొన్న సాగు అధికంగా ఉండగా పంట పైకి పురుగు చేరి నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట పైనే ఆశలు పెట్టుకున్నా అన్నదాతలు తెగుళ్లు నివారించేందుకు నానా తండాలు పడుతున్నారు. పురుగు పడిన రెండు రోజులకే పంటను మొత్తం లేత ఆకులు తినేస్తూ మొక్క ఎదుగుదల లేకుండా చేస్తోందని రైతులు తెలియజేస్తున్నారు.



## ఛాంబర్స్ కళాశాలల లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

పాలకొల్లు ప్రభాతవార్త : చాంబర్స్ విద్యాసంస్థ సంక్రాంతి సంబరాలు అంబరాన్నీ అంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కళాశాల చైర్మన్ శ్రీ కె.వి నరసింహారావు , కళాశాల కార్యదర్శి కె.వి సీతారామరాజు కళాశాల అకాడమిక్ అడ్వైజర్స్ ఏబిఎస్ మూర్తి , నందుల సీతారామారావు , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వర రావు , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి వోల్గా , భోగిమంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించినారు. కోలాటం నృత్యాలు, గంగిరెద్దుల ఆటలు, గరగల నృత్యాలు హరిదాసులు పిట్టలదొర తో సంక్రాంతి సంబరాలు చాలా ఆహ్లాదకరంగా జరిగినాయి. ఈ సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని విద్యార్థినిలకు మెహేంది మరియు రంగవల్లుల పోటీలు నిర్వహించడం, ఇందులో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు అందించడం జరిగినది. ఈ సంబరాలలో విద్యార్థిని విద్యార్థులు రకరకాల వంటకాలతో, పిండి వంటలతో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో నూతన ఉత్సాహంతో పాల్గొనడం జరిగినది.





# సంక్రాంతి సంబరాలలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి

**అత్తిలి – జనవరి 11 ( ప్రభాత వార్త ):** అత్తిలి బాలుర ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు ..ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గోదావరి జిల్లాలో సంక్రాంతి పండుగ అంటే మూడు రోజులపాటు ఇంటిల్లిపాది బంధుమిత్రులతో ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ భోగి,సంక్రాంతి, కనుమ అని అన్నారు. హరిదాసుల కీర్తనలు రంగవల్లులు , గోబ్బెమ్మలను ప్రదర్శించారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన పిండివంటల ప్రదర్శనను తిలకించారు. చిన్నారులకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. ముగ్గుల పోటీల విజేతలను అభినందించారు.కోలాట భజనలను తిలకించారు. . సంక్రాంతి సంప్రదాయాలలో ఒకటైన కోడిపందాలను ఆడారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శనను తిలకించారు. చిన్నారులకు జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి ని స్థానిక



కూటమి నాయకులు , అధికారులు జ్ఞాపికను అందచేసి సత్కరించారు . అత్తిలి ఎంపిపి సుంకర నాగేశ్వరరావు ,మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , పోలిశెట్టి చంటి , బోడపాటి సూర్యచంద్రరావు , కేతా సత్యనారాయణ , సర్పంచ్ గంటా విజేతా నాగరాజు , పూతినీ డి శ్రీనివాసరావు , దాసం బాబ్జి , జనసేన అధ్యక్షుడు దాసం ప్రసాద్ , బీజేపీ అధ్యక్షుడు బాలం మహేష్ , ఎంపిడిఓ పి. . శ్యామ్యూల్ , తహసీల్దార్ దశిక వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**పోడూరు, జనవరి–11, ప్రభాతవార్త:** పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో నిర్వహించిన ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ముగ్గుల పోటీలలో మహిళా మణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంతో సుందరంగా ముగ్గులు వేసిన ఈ పోటీల్లో సుమారు 64 మంది పాల్గొనగా 7గురు నియోజకవర్గస్థాయి పోటీకి ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, కర్నేన రోజారమణి, దాసరి రత్నరాజు, పాలవలస తులసిరావు, భూపతి రాజు



సత్యనారాయణ రాజు, కుక్కల సత్యనారాయణ, పెన్మత్స రాంబద్ర రాజు, ఎంపీటీసీ సరస్వతి, ఎంపీటీసీ శారద, గండేటి వెంకటేశ్వరరావు, బిరుదుకోట శేఖర్, జీకే జడ్డుసూరి, దాసరి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి అలంకరణలో శిరిడి సాయిబాబా



కాళ్ళ జనవరి 10(ప్రభాతవార్త) :ముక్కోటి ఏకాదశి సందర్భంగా సీసలి షిరిడి సాయిబాబా దేవాలయంలో బాబా వారిని ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. బాబా వారిని శ్రీ వెంకటేశ్వర స్వామిగా అలంకరించారు. సాయిబాబా వారిని వెంకటేశ్వర స్వామిగా అలంకరించడం బాబా వారు వెంకటేశ్వర స్వామిగా మారిపోయారా అన్నవిధంగా భక్తులు ఆనందోత్సవాలు వెల్లబుచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త తోరం. అనంతలక్ష్మి సత్యవతి దేవి మాట్లాడుతూ ఆలయ వ్యవస్థాపకులు దారం త్రినాధ బాబు ఆశయం మేరకు దేవాలయంలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దాతలు, భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది, సేవకులు, ధర్మకర్తల సహాయ సహకారాలతో ఆలయంలో విశేష కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఆలయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆలయఅభివృద్ధికి సహకరిస్తు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర అలంకరణలో ఉన్న సాయిబాబా వారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు.

# పోతనపల్లిలో 20 లీటర్ల సారా పట్టివేత

**చాట్రాయి, జనవరి 11, ప్రభాతవార్త** చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామములో జరిపిన దాడులలో 20 లీటర్ల నాటు సారాయి ని స్వాదిన పరచుకొని నాటు సారాయి తయారికి సిద్దముగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసినట్లు నూజివీడు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య చెప్పారు.నేర స్తలము నుండి పారిపోయిన దారవతు బుజ్జి బాబు పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ దాడులలో ఏలూరు ఎన్ఫోర్స్ మెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పీ.యస్.డి.భోగేశ్వర రావు, ఏలూరు సబ్–ఇన్స్పెక్టర్ యస్.కే.యండి. ఆరిఫ్, ఏలూరు స్టేషన్ సిబ్బంది



మరియు నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వై. ఈశ్వర రావు, యం. ప్రసాద్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విష్ణు విద్యాసంస్థల్లో సంక్రాతి సంబరాలు





**భీమవరం( ప్రభాత వార్త ):** విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, బివి రాజు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ విష్ణు స్కూల్ ఆవరణంలో జనవరి రెండు రోజులు సంక్రాంతి సంబరాలు జరిగాయి.సం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లుల పోటీలు, సంప్రదాయ గంగిరెద్దుల కోలాహలం ఎడ్లబండ్ల సందడి రంగోలి సాంప్రదాయ నృత్యాలు బుర్రకథలు జానపద నృత్యాలు కోలాటం మరియు ఆటపాటలు ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు విద్యార్థిని విద్యార్థులతో మామేకమై సంబరాల్లో పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌లో కోడిపందాలు బరులు ధ్వంసం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలపై జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర శనివారం సబ్ డివిజన్ పరిధిలోని కోడిపందాల బరులను ధ్వంసం చేశారు. ట్రాక్టర్లు, జేసీబీలతో బరులను ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ ప్రజలు పండుగ సమయాల్లో ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో పండుగలను జరుపుకోవాలని, పేకాట, కోడిపందాలకు దూరంగా ఉండాలన్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ఎక్కడైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారాన్ని తన ఫోన్ నెంబరు 9440796626కు గాని,



డయల్ 112 ద్వారా తెలియజేయాలన్నారు.

# కూడార్రై ఉత్సవం



కాళ్ళ జనవరి 11, (ప్రభాతవార్త) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాళ్ళకూరు శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కూడార్రై ఉత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, యతిరాజుల ఆండాళ్ గోష్టి వారిచే తిరుప్పావై సేవా కాలం, నీరాజన మంత్రపుష్పము నిర్వహించారు. శ్రీ గోదా అమ్మవారికి యతి రాజుల ఆండాళ్ గోష్టి వారు పసుపు, కుంకుమ,చీర, సారె వివిధ రకాల ఫలములు సమర్పించారు. శంఖు, చక్రం, నామములతో అలంకరించిన ఆకృతులు భక్తులను ఆకట్టుకున్నవి. కూడార్రై పాయసాన్ని 1250 గంగాళాల (గిన్నెల)లో శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష కూడార్రై పాయసం నైవేద్యంగా సమర్పించి భక్తులకు అందజేశారు.శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా వారికి కావలసిన సౌకర్యాలను ఆలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ సమకూర్చారు

# ట్రాక్టర్ ర్యాలీలు గెలుపొందిన రైతులకు బహుమతుల అందిస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

లింగపాలెం **జనవరి 11 ( ప్రభాత వార్త ):** సంక్రాంతి సంబరాల్లో భాగంగా చింతలపూడి నియోజకవర్గ స్థాయిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సొంగా రోషన్ కుమార్ ట్రాక్టర్ భారీ ర్యాలీలో రాముడుతో (రోషన్) లక్ష్మణుడు ( హనీ)ఈరోజు చింతలపూడిలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో జరిగిన ట్రాక్టర్ ల భారీ ర్యాలీలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ %ు% శ్రీమతి విజయ రోషన్ దంపతుల చేతులు మీదుగా నియోజకవర్గ స్థాయిలో వివిధ గ్రామాల నుంచి ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ఇవ్వటం జరిగింది ఈకార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు గరిమల



చలపతిరావు. మాటూరు వెంకటరామయ్య. సాయిల సత్యనారాయణ. రావూరి కృష్ణ. అట్లూరి శ్రీనివాసరావు. రాజారెడ్డి కొత్తపుడి శేషగిరిరావు సత్తిబాబు. కార్యకర్తలు అభిమానులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

# పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ-2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**పోడూరు, జనవరి–11, ప్రభాతవార్త:** పోడూరు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ–2025 సంవత్సరం క్యాలెండర్ ఎంపీడీవో, ఈవోపీఆర్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సంఘ అధ్యక్షులు సిహెచ్ కె వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.శేఖర్ బాబు, కార్యదర్శులు మరియు మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోడిపందాల బరులను ధ్వంసం

## -బంధువులతో పండగ జరుపుకోండి - చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ

చాట్రాయి **జనవరి–11, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగను పురస్కరించుకుని చనుబండ గ్రామంలో కోడిపందాల నిర్వహణ కొరకు ఏర్పాటు చేయబడిన బరులను గుర్తించిన చాట్రాయి ఎస్.ఐ రామకృష్ణ మరియు సిబ్బందితో బరులను ట్రాక్టర్ ద్వారా ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రానున్న పండగ రోజులలో ప్రజలు కుటుంబ సభ్యులతో ఆహ్లాదముగా సంతోషంగా పండగలు జరుపుకోవాలని జూదాలకు వెళ్ల వద్దని అయన చెప్పారు.పండగ నాలుగు రోజుల్లో కూడా యువతకు ప్రేరణ కలిగించే సాంప్రదాయ క్రీడలైనటువంటి కబడ్డీ,కోకో,వాలీబాల్ క్రికెట్, బాల్ బ్యాట్మెంటన్ క్రీడలను ప్రోత్సహించి భవిష్యత్ తరాలకు మన సాంప్రదాయాల పట్ల



మక్కువ కలగజేయాలని ఆయన విజ్ఞప్తి చేసినారు.

# కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం



కాళ్ళ జనవరి 11 (ప్రభాతవార్త) : మండలంలోని కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి తెల్లవారుజాము నుండి భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనం చేయించారు. తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అరుణ్ కుమార్ చర్యలు తీసుకున్నారు. అడవిలో ఆలయంలో పుష్పాలంకరణ విశేషంగా తీర్చిదిద్దారు. కన్నులు మిరిమిట్లు కల్పించే లైటింగ్ ఏర్పాటు చేశారు. ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే సమయం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్ళు తెరుచుకొని ఉంటాయని వైష్ణవ ఆలయాలలో గల ఉత్తర ద్వారం ద్వారా భక్తులు భగవంతుని దర్శించుకుంటారు. శేషతల్పం మీద శయనించే విష్ణుమూర్తిని దర్శించుకోడానికి వైకుంఠానికి తరలివెళ్లే ముక్కోటి దేవతలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భం వైకుంఠ ఏకాదశి. పరమ పవిత్రమైన ఈ రోజున ఉత్తర ద్వార దర్శనంతో స్వామిని దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు తొలగిపోయి పుణ్య లోకాలు ప్రాప్తిస్తాయని అంటారు. ముక్కోటి ఏకాదశి రోజు విష్ణు దర్శనం తర్వాత పూజ చేసి ఉపవాసం ఉంటే అఖండ ఐశ్వర్యం సిద్ధిస్తుంది. ఏడాది మొత్తంలో వచ్చే 24 ఏకాదశుల్లో ముక్కోటి ఏకాదశి రోజున చేసే ఉపవాసం విశేషమైన ఫలితాన్ని ఇస్తుందని పండితులు చెబుతున్నారు.

**వైకుంఠ ఏకాదశి**

వైకుంఠ ఏకాదశి అనే పేరులో వైకుంఠ, ఏకాదశి అని రెండు పదాలున్నాయి. వైకుంఠ శబ్దం ఆకారాంత పుంలింగం. ఇది విష్ణువునూ , విష్ణువుండే స్థానాన్ని కూడా సూచిస్తుంది. చాక్షుస మన్వంతరంలో వికుంఠ అనే ఆమె నుండి అవతరించినందున విష్ణువు "వైకుంఠః" (వైకుంఠుడు) అయ్యాడు. అదేకాక జీవులకు నియంత , జీవులకు సాక్షి , భూతముల స్వేచ్ఛావిహారాన్ని అణచేవాడు అని అర్థాలున్నాయి. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సరి సమానమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం , అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని కూడా భక్తుల విశ్వాసం. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా , వారి కోసం శ్రీ మహావిష్ణువు వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ , తమ కథ విని , వైకుంఠ ద్వారం గుండా వచ్చి విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందు చేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తర ద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని , అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక , రాజసిక గుణాలకు , అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల



ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని , ఇచ్ఛని , జాగురూకతను , దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి , ద్వాదశినాడు అన్నదానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది. ముక్కోటి ఏకాదశి రోజున విష్ణుమూర్తిని నియమ నిష్ఠలతో పూజ చేసివారికి పుణ్యఫలముతో పాటు కార్యసిద్ధి చేకూరుతుందని జ్యోతిష్య నిపుణులు అంటున్నారు. ఇంకా వైకుంఠ ఏకాదశి రోజున నిష్ఠనియమాలతో వ్రతమాచరించే వారికి మరో జన్మంటూ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశిన మరణించేవారికి వైకుంఠవాసం సిద్ధిస్తుందని , స్వర్గంలోని తలుపులు వారి కోసం తెరిచే ఉంటాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముల్లోకాలను నడిపించే విష్ణుమూర్తిని ముక్కోటి ఏకాదశిన స్తుతించే వారికి మోక్షం ప్రాప్తిస్తుంది. ముక్కోటి ఏకాదశి నాడు చేసే విష్ణు పూజ , గీతా పారాయణం , గోవింద నామ స్మరణం , పురాణ శ్రవణం మోక్ష ప్రాప్తి కలిగిస్తాయి. ఇవన్నీ చేయకపోయినా.. ఓం నమోనారాయణాయ అనే మంత్రాన్ని 108 సార్లు జపించడం ద్వారా అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి. ఇంకా ఏకాదశి రోజు విష్ణు , వేంకటేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు , హెూమాలు , ప్రవచనాలు , ప్రసంగాలు ఉంటాయి.



# పంటపొలాలు ఒక్క ఎకరం కూడా ఎండకూడదు సకాలంలో నీరు అందించండి



ముదినేపల్లి జనవరి 11 (ప్రభత వార్త ): ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామంలో ఉన్న మినుము పంట పొలాలను జనసేన నాయకులు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ శనివారం ఇరిగేషన్ డిఇ శిరీషతో కలిసి పరిశీలించారు. ముందుగా రైతులు తమ పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్సీకి వారు పడుతున్న ఇబ్బందులు వివరించారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పంట పొలాలు ఒక్క ఎకరం కూడా ఎండకుండా సకాలంలో నీరు అందించి రైతులను ఆదుకునేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎండిపోయాక ప్రతిపక్షం వాళ్ళు వచ్చే కన్నా ముందే అధికార పక్షం పర్యటిస్తే అధికారులు అప్రమత్తమై శివారు ప్రాంతాలకు నీరు అందిస్తారని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.

# స్వామివారిలో ఐక్యమైన గోదాదేవి

ఆగిరిపల్లి జనవరి 11 ప్రభాతవార్త : శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శనివారం ఉదయం కూడారోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ స్వామివార్లకు పంచామృత స్నపన తిరుప్పావై ధనుర్మాస కుంకుమ పూజలు అనంతరం అమ్మవారి పల్లకిలో ఆలయ ప్రదక్షిణం అనంతరం స్వామివారిలో ఐక్యమైన గోదాదేవి అమ్మవార్ల ను స్వామి వారి చెంతన ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం నూట ఎనిమిది గంగాలాలలో ప్రసాదం నివేదన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి మహిళా మండలి వారు విష్ణు సహస్రనామ పారాయణ తిరుప్పావై ప్రవచనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంతకృష్ణ వేదాంతం లీలా మనోహర్ నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పాడి, పంటల అభివృద్దే దేశాభివృద్ధి.

ఆగిరిపల్లి జనవరి 11ప్రభాతవార్త : తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం ఆగిరపల్లి మండలము నెక్కలం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డునుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడి రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 90 శాతం సబ్సిటీతో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువుల షెడ్ల నిర్మాణానికి రైతులు సహకరించి తద్వారా పశువుల పెంపకం అభివృద్ధితో దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ మరియు జాతీయ లైఫ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక రైతులకు,పశువుల పెంపకం దారులకు నిరుద్యోగులకు ప్రోత్సాహంగా ప్రభుత్వము అనేక రుణాలు అందజేస్తుందన్నారు. వీటిని ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.సన్న ,చిన్నకారు రైతులు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక రుణాలను అంది పుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రుణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సన్న, చిన్న, కారు రైతులకు ప్రోత్సాహకరమైన ఋణాలు అందుబాటులో ఉన్నాయి అని వాటిపై అవగహన పెంచుకొని ఋణాలను పొందాలని తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులకు పిలుపు నిచ్చారు. రైతులకు, ఋణాలపై అవగహన మరియు వాటి లబ్ధిపై, వాటిని పొందే విధానంపై బ్యాంకర్స్, మరియు, అగ్రికల్చర్, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రతీ నెల ఒక మీటింగ్ ఏర్పాటు చేసి రైతులకు,ముక్యంగా పశువుల పెంపకం దారులకు ఋణాలను అందించే భాధ్యత మీ పై ఉందని పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే ఆధునిక ప్రపంచంలో వ్యాపారంలో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీ జోడించి వ్యాపారం చేస్తే ఆర్థిక ఫలాలు లాభాలు అంది పుచ్చుకోవచ్చని మంత్రి సూచించారు.



గొర్రెలు, మేకలు,పశువుల, మూగ జీవుల ఫామ్స్ నిర్మాణానికి కోటి రూపాయలు వరకు ఋణం 50 శాతం సబ్సిటీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు.దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడి ఋణాలను విస్తృతంగా గ్రామ స్థాయిలో ప్రసారం చేయవలసిన బాధ్యత బ్యాంకర్స్, మరియు ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు.ఏ ఒక్క రైతులకు బ్యాంకర్స్ ఋణాలు ఇవ్వమని చెప్పిన పక్షంలో నా దృష్టికి తీసుకొస్తే తక్షణమే బ్యాంకర్స్ తో మాట్లాడి ఋణాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక అధికారులు, స్థానిక తెలుగుదేశం,కూటమి నాయకులు, తెలుగుదేశం నాయకులు ఆరేపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సోమయ్యకు నివాళులర్పించిన మంత్రి సారథి.

ఆగిరపల్లి:జనవరి:11 ప్రభాతవార్త :ఆగిరపల్లి మండలం చిన ఆగిరపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బి, సోమయ్య ఇటీవల ప్రమాదానికి గురై హఠాత్మరణము చెందడంతో రాష్ట్ర గృహనిర్మాణ , సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సోమయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సోమయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. సోమయ్య తెలుగుదేశం పార్టీకి ఎన్నో సంవత్సరాల నుండి ఎనలేని సేవలు చేశారని పార్టీకి ఎంతో విధేయులుగా ఉండి పార్టీకి నిబద్ధతో పని చేసేవారని అన్నారు .తదనంతరం కుటుంబ సభ్యులను అందరిని పలకరించి నలుగురు పిల్లలను ఓదార్చిన మంత్రి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని సంక్షేమం అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# సంగీత ప్రపంచంలో ఓ ప్రభంజనం..



జస్లీన్ రాయల్... సంగీత ప్రపంచంలో ఇప్పుడు ఓ ప్రభంజనం. సామాజిక మాధ్యమాల్లో ఓ సంచలనం. గాయనిగా, మ్యూజీషియన్గా, కంపోజర్గా... ఒకటేమిటి ఎన్నెన్నో పనులు చేస్తూ అందరినీ ఆకట్టుకుంటోన్న యువతరంగం. 'హేరియే.. హీరియే' పాట మ్యూజిక్ ఆల్బమ్స్ చార్ట్ బస్టర్గా నిలిచిన విషయం తెలిసిందే.

తాజాగా విజయ్ దేవరకొండతో చేసిన మ్యూజిక్ వీడియో 'సాహిబా'తో మరోసారి వార్తల్లో నిలిచింది. చిన్నప్పుడు రేడియోలో పాటలు వింటూ సంగీతంపై ప్రేమ పెంచుకుందట జస్లీన్. ఫస్ట్ క్లాస్లో ఉండగానే పియానో వాయించి అందరినీ అబ్బురపరిచింది. ఆ ఇష్టం తనతో పాటు పెరిగి పెద్దదవుతూ వచ్చింది. ఎటువంటి శిక్షణ లేకుండానే... పియానో, గిటార్, మౌత్ ఆర్గన్ వంటి వాద్య పరికరాలను నేర్చుకుని స్వతంత్రంగా సంగీత సామ్రాజ్యాన్ని నిర్మించుకుంది. జస్లీన్ పంజాబ్లోని లుధియానా. ఆమె కుటుంబంలో ఎవరికీ సంగీత నేపథ్యం లేదు. కానీ, ఆమె తల్లిదండ్రులు కూతురు వినసొంపుగా పాడుతుంటే చూసి ప్రోత్సహించారు. స్వతహాగా వచ్చిన ఆ కళతో కళకళలాడుతోంది. పద్నాలుగేళ్ల వయసులోనే పిల్లలకు సంగీత పాఠాలు చెబుతుంది. ఆ డబ్బుతో తనకు కావాల్సిన సంగీత పరికరాలు కొనుక్కునేది. ఢిల్లీ వచ్చాక...లుధియానాలో హైస్కూల్ పూర్తిచేసి పై చదువుల కోసం ఢిల్లీ చేరుకుంది జస్లీన్. హిందూ కాలేజ్లో బికామ్ పూర్తి చేసింది. కాలేజీ రోజుల్లో అందరూ ప్లాన్ బి గురించి ఆలోచిస్తే... తను మాత్రం మ్యూజిక్ మాత్రమే తన కెరియర్ అని స్థిరంగా నిర్ణయించుకుంది. మరోపక్క రియాల్టీషోల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం మొదలు పెట్టింది. ఇండియాస్ గాట్ టాలెంట్ ఫస్ట్ సీజన్లో సెమీ ఫైనలిస్టులలో ఒకరిగా నిలిచిపోయిన అందరి దృష్టిని ఆకర్షించింది. తన ప్రతిభతో 'వన్ ఉమన్ బ్యాండ్'గా గుర్తింపు తెచ్చుకుంది. బాలీవుడ్లో అడుగుపెట్టాలన్నది నా కల. అయితే, అది అంత తేలిగ్గా నెరవేరలేదు. నేను మ్యూజిక్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేటప్పుడు ఎలాంటి రిఫరెన్సులూ లేవు సరే... కేవలం నా మీద నాకు ఉన్న నమ్మకంతోనే ఇక్కడకు వచ్చా. కానీ, కెరియర్



ఆరంభంలో అందరిలానే నేనూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా సమావేశాలకు వెళ్లడానికి చాలా కష్టపడేదాన్ని. ఇంటి అద్దె కట్టడానికి కూడా ఇబ్బంది పడ్డా. నా కష్టమే నన్ను నిలబెట్టిందని నమ్ముతున్నా. కొన్నిసార్లు వెనక్కి వెళ్లిపోదామా అని కూడా అనుకున్నా అని గతం గుర్తు చేసుకుంటుంది జస్లీన్. అయితే, ఎక్కడా శిక్షణ తీసుకోకపోవడం అవకాశాలు రాకపోవడానికి కారణమే అయినా.. తన సహజ ప్రతిభను మాత్రం ఎవరూ అడ్డుకోలేకపోయారు. ఎంటివిలో ప్రసారమైన 'పంచీ హో జావా' ఆల్బమ్ మంచి పేరు తెచ్చింది. దీన్ని జసినే స్వయంగా సామాజిక రాసుకుని కంపోజ్ చేసింది. ఈ పాట ఆత్మవిశ్వాసానికీ, స్వేచ్ఛకు ప్రతీకగా చెబుతూ.... మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ట్రెండ్ అయ్యింది. అదే తనకి ఖూబ్సూరత్లో పాడే అవకాశం తెచ్చిపెట్టింది. ఇది విజయవంతం కావడంతో సినిమా అవకాశాలూ వరుస కట్టాయి. 'బార్ బార్ దేఖో'తో బాలీవుడ్లో కంపోజర్గా బ్రేక్ వచ్చింది. ఆపై 'అస్సి సజ్నా', రంజా, 'లవ్యూ జిందగీ', 'నచ్ దేనే సారే', 'దిన్ షగనా దా'... అన్నీ హిట్లే, ఫోక్, పాప్, ఆధునిక సంగీతాల్ని మేళవించి జస్టిన్ చేసే ప్రయోగాలు ఈ తరం గుండెల్లో చెరగని ముద్రవేశాయి. ప్రైవేట్ వీడియో సాంగ్స్, ఆల్బమ్స్ విడుదల చేస్తూ యువతను హుషారెత్తిస్తోంది. అలా 'హే బాబా', 'హేరియే హీరియే' విశేషంగా ఆకట్టుకోగా... తాజాగా విజయ దేవరకొండ 'సాహిబా' పాట వైరల్ అవుతోంది. విడుదలైన రెండువారాల్లోనే దాదాపు రెండుకోట్ల వ్యూస్ సంపాదించుకుంది. పంజాబీ, హిందీ, బెంగాలీ, గుజరాతీలతో పాటు ఇంగ్లీషులోనూ పాటలు పాడింది జస్లీన్. మహిళా మ్యూజిక్ డైరెక్టర్గా ఫిల్మ్ ఫేర్ అవార్డునీ అందుకుంది.. 'కష్టానికి భయపడి వెనకడుగు వేస్తే... మనమేంటో మనమే తెలుసుకోలేం. అవకాశాలు ఎవరూ ఇవ్వరు మనమే అందుకోవాలి' అని చెబుతోంది జస్లీన్! □

## తిరుప్పావై

### 29వ పాశురము




శిత్తం శిఱుకాలే వందున్నైచ్చేవిత్తు,
ఉన్
పొత్తామరై యడియే పోత్తుం
పారుళ్ కేళాయ్
పెత్తం మేయుత్తుణ్ణుం
కులత్తిల్ పిఱందు, నీ
కుత్తేవల్ ఎంగళై క్కొళ్ళామల్
పోగాదు,
ఇత్తైపఱై కొళ్వా నన్యుగాణ్ గోవిందా,
ఎత్తైక్కు మేళళు పిఱవిక్కుం,
ఉందన్నోడు
ఉత్తోమేయావోం ఉనక్కేనాం
ఆట్చెయ్వోం
మత్తైనం కామంవగళ్ మత్తేలో
రెంబావాయ్.

బాగా తెలవారకముందే వచ్చి మిమ్ములను సేవించాలి. తామరపూలవంటి సుందరము లైనట్టి పాదములకు వందనములు, మేము వచ్చిన కారణము తెలుపు వారు. పశువులను మేపుతూ జీవనం సాగించు గోపకుల వంశములో పుట్టిన మీరు అంతరంగ కైంకర్యములు మాచే స్వీకరించుట తగదు. నేడు 'పరఖి తీసుకొని వెళ్ళుటకు రాలేదు. ఓగోవిందా ఏడేడు జన్మలు మీతో విడిపోని బంధము మాకు కావలెను. దాస్యముచేయ దలచాము. మా ఇతర కోరికలను పోగొట్టుము.

ఫలం: "సంపూర్ణ శరణాగతి"


## రంగ వల్లి





ఎం. హారతి
మంగళంపాడు
నెల్లూరు జిల్లా

14 చుక్కలు 2 వరుసలు 2 వరకు పరి చుక్కలు





- కవిత పుల్లమరాజు
పీతారాంబాగ్

17 చుక్కలు 5 వరుసలు
ఇటు అటు వదిలి 6 వరకు





జి. పద్మావతి
విశాఖపట్నం

14 చుక్కలు
6 వరకు
సందు చుక్కలు

# పండగ తీపి రుచులు

ఏ ప్రత్యేక సందర్భం వచ్చినా ఏవేవో వంటలు చేస్తుంటాం. మళ్లీ పండుగ వరకు గుర్తిండిపోవాలి. ఆత్మీయులతో కబుర్లు చెబుతూ పసందైన మిఠాయిలు తింటుంటే.. అంతకంటే మజా ఏముంటుంది? అందుకే మీ కోసం ఈ స్పెషల్ రెసిపీలు.

## యాపిల్ డిలైట్

**కావలసినవి:** మైదా అర కప్పు, మిల్క్ మెయిడ్ 200 గ్రాములు, చిక్కటి పాలు ముప్పావు కప్పు, యాపిల్స్ 3, బాదం, జీడిపప్పు పలుకులు కప్పు, బటర్ 50 గ్రా, దాల్చినచెక్క పొడి అర చెంచా, బేకింగ్ పౌడర్ చెంచా టాపింగ్ కోసం: మైదా, బటర్, పంచదార పొడి 2 టేబుల్స్పూన్ల చొప్పున

**తయారీ:** యాపిల్ పండ్ల చెక్కు, విత్తనాలు తీసి ముక్కలుగా కోసుకోవాలి. మిక్సింగ్ బౌల్లో మైదా, మిల్క్ మెయిడ్, పాలు, బటర్, బేకింగ్ పౌడర్, దాల్చినచెక్క పొడి, యాపిల్ ముక్కలు, బాదం, జీడిపప్పు పలుకులు వేసి కలపాలి. బేకింగ్ డిష్లో వెన్న రాసి.. యాపిల్ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. ఒక ప్లేటులో పంచదార పొడి, బటర్, మైదాలను కలిపి.. యాపిల్ మిశ్రమం పైన చల్లాలి. అవెన్లో 180 డిగ్రీ వద్ద ప్రీహీట్ చేసి.. అరగంట బేక్ చేయాలి. అంతే.. బంగారు రంగులో నోరూరించే యాపిల్ డిలైట్ సిద్ధం.



## సోహల్ హల్వా

కావలసినవి గోధుమపిండి, పురా, మిల్క్ పౌగర్ 4 టేబుల్స్పూన్ల చొప్పున, పంచదార కప్పున్నర. నెయ్యి కప్పు, పిస్తా బాదం, జీడిపప్పు పలుకులు కప్పు

**తయారీ** ఒక పాత్రలో గోధను పిండి, మైనా, మిను కలపాలి. ఫ్యాన్లో నెయ్యి, పంచదార . గోధుమపిండి, మైదా, మిల్క్ పౌడర్ల మిశ్రమం చేసి కలియ తిప్పుతూ రెండు నిమిషాల తర్వాత దించాలి. చిన్న బౌల్స్ నెయ్యి రాసి, డ్రైఫ్రూట్స్ పలుకులు వేయాలి. వాటి మీద హల్వా వేసి సమంగా సర్దాలి. అంతే.. రుచికరమైన మిఠాయిని ఆస్వాదించండి.



## ధార్వాడ్ పేడా

**కావలసినవి:** తరిగిన పనీర్ 2 కప్పులు, ఖోయా కప్పు, పంచదార ఒక కప్పు 2 టేబు ల్స్పూన్లు, నెయ్యి 2 చెంచాలు, పాలు 6 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి పావుచెంచా

**తయారీ:** కడాయిలో స్పూన్ నెయ్యి వేడిచేసి పన్నీరు లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో పంచదార, 2 టేబుల్ స్పూన్ల పాలు జతచేసి కలుపుతుండాలి. పనీర్ క్రిస్పీ అయ్యాక దించాలి. చల్లారాక 2 టేబుల్స్పూన్ల పాలు జతచేసి గ్రైండ్ చేయాలి. ప్యాన్లో నెయ్యి, ఖోవ వేయాలి. అది దోరగా వేగాక.. పనీర్ పేస్ట్ జోడించి కలియ బెడుతుండాలి. అంత మిగిలిన పాలు, యాలకుల పొడి కూడా వేసి కలపాలి. మిశ్రమంలో తడి ఇంకిపోయి కడాయి అంచులకు అంటుకోకుండా విడిపోతున్నప్పుడుసెగ తీయాలి. మిశ్రమం కాస్త చల్లారాక.. పేడా చేసుకుని పంచదారలో ముంచి తీస్తే.. తియ్యటి ఖిధార్వాడ్ పేడఖి రెడీ. కర్నాటక వారి ఈ స్వీటు 175 ఏళ్ల చరిత్ర ఉంది.



## రాజ్ భోగ్

**కావలసినవి:** పాలు లీటర్, పంచదార కప్పున్నర, యాలకుల పొడి అర చెంచా, కుంకుమపువ్వు కొద్దిగా, నిమ్మరసం చెంచా, రోజ్ వాటర్ కొన్ని చుక్కలు, గుల్కంద్ చెంచా, బాదం, పిస్తా పలుకులు చారెడు

**తయారీ:** మరుగుతున్న పాలలో నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను వడకట్టాలి. అందులో చల్లటి నీళ్లు పోసి మరోసారి వడకడితే పులుపు వాసన పోతుంది. ఈ పన్నీరు పావుగంట పక్కనుంచాలి. ఈలోగా పంచదారలో యాలకుల పొడి, కుంకుమపువ్వు, 4 కప్పుల నీళ్లు పోసి మరిగించాలి. ఇప్పుడు పన్నీర్ ను నాలుగైదు నిమిషాలు చపాతీపిండిలా కలపాలి. బాదం, పిస్తా పలుకుల్లో గుల్కంద్, రోజ్వాటర్, కొంచెం పంచదార సిరప్ కలిపి.. చిన్న బాల్స్ చేసుకోవాలి. పనీర్ను చిన్న అప్పల్లా చేయాలి. మధ్యలో డ్రైఫ్రూట్స్ బాల్ ఉంచి గుండ్రంగా కప్పేయాలి. అన్నీ అయ్యాక పంచదార సిరప్ లో వేసి సన్న సెగ మీద పది నిమిషాలు ఉడికించి సెగ తీయాలి. చల్లారాక ఏడెనిమిది గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. బయటకు తీసి మిగిలిన బాదం, పిస్తా పలుకులతో గార్నిష్ చేస్తే వహ్వా అనిపించే "రాజ్భాగ్ రెడీ.



## నెయ్యప్పమ్

**కావలసినవి:** బియ్యప్పిండి కప్పు, మైదా, మొక్క జొన్న పిండి అర కప్పు చొప్పున, బెల్లం పావు కిలో, కొబ్బరి ముక్కలు 2 టేబుల్ స్పూన్లు, నల్ల నువ్వులు, నెయ్యి టేబుల్ స్పూన్ చొప్పున, యాలకుల పొడి అరంచా, ఉప్పు, బేకింగ్ సోడా చిటికెడు, నూనె వేయించేందుకు సరిపడా

**తయారీ:** బెల్లంలో కొన్ని నీళ్లు పోసి మరిగించి ఆ నీటిని వడకట్టాలి. అందులో బియ్యప్పిండి, మైదా, మొక్క జొన్న పిండి, యాలకుల పొడి, ఉప్పు, బేకింగ్ సోడా వేసి మళ్లీ మళ్లీ కలపాలి. కొబ్బరి ముక్కలు, నువ్వులను నేతిలో వేయించి.. వాటిని కూడా పిండిలో కలపాలి. ఈ పిండిని కాగుతున్న నూనెలో గరిటెడు చొప్పున వేసి.. రెండు వైపులా వేయించుకోవాలి. అంతే తియ్యటి 'నెయ్యప్పమ్' తిని ఆనందించడమే తరువాయి.



## చిలగడ గులాబ్జామ్

**కావలసినవి.** చిలగడదుంపలు రెండు, మైదాపిండి రెండు టేబుల్ స్పూన్లు, పంచదార కప్పు, బేకింగ్ సోడా, యాలకుల పొడి చిటికెడు చొప్పున, నెయ్యి అరటీస్పూన్, నూనె వేయించడానికి సరిపడా . **తయారీ:** పిల్లలతోపాటు పెద్దలూ ఎంతో ఇష్టంగా గులాబీలను తింటారు. ఎప్పుడూ చేసే పద్ధతిలో కాకుండా ఇలాచేస్తే రుచితోపాటు ఆరోగ్యానికీ మంచిది. ఒకటి తిన్న తర్వాత మరోటి కావాలంటారు. ఇంతకీ వీటినెలా చేయాలంటే.. చిలగడదుంపలను మరీ మెత్తగా కాకండా ఆవిరి మీద ఉడికించుకోవాలి. (చాలామంది వీటిని నీళ్లతోనే ఊడికి. అలాచేస్తే దీంట్లో ఉంటే పోషకాలన్నీ నీళ్లతోపాటు బయటకు వెళ్లిపోతాయి), ఊడిన తర్వాత తొక్క తీసి.. మెత్తగా మెదుపుకుని మైదాపిండి వేసి ముద్దలా కలపాలి. పిండి పల్చగా ఉంటే మరికాస్త వేయొచ్చు. తర్వాత నెయ్యి వేసి కలపాలి. పిండిలో నుంచి చిన్న ముద్దను తీసుకుని గుండ్రంగా లేదా గుడ్డు ఆకారంలో గులాబీలు చేయాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి సిద్ధంగా ఉన్న ఉండలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. ఒకేసారి ఐదారు ఉండలకు మించి వేయకుండా..గోధుమరంగులోకి వచ్చేంత వరకూ వేయించాలి. ఇతే ఇలా అన్నీ అయిన తర్వాత తీసి పక్కన పెట్టుకోవాలి. గిన్నెలో పంచదార, కప్పు నీళ్లు పోసుకుని మరిగించాలి. దీంట్లో యాలకుల పొడి వేసి., లేత పాకం వచ్చేంత వరకూ మరగనివ్వాలి. ఇప్పుడు స్టౌఫ్ చేసి.. సిద్ధంగా ఉన్న గులాబ్జామ్లను ఈ పాకంలో వేసి గంట నుంచి రెండు గంటలపాటు బాగా నాననివ్వాలి. అంతే నోట్లో వేస్తేనే కరిగిపోయేలా ఉంటే గులాబీలు సిద్ధిస్తాయి. అందరూ ఎంతో ఇష్టంగా తినే వీటిని మైదాపిండితో కాకుండా ఇలా చిలకడదుంపతో చేయడం వల్ల ఆరోగ్యానికీ ఎంతో మంచిది. □



# మట్టి సారాన్ని పెంచాలి !

బాల్కనీలోనో, టెర్రస్ మీదో మొక్కలను పెంచాలని ఉత్సాహపడేవారు చాలామందే. తీరా నాటక పూలూ, కూరగాయలు, పళ్లు... స్థిరంగా రాకపోయేసరికి అక్కడితో వదిలేస్తారు. అయితే, ఇందుకు కారణం ఆ మట్టిలో సారం లేకపోవడం కావొచ్చు. వంటింటి వస్తువులతో ఎలా బలం పెంచొచ్చోతెలుసుకుందామా?

**అరటి తొక్కలు:** గులాబీ, చామంతి, కనకాంబరాలు... వంటి పూలు నిండుగా విరబూయాలంటే పొటాషియం మోతాదు మట్టిలో అవసరం.ఇది అరటితొక్కల్లో పుష్కలంగా దొరుకుతుంది. అందుకే, దీన్ని పేస్ట్ చేసి మొక్క చుట్టూ మట్టిలో కలిపితే సరి.

**కాఫీ గింజలు:** వాడేసిన కాఫీ గింజల్లో నత్రజని, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషి యం, కాపర్ వంటి వస్తువులు లభిస్తున్నాయి. ఇవి నీటిని నిల్వ చేయడం, గాలి సరఫరా చేయడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి.

**గుడ్డు పెంకులు:** వీటిల్లో కాల్షియం ఎక్కువ. టొమాటోలు, మిరప వంటి మొక్కలకు ఇది చాలా అవసరం. ఉడికించిన గుడ్డు నీళ్లనూ మొక్కలకు అందిస్తే సరి.చెక్కబూడిద చెక్క బూడిదలో కాల్షియం, పొటాషియం ఎక్కువగా ఉండి, ఆల్కలైనిటీని పెంచుతుంది.

**గంజికడుగు:** ఇందులోని పిండి పదార్థాలు, మేలు చేసే ఇతర పోషకాల మొక్క ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది.

**పెన్సిల్ పొట్టు:** సాధారణంగా పెన్సిల్ని సిడార్ ఉడ్తో తయారు చేస్తారు. ఈ పొట్టుని మొక్క చుట్టూ మట్టిలో వేస్తే... కీటకాలను తరిమేస్తాయి.

**కొబ్బరి పొట్టు:** వాతావరణంలో హెచ్చుతగ్గుల వల్ల ఒక్కోసారి మట్టి త్వరగా పొడిబారుతుంది. ఈ ఇబ్బంది లేకుండా ఉండేందుకు, అది సార వంతంగా మారేందుకు కొబ్బరి పొట్టుని మట్టి చుట్టూ మల్చింగ్ చేయాలి. దీనివల్ల కలుపు సమస్య కూడా రాదు. □



## తెలుసుకుందాం..

మన కేదైనా కష్టం వస్తే సాయం కోసమో, పరిష్కారం కోసమో స్నేహితులను ఆశ్రయిస్తాం. విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు సాయం చేస్తాం. పిల్లలు ప్రమాదంలో ఉన్నప్పు రక్షి ంచుకోవడానికి ముందుంటాం. అందుకు అవసరమైతే ఇతరుల మద్దతు కూడగట్టుకోకుండా ఈ ప్రవర్త ననే ఖిటెండ్ అండ్ బీఫ్రెండ్ఖి రెస్పాన్స్ అంటారట. ఇది ఆడవాళ్లలో ఉండే సహజ లక్షణం. దీనికి కారణం మనలోని హార్మోన్లే నట. □



# సెమీస్‌లోకి దూసుకెళ్లిన సాత్విక్, చిరాగ్ జోడీ



**ఢిల్లీ:** కొత్త ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించాలనే లక్ష్యం దిశగా భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి ఒక అడుగు ముందుకు వేసింది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో సాత్విక్-చిరాగ్ ద్వయం సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. కౌలాలంపూర్ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జంట 26-24, 21-15తో మలేషియాకు చెందిన యెసిన్ ఓంగ్-ఈ యి టియో జోడీపై గెలిచింది. 49 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారా ష్ట్ర ప్లేయర్ చిరాగ్ తొలి గేమ్‌లో నాలుగు గేమ్ పాయింట్లు కాపాడు కోవడం విశేషం. రెండో గేమ్‌నూ భారత్ జోడీకి గట్టి పోటీ లభించింది. ఒకదశలో సాత్విక్-చిరాగ్ 8-11తో వెనుకబడ్డారు. కానీ భారత జంట ఇదే స్కోరు వద్ద వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి 12-11తో ఆధిక్యంలోకి వచ్చింది. ఆ తర్వాత స్కోరు 12-12తో సమమైంది. ఈ దశలో సాత్విక్-చిరాగ్ వరుసగా మూడు పాయింట్లు నెగ్గి 15-12తో ముందంజ వేశారు. అదే జోరులో గేమ్‌ను సొంతం చేసుకున్న సాత్విక్-చిరాగ్ వరుసగా రెండో ఏడాది ఈ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

ఆట




# ప్రపంచ ఉత్తమ జావెలిన్‌గా నీరజ్

ఢిల్లీ: భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా 2024 సంవత్సరానికి గానూ ప్రపంచ ఉత్తమ జావెలిన్ త్రోయర్‌గా ఎంపికయ్యాడు. అమెరికాకు చెందిన ప్రముఖ మేగజైన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ న్యూస్ ప్రకటించిన ర్యాంకింగ్స్ జాబితాలో నీరజ్‌కు అగ్రస్థానం దక్కించుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన 27 ఏళ్ల నీరజ్ ఈ అత్యుతన్నత పురస్కారానికి ఎంపిక కావడం విశేషం. 78 ఏళ్ల చరిత్ర కలిగిన ట్రాక్ అండ్ ఫీల్డ్ న్యూస్ మేగజైన్ ప్రపంచ ఉత్తమ ప్లేయర్లకు పురస్కారానికి ఎంపిక చేస్తుంది. ఇక 2024లో డైమండ్ లీగ్‌లో ఒక్క విజయం కూడా సాధించని నీరజ్, దోహా, లుసానే, బ్రస్సెల్స్ ఈవెంట్లలో రెండోస్థానంలో నిలిచాడు. ఫిన్లాండ్‌లో జరిగిన పావో నుర్మీ గేమ్స్‌లో నీరజ్ టైటిల్ సాధించాడు. రెండు సార్లు గ్రెనెడాకు చెందిన ప్రపంచ చాంపియన్ అండర్సన్ పీటర్స్‌తో పోటీపడి నీరజ్ ఈ జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గిన పీటర్స్, గత ఏడాది డైమండ్ లీగ్ మూడు ఈవెంట్లలో విజేతగా నిలిచాడు. 2023లోనూ నీరజ్ ఈ జాబితాలో టాప్ ప్లేస్‌లో నిలిచాడు. అగ్రస్థానం కోసం నీరజ్ చోప్రా, పీటర్స్ మధ్య గట్టి పోటీ సాగింది. గత ఏడాది నీరజ్ డైమండ్ లీగ్ టైటిల్ నెగ్గకపోయినా 3-2తో పీటర్స్‌పై ఆధిక్యంలో నిలిచాడు. ఒలింపిక్ చాంపియన్, పాకిస్తాన్ త్రోయర్ అర్షద్ నదీమ్ ఐదోస్థానం దక్కిం చుకున్నాడు.



## మూడో వన్డేలో న్యూజిలాండ్ చిత్తు

### వైట్ వాష్ నుండి బయటపడిన శ్రీలంక

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో 140 పరుగుల తేడాతో శ్రీలంక ఘన విజయం సాధించింది. ఆక్లాండ్ వేదికగా 2-0తో సిరీస్‌ను కైవసం చేస్తున్న న్యూజిలాండ్‌పై శనివారం జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో శ్రీలంక పగ తీర్చుకుంది. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ వైట్ వాష్ నుంచి లంక తప్పించుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 290 పరుగుల భారీ స్కోర్ సాధించింది. శ్రీలంక బ్యాటర్లలో నిస్సాంక (66) టాప్ స్కోరర్‌గా నిలవగా, కుశాల్ మెండిస్ (54), లియాంగే (53), కమిందు మెండిస్ (46) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో మాట్ హెన్రీ 4 వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ శాంట్నర్ రెండు, నాథన్ స్మిత్, బ్రెస్వెల్ తలా వికెట్ సాధించారు. అనంతరం 291 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌ను లంక బౌలర్లు ఆదిలోనే దెబ్బకొట్టారు. అసితా ఫెర్నాండో, తీక్షణ, మలింగ దాటికి న్యూజిలాండ్ కేవలం 22 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో మార్క్ చాప్మన్ న్యూజిలాండ్‌ను అదుకునే ప్రయత్నం చేశాడు. ఓ వైపు క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నప్పటికీ, చాప్మన్ మాత్రం బౌండరీలు బాదుతూ న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. లంకేయులపై కౌంటర్ ఎటాక్ దిగిన చాప్మన్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో లక్ష్య చేధనలో బ్లాక్ క్యాప్స్ 150 పరుగులకే కుప్పకూలింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో చాప్మన్ (81 బంతు ల్లో 81 పరుగులు, 10 ఫోర్లు, ఒక సిక్స్) మినహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫమయ్యారు. లంక బౌర్లలో అసితా ఫెర్నాండో, తీక్షణ, మలింగ తలా 3 వికెట్లు సాధించారు. కాగా తొలి రెండు వన్డేల్లో విజయం సాధించిన న్యూజిలాండ్ సిరీస్‌ను 2-1 తేడాతో సొంతం చేసుకుంది.



# స్టార్‌లకు టెస్ట్

## రోహిత్, కోహ్లీకి లాస్ట్ ఛాన్స్.. షమీపై కొనసాగుతున్న సస్పెన్స్

### రిషబ్, రాహుల్ మధ్య రసవత్తర పోరు

### ఛాంపియన్స్ ట్రోఫీపై టీమిండియా సెలెక్టర్ల దృష్టి

**ఢిల్లీ:** అనూహ్య పరిణామాల నడుమ తీవ్ర వేదనను మిగిల్చిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాభవం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న భారత క్రికెట్ జట్టు ఎదుట మరో కఠిన పరీక్ష ఎదురవుతోంది. త్వరలో పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగాల్సి ఉన్న ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫి-2025 కోసం జట్టును ప్రకటించాల్సి ఉంది. అంతకంటే ముందే స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగబోయే మూడు వన్డేల సిరీస్‌తో పాటు, చాంపియన్స్ ట్రోఫీకీ నేడో రేపో సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశముంది. ఈ టోర్నీలో ఎవరిని ఆడించాలనేది సెలక్టర్లు ఇప్పుడు ప్లేయర్లకు కఠిన పరీక్ష పెడుతున్నారు. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతున్న సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొనసాగించడం, వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ ఫిట్‌నెస్, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్‌లో వికెట్ కీపర్‌గా ఎవరు, సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తుది జట్టులో ఉంటాడా వంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెండేండ్ల క్రితం భారత్‌లో ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో అదిరిపోయే ఫామ్‌తో ఆకట్టుకుని, గతేడాది టీ20 ప్రపంచకప్‌లోనూ రాణించిన భారత స్టార్ బ్యాటర్లు రోహిత్, కోహ్లీ ఆ తర్వాత దారుణంగా విఫలమవుతున్నారు. ఇటీవల ముగిసిన ఆసీస్ సిరీస్ వారి వైఫల్యానికి పరాకాష్ట. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతూ సిడ్నీ టెస్టులో తనంత తానుగా తుది జట్టు నుంచి తప్పుకోవాల్సి న పరిస్థితి రోహిత్‌కు వచ్చింది. ఇందుకు కోహ్లీ కూడా మినహాయింపు కాదు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత ఈ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించాలని డిమాండ్లు వెల్లువెత్తినా, బీసీసీఐ మాత్రం ఈ ఇద్దరికీ ఆఖరి అవకాశం ఇచ్చేందుకు మొగ్గుచూపినట్లు సమాచారం. వన్డే ఫార్మాట్‌లో ఈ ద్వయానికి ఉన్న రికార్డులు, అనుభవం దృష్ట్యా వారిపై చర్యలేమీ ఉండబోవని, ఈ ఇద్దరూ చాంపియన్స్ ట్రోఫీలో కొనసాగనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.

ఇక సీనియర్ ఆటగాళ్లైన రాహుల్, షమీ, జడేజా, రిషబ్, అక్షర్‌లో ఎవరిని తుది జట్టులో ఆడిస్తారనేది ఆసక్తికరంగా మారింది. వన్డే వరల్డ్ కప్‌లో రాహుల్, షమీ అంచనాలకు మించి రాణించారు. కానీ ఆ తర్వాత భారత్ ఆడిన ఆరు వన్డేలకూ షమీ దూరమయ్యాడు. ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలో అయినా ఆడతాడనుకుంటే మోకాలి వాపు తిరగబెట్టడంతో అతడు మళ్లీ ఎన్‌సీఏకు వెళ్లాడు. అయితే ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న అతడి ఫిట్‌నెస్‌ను దగ్గర్నుంచి సమీక్షి స్తున్న బీసీసీఐ మెడికల్ టీమ్.. షమీకి క్లీన్‌చిట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో షమీని ఆడించనున్నట్టు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌లో అంచనాలను అందుకోలేకపోయినా రాహుల్ మరీ చెత్త ప్రదర్శనలైతే నమోదు చేయలేదు. అయితే వికెట్ కీపర్ కోటాలో రాహుల్‌కు పంత్ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. మరోవైపు పంత్ కూడా గొప్పగా రాణించింది లేదు. బ్యాటర్ కోటాలో అయితే రాహుల్‌కు అవకాశం లేకపోయినప్పటికీ వికెట్ కీపర్ కోటాలో మాత్రం అతడు పోటీలో ఉన్నాడు. ఈ ఇద్దరిలో సెలెక్టర్ల మొగ్గు ఎవరి వైపు అన్నది త్వరలో తేలనుంది. ఇక సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ జడేజా బ్యాటింగ్ వన్డేలలో అంత గొప్పగా ఏం లేదు. అతడి స్థానంలో అక్షర్ పటేల్‌ను జట్టులోకి తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కుల్దీప్ యాదవ్ ఫిట్‌గా లేకుంటే వాషింగ్టన్ సుందర్‌కు తలుపులు తెరుచుకున్నట్టే. ఆసీస్ పర్యటనలో అదరగొట్టిన నితీశ్‌కుమార్ వైపు సెలెక్టర్లు మొగ్గు చూపుతున్నట్టు బోర్డు వర్గాల సమాచారం.



### దక్షిణాఫ్రికా టి20: ఉత్కంఠ పోరులో

## సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్స్

**ఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్-2025లో డర్బన్ సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. కింగ్స్ మీడ్ వేదికగా ప్రిటోరియా క్యాపిటల్స్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో రెండు పరుగుల తేడాతో డర్బన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన డర్బన్ సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోర్ సాధించింది. డర్బన్ బ్యాటర్లలో కేన్ విలియమ్సన్ (40 బంతుల్లో 60 పరుగులు, 3 ఫోర్లు , 2 సిక్సు) టాప్ స్కోరర్గా నిలవగా, ఓపెనర్ బ్రైస్ పార్సన్స్ (28 బంతుల్లో 47), ఫినిషర్ వియాన్ మల్డర్ (19 బంతుల్లో 45 నాటౌట్) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. విధ్వంసకర ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్ మాత్రం తీవ్ర నిరాశపరిచాడు. క్లాసెన్ ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. ప్రిటోరియా బౌలర్లలో ముత్తుసామి 3 వికెట్లు పడగొట్టగా, లివింగ్‌స్టోన్ ఒక్క వికెట్ సాధించాడు. అనంతరం 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ఓపెనర్లు రెహ్మానుల్లా గుర్బాజ్, విల్ జాక్స్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 12 ఓవర్లలోనే 154 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. గుర్బాజ్ (43 బంతుల్లో 89 పరుగులు, 4 ఫోర్లు, 7 సిక్సు) తొలి వికెట్గా వెనుదిరిగాడు. ఆ తర్వాత సెటిల్ అయిన విల్ జాక్స్ (35 బంతుల్లో 64 పరుగులు, 3 ఫోర్లు, 5 సిక్సు) కూడా పెవిలియన్ చేరాడు. దీంతో మ్యాచ్ డర్బన్ వైపు మలుపు తిరిగ పరుగులకు పరిమితమైంది. డర్బన్ బౌలర్లలో నూర్ ఆహ్మద్, క్రిస్ వోక్స్ తలా 2 వికెట్లు పడగొట్టగా, మహారాజ్, నవీన్ ఉల్‌హక్ చెరో వికెట్ సాధించారు. కాగా ఈ మ్యాచ్‌తోనే న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమ్సన్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో అరంగేట్రం చేశాడు. కేన్ మామ డర్బన్ సూపర్ జెయింట్స్ తరపున తన అరంగేట్ర మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీతో మెరిశాడు. అయితే ఈ కివీ స్టార్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలంలో అన్సోల్డ్‌గా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. రూ. 2 కోట్ల కనీస ధరతో వచ్చిన విలియమ్స్‌ను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేసేందుకు ఆసక్తిచూపకపోవడం విశేషం.

# బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ఇదే..

**న్యూఢిల్లీ, జనవరి 11:** కొత్త సంవత్సరం మొదటి నెల అంటే జనవరి నుండి రోజులు వేగంగా గడుస్తున్నాయి. దీంతో పాటు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న దేశ బడ్జెట్‌పై కూడా ఉత్కంఠ పెరుగుతోంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్లో ఏం ప్రతి పాద నలు ఉంచారో అందరూ తెలుసుకోవాలనుకుంటున్నారు. అయితే ఈసారి ఆదాయపు పన్నులో మినహాయింపు ఉంటుందా, ద్రవ్యో ల్బణం తగ్గింపు దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఇవి ఎక్కువగా చర్చించబడుతున్న కొన్ని ప్రశ్నలు. ఇలా సంప్ర దాయంగా మారింది ప్రతి సంవత్సరం దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు ప్రభుత్వం ఆర్థిక సర్వేను పార్ల మెంట్‌లో ప్రవేశపెడుతుంది. దేశంలో ఆర్థిక సర్వే మొదటిసారిగా 1950-51లో ప్రవేశపెట్టారు, అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ సంప్రదాయం కొనసాకుతూనే ఉంది. ఆర్థిక సర్వే అంటే ఏమిటి, అది ఎందుకు ముఖ్యం అంటే, మీరు ఈ ఆర్థిక సర్వేను ప్రభుత్వ నివేదికగా పరిగణిం చవచ్చు. ఇందులో గత ఆర్థిక సంవత్సరం పనితీరును సమీక్షి ంచడంతో పాటు, భవిష్యత్తులో వృద్ధి అవకాశాలపై అధికారిక రివ్యూ ఇస్తుంది. దీని ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ తాజా స్థితి గురించి ప్రభుత్వం చెబు తుంది. ఆర్థికసర్వేలో ఏరంగం నుంచి ఎంత ఆదాయం వచ్చిందో, సవాళ్లు ఏంటో తెలుపుతుంది. ఆర్థిక పురోగతికి ఆటంకం కలిగించే అంశాలు ఏమిటి ఇంకా వాటిని ఎలా తొలగించవచ్చు, ఆర్థిక వ్యవస్థ పూర్తి వేగంతోనడవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా ఈసర్వే హైలైట్ చేస్తుంది. ఆర్థిక సర్వేను బడ్జెట్‌కు ప్రధాన ఆధారం అని కూడా అంటా రు. సామాన్యుల దృష్టినుంచి మాట్లా డితే, ఆర్థికసర్వే అనేది ద్రవ్యోల్బణం ఇంకా నిరుద్యోగం వంటి ముఖ్యమైన గణాంకాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పెట్టుబడి, పొదుపు, ఖర్చుల గురించి కూడా మీకు ఒక ఆలోచన వస్తుంది. పెట్టుబడిదారులకు ఆసక్తి కలిగించే విషయం పెట్టుబడిదారుల దృష్టిలో ఈ సర్వే చాలా ప్రయోజనకరంగా ఉంది. ఏయే ప్రాంతాల్లో మంచి పెట్టుబడి అవకాశాలు ఉన్నాయో అర్థం చేసుకోవడానికి ఇది వారికి సహాయపడుతుంది.




వాణిజ్యం

## 18% పెరుగుతున్న ఆపిల్ సిఇఒ వేతనం

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రముఖ టెక్ కంపెనీ ఆపిల్ (టిమ్ కుక్) సీఈఓ టిమ్ కుక్ వార్షిక వేతనాన్ని 18 శాతం పెంచుతూ కంపెనీ నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆయనకు 74.6 మిలియన్ డాలర్ల వేతనం ప్రకటించింది బ్లూంబర్గ్ తన నివేదికలో ఈఏడాది ఫిబ్రవరి 25న జరగబోయే కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశానికి ముందు యాపిల్ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సమావేశంలో కుక్ జీతంతో సహా పలు ప్రతిపాదనలను వాటాదారుల ముందుంచనుంది. అక్కడ వాటాదారులకు ఓటింగ్ నిర్వహించి పెంపును అమలు చేయనున్నారు. 2024 సంవత్సరానికిగానూ టిమ్‌కుక్ వేతనం స్టాక్ అవార్డ్స్‌తో పాటు 74.6 మిలియన్ డాలర్లు (రూ.643 కోట్లు) అందించిన యాపిల్ నిర్ణయించింది. అంతకుముందు ఏడాదిలో 63.2 మిలియన్ డాలర్లు (రూ.544 కోట్లు)తో ఈ మొత్తం 18 శాతం ఎక్కువ. కుక్ మొత్తం జీతంలో 3 మిలియన్ డాలర్ల బేసిక్ పే, 58.1 మిలియన్ డాలర్ల స్టాక్ అవార్డులు, దాదాపు 13.5 మిలియన్ డాలర్ల అదనపు పరిహారం అందుకోనున్నారు. కుక్ వేతనం 2023 కంటే పెరిగినప్పటికీ 202లో అందుకున్న మొత్తం పరిహారంతో ఈసారి చాలా తక్కువ ఉద్యోగులు, వాటాదారుల వేతనాలకు సంబంధించి సంస్థగత వాటాదారుల నుంచి 2023లో యాపిలక్కు తీవ్ర ఒత్తిడి ఎదురైంది. దీనితో తన వేతనాన్ని తగ్గించాలని టిమ్కుక్ స్వయంగా కోరడంతో ఆ ఏడాదిలో వేతనాన్ని తగ్గించిన విషయం తెలిసిందే.



## బడ్జెట్‌లో మహిళలకు మరింత ప్రాధాన్యం !

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యం లోని ఎన్ డీఏ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టింది. ఇటీవల జరిగిన ఎన్నికలో ఆ కూటమి విజయం సాధించడానికి మహిళా ఓట్లు ఎంతో కీలకంగా మారాయి. మునుపటి బడ్జెట్లలో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖకు అత్యధికంగా నిధులు కేటాయించారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మహి ళల ఓట్లు గణనీయంగా పెరిగి, 2024లో ఎన్‌డీఏ విజయానికి పునాదిగా నిలిచాయి. ఈ నేపథ్యంలో కొత్త బడ్జెట్‌లో కూడా మహిళలకు ప్రాధాన్యం ఇస్తారని భావిస్తున్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2019లో పోల్చితే 18 మిలి యన్ల మంది మహిళలు ఓటింగ్ లో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఆదాయ బదిలీ పథకాలు, అక్షరాస్యత కార్యక్రమాలు, ముద్ర యోజన రుణాలు, పారిశుధ్య కార్యక్రమాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఇంటి యాజమాన్యం వంటి మహిళా ప్రాధాన్య కార్యక్రమాల వల్ల ఎన్ డీఏ ప్రభుత్వంపై మహిళలకు నమ్మకం ఏర్పడింది.

## యుఎస్ కోర్టుకు ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రస్తుతం భారతదేశంలోని ఐటీ కంపెనీల వ్యాపారం తిరిగి గాడిన పడుతోంది. ఈ క్రమంలో టెక్ దిగ్గజాల మధ్య యుద్ధం కూడా జరుగుతోంది. టాప్ టెక్ కంపెనీలుగా ఉన్న ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ మధ్య ప్రస్తుతం మ్యాటర్ సీరియస్ అయ్యింది. అవును దేశంలోని రెండవ అతిపెద్ద టెక్ కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పై ఆరోపణలు చేస్తూ కౌంటర్ లా సూట్ దాఖలు చేసింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ తన హెల్త్ కేర్ ఫ్లాట్ ఫారమ్ హెలిక్స్ లాంట్ ఆలస్యం కావటానికి రవికుమార్ కారణంగా పేర్కొంది. టెక్సాల్‌లోని యూఎస్ ఫెడరల్ కోర్టులో ఈమేరకు జనవరి 9న కంపెనీ కేసు ఫైల్ చేసింది. ఇందులో రవి కుమార్ వ్యాపార రహస్యాలను కావాలనే దుర్వినియోగం చేశారని, సీనియర్ ఎగ్జిక్యూటివి స్థాయిలో ఉన్నప్పుడు ఉద్దేశ్యపూర్వకంగా కీలక ప్రాజెక్టులను వాయిదా వేసినట్లు పేర్కొంది. ఇన్ఫోసిస్‌లో మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ రవి కుమార్.. ఇన్ఫోసిస్‌లో తన పదవీకాలంలో కాగ్నిజెంట్‌కు మారడానికి చర్చలు జరుపుతున్నప్పుడు హెల్త్ కేర్ ప్రాజెక్టుకు వనరులను నిలిపివేయడం ద్వారా హెలిక్స్ అభివృద్ధిని అడ్డుకున్నాడంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దీనివల్ల ప్రాజెక్టు దాదాపు 18 నెలలు ఆలస్యం అయిందని పేర్కొంది. ఇన్ఫోసిస్ హెలిక్స్ ప్రారంభాన్ని ఆపడానికి కాగ్నిజెంట్ పోటీ వ్యతిరేక పథకంలో ఇన్ఫోసిస్ హెలిక్స్‌కు బాధ్యత వహించే కీలక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల నియమించుకున్నట్లు టెక్ దిగ్గజం తన దావాలో పేర్కొంది. వాస్తవానికి తాజా కౌటర్ ఆగస్టు 2022లో కాగ్నిజెంట్ తన ట్రైజెట్టో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్‌తో ముడిపడి ఉన్న వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ ఇన్ఫోసిస్‌పై దావా వేసిన తర్వాత వచ్చింది. అయితే ఈ ఆరోపణలను అప్పట్లో ఇన్ఫోసిస్ కంపెనీ ఖండించిన సంగతి తెలిసిందే. అలాగే కాగ్నిజెంట్ ప్రవర్తన హెల్త్‌కేర్ ఐటీ సేవల కొనుగోలుదారులకు ఎంపికలను పరిమితం చేయడం ద్వారా పోటీని అణచివేసిందని భారతీయ టెక్ దిగ్గజం వాదిస్తోంది. వాస్తవానికి కాగ్నిజెంట్ భారతీయ టెక్ కంపెనీల్లోని ఉన్నత స్థాయి ఎగ్జిక్యూటివ్ లను నియమించుకోవటం చాలా ఆరోపణలకు దారితీసిన సంగతి తెలిసిందే.









Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.